సమావేశము - II
వాల్యూము - III
నెం. 4

వెల : రూ. 13-00
11 నవంబర్, 2014
మంగళవారము,
(శక సం. 1936,
కార్తీక - 20)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 01
2. సభా కార్యక్రమం : ... 17
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
3. ప్రకటన : ... 17
4. ప్రత్యేక ప్రస్తావన : ... 18
5. 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై ... 19
   మూడవ రోజు సాధారణ చర్చ

# తెలంగాణ శాసన పరిషత్

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## [రెండవ సమావేశము - మూడవ రోజు]

## సోమవారము, నవంబరు 10, 2014

[సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది]

[గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు]

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు– వాగ్రూప సమాధానములు

మిస్టర్ ఛైర్మన్ః ప్రశ్న నెం . 130 ..

### బి.సి.స్టడీ సర్కిళ్లు

ప్రశ్న నెం.130 (11) సర్వశ్రీ బలసాని లక్ష్మీనారాయణ, వి. గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.లు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సరైన శిక్షణలేని కారణంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు రాష్ట్ర అఖిల భారత స్థాయి పోటీ పరీక్షలలో పోటీపడలేకపోతున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, జిల్లాలలో ప్రత్యేకించి వెనుకబడిన తరగతుల వారికి మాత్రమే స్టడీ సర్కిళ్లను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవ ఆర్థికశాఖామంత్రి శ్రీ ఈటల రాజేందర్ (గౌరవ ముఖ్యమంత్రిగారి తరపున)

అ) లేదండీ, హైదరాబాదులో యు.పి.ఎస్.సి. (సివిల్స్) ప్రిలిమ్స్ ఉచిత శిక్షణను సమకూర్చడమవుతున్నది. 2014-15 సంవత్సరంలో ఈ శిక్షణను కరీంనగర్ స్టడీ సర్కిల్‌కు విస్తరింపచేయడమైంది. యు.పి.ఎస్.సి. (మెయిన్స్) శిక్షణను హైదరాబాదు స్టడీ సర్కిల్‌లో కల్పించడమవుతుంది. రాష్ట్ర స్థాయి పరీక్షకోసం ఉచిత శిక్షణను తెలంగాణలోని (9) స్టడీసర్కిళ్లన్నింటిలోను కల్పించడమయింది.

ఆ) తెలంగాణ రాష్ట్రంలో, (09) స్టడీ సర్కిళ్లు ఉన్నాయి. అవి వెనుకబడిన తరగతుల వారి కోసం ఒక్కో జిల్లాకు 1 చొప్పున (రంగారెడ్డి జిల్లాను హైదరాబాదుకు అనుసంధానించడమయింది) పనిచేస్తున్నాయి. అందువల్ల, జిల్లా కార్యస్థానాలన్నింటిని వర్తింపచేసినందున, వెనుకబడిన తరగతుల వారికోసం మాత్రమే స్టడీ సర్కిళ్లను ప్రారంభించే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ బిసి జనాభా 50శాతానికి పైగా ఉన్న విషయం మనందరికీ తెలిసిందే. బిసి లకు సంబంధించి 150 కులాలున్నాయి. ఇందులో చేతి వృత్తుల వారు, కుల వృత్తుల వారు, కొన్ని సంచార జాతులు కూడా ఉన్నాయి. ఆర్థికంగా బాగా వెనుకబడిన కులాలున్నాయి. తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా వస్తున్నందున వీరు సంచార జాతులుగానే ఉండిపోతున్నారు. వీరికి ఆర్థిక స్తోమత లేకపోవడం, ఉద్యోగావకాశాలు లేకపోవడమన్నది జరుగుతోంది. బిసి విద్యార్థుల ఆర్థిక, సామాజిక ప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం బిసి స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసింది. అయితే వీటిని జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు మాత్రమే పరిమితం చేశారు. ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే – ఈ స్టడీ సర్కిళ్లను నియోజకవర్గ స్థాయిలో లేదా డివిజను స్థాయిలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. బలహీన వర్గాల పిల్లలను, వెనుకబడిన కులాల వారు, ఆర్థిక స్తోమత లేని వారిని ప్రోత్సహించి, వాళ్లు కూడా సివిల్స్‌కి ప్రిపేర్ అయ్యే విధంగా, పోటీ పరీక్షల్లో వాళ్లు పాసై ఉన్నత పదవులు పొందడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వీళ్లకు సంబంధించిన స్టడీ సర్కిల్స్ కేవలం జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి మాత్రమే పరిమితం చేయకుండా డివిజను లేదా నియోజకవర్గం స్థాయిలో కూడా వీటిని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ వి.గంగాధర్ గౌడ్: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, నేడు మన తెలంగాణ జిల్లాల్లో 9 బి.సి.స్టడీ సర్కిళ్లు పనిచేస్తున్నాయి. ఎంతోమంది గ్రాడ్యుయేట్లు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్లు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు, రైల్వేబోర్డు నిర్వహించే పరీక్షలకు, పోలీసు

రిక్రూట్‌మెంట్ బోర్డ్, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించే పరీక్షలకు ప్రిపేరవుతున్నారు. జిల్లాల్లో ఉన్న 9 బి.సి. స్టడీ సర్కిళ్ళగురించి సరిగా ప్రచారం లేక గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకూ చదువుకున్న బి.సి. విద్యార్థులు జాతీయ మరియు రాష్ట్రస్థాయిలో జరిగే పరీక్షలకు సన్నద్ధం కాలేని పరిస్థితిలో ఉన్నారు. ఇంతకుముందు సభ్యులు శ్రీ బలసాని లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు నియోజకవర్గ స్థాయిలో బి.సి.స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తే, 54 శాతానికి పైగా ఉన్న బి.సి.విద్యార్థులకు ప్రభుత్వ సహాయం అందినట్లుగా కనపడుతుంది. నూతన రాష్ట్రం అయిన తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధికారంలోకి వచ్చింది. బి.సి.లు ఎంతో ఆశతో ఎదురుచూస్తోన్న ఈ తరుణంలో తప్పకుండా వారికి అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తమరిద్వారా గౌరవ ఆర్థికశాఖామంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: (హుజూరాబాద్) అధ్యక్షా, సభ్యులు వెలిబుచ్చిన ఆవేదనతో నేను ఏకీభవిస్తూ, ఇప్పటికి 10 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రం ఉంటే, 9 జిల్లాల్లో బి.సి.స్టడీ సర్కిళ్లు ఉన్నాయి. కరీంనగర్ మరియు హైదరాబాదు స్టడీ సర్కిళ్లలో సివిల్ సర్వీసెస్ పరీక్షలు (ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. లేక ఐ.ఆర్.ఎస్.) లాంటివాటికి కూడా కోచింగ్ ఇచ్చే సదుపాయం ఉంది. మిగిలిన ఏడు స్టడీ సర్కిళ్లలో రాష్ట్రస్థాయి పరీక్షలు, బ్యాంకింగ్ సర్వీసెస్ పరీక్షలు, గ్రూప్-1, గ్రూప్ 2 మరియు కానిస్టేబుల్ ఉద్యోగం లాంటి పరీక్షలకు కూడా శిక్షణ ఇవ్వడం వాస్తవం. కానీ, ఎక్కడా కూడా ఆశించిన స్థాయిలో సౌకర్యాలు కల్పించబడలేదు. దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. కేవలం హైదరాబాదు మరియు వరంగల్‌లో మినహా ఎక్కడా కూడా ఈ స్టడీ సర్కిళ్లకు సొంత భవనాలు లేవు. ఇవి ఏ ఉద్దేశ్యం కోసం పెట్టబడ్డాయో ఆ పర్పస్ నెరవేర్చలేకపోయాయి. నేడు దేశంలోగానీ, రాష్ట్రంలోగానీ బి.సి.ల జనాభా దాదాపు 55 శాతం ఉన్నప్పటికీ మరీ ముఖ్యంగా అణగారిన వర్గాలకు నిలయం తెలంగాణ రాష్ట్రం కాబట్టి ఆ తెలంగాణ రాష్ట్రంలో ఈ మానవ సంపదను క్వాలిటేటివ్‌గా తీర్చిదిద్దే విషయంలో కావచ్చు, అదే విధంగా చదువుకున్న పిల్లలకు దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా పోటీ పరీక్షలకు నెగ్గడానికి చేసిన ప్రయత్నం ఛిజబిఛ్చిజీఛ్గా జరగలేదన్నది సత్యం. లెక్కలు చూస్తే చాలా బాధ కలుగుతుంది. గౌరవ సభ్యులు నియోజకవర్గస్థాయికి, డివిజన్ స్థాయికి వీటిని విస్తరించమని చెప్పారు. అసలు ఉన్న స్టడీ సర్కిళ్లకే దిక్కు, మొక్కు లేదు. ఇంకా వాటిని విస్తరించే పరిస్థితి లేదు. తెలంగాణ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తుంది కాబట్టి, తెలంగాణ ప్రభుత్వానికి బలహీన వర్గాలకు చేయూతనివ్వాలనే సంకల్పం ఉంది కాబట్టి తప్పకుండా ఒక్క రంగారెడ్డి జిల్లా మినహా ఏ తొమ్మిది జిల్లాల్లో అయితే ఈ స్టడీ సర్కిళ్లు ఉన్నాయో వాటికి పూర్తి స్థాయిలో లెక్చరర్లను నియమించడం గానీ, పర్యవేక్షించడానికి ఒక డైరెక్టరు లేదా కోడైరక్టరుగానీ, మిగిలిన సిబ్బందిని కూడా సమకూర్చడానికి ఈ రాష్ట్రప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలు చేపడుతుందనేది ఒక విషయం.

మరొక విషయం, నేడు పేరుకు బి.సి. స్టడీ సర్కిళ్లు అయినప్పటికీ, ఎస్.సి.లకు, ఎస్.టి.లకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వారితోపాటు వికలాంగులకు కూడా దీనిలో కొంత రిజర్వేషన్లు ఉన్నమాట వాస్తవం. దీనిలో సంఖ్య కూడా ఎక్కువగా లేదు. నేడు ఐ.ఏ.ఎస్. మరియు ఐ.పి.ఎస్.కు ప్రిపేరయ్యే వారికిచ్చే స్టైపెండ్ కేవలం రూ.1500లు మాత్రమే. మిగిలినవారికి ఇచ్చే స్టైపెండ్ కేవలం రూ.750లు మాత్రమే. ఇది ఏ మాత్రం సరిపోవడం లేదు. సమైక్య రాష్ట్రంలో ఇప్పటివరకూ వీటికోసం రూ. 25 కోట్లు మాత్రమే కేటాయించబడింది. కానీ, అవి ఏ మూలకు సరిపోవు. రంగారెడ్డి జిల్లాను హైదరాబాదులో కలుపుకున్నాం కాబట్టి రంగారెడ్డి జిల్లా మినహా ఇతర జిల్లాల్లో ఉన్న 9 స్టడీ సర్కిళ్లలో పూర్తి సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటికే ఈ బడ్జెట్‌లో వీటికోసం రూ. 25 కోట్లు కేటాయించడం జరిగింది. అవసరమైతే వీటిని పరిపుష్టం చేయడం కోసం మరిన్ని నిధులను కేటాయించడానికి ప్రయత్నిస్తాము.

రెండవ అతిముఖ్యమైన విషయం, తమిళనాడు రాష్ట్రం ఒక్కొక్క సెంటర్‌కు 300 మంది విద్యార్థులను అలకేట్ చేసి వారికి గొప్ప లైబ్రరీ, గొప్ప సమావేశమందిరం, మంచి క్లాస్‌రూములు, ఒక్కొక్క విద్యార్థికి ఒక రూము చొప్పున అకామడేషన్ ఇచ్చి పూర్తి స్థాయిలో వారే భోజన సౌకర్యం కల్పించి ఆ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. ఇంతవరకూ ఇప్పుడు మన దగ్గరున్న స్టడీ సర్కిళ్లలో ఒక ఐ.ఏ.ఎస్. లేదా ఒక ఐ.పి.ఎస్. లేదా ఒక ఐ.ఆర్.ఎస్.గానీ సెలక్ట్ అయిన దాఖలాలు లేవు. చివరకు, గ్రూప్1 లో కూడా సెలక్ట్ అయిన దాఖలాలు లేవు. అంటే, అంత నిర్లక్ష్యంగా ఈ స్టడీ సర్కిళ్లు నిర్వహించబడుతూ కొనసాగుతున్నాయి. దేశంలో నేడు ఏ ఉద్యోగం అయినా పోటీపరీక్షలలో పాల్గొనకుండా పొందడం సాధ్యం కాదు కాబట్టి ఆ పోటీ పరీక్షల్లో నెగ్గాలంటే ఖచ్చితంగా తగిన సౌకర్యాలన్నీ కల్పించాలి. సభ్యులు కోరిన విధంగా డివిజన్ స్థాయి లేదా నియోజకవర్గస్థాయిలో కాకపోయినా ఉన్న స్టడీ సర్కిళ్లను గొప్పగా ఈ సంవత్సరం నుంచే నిర్వహించడానికి మా ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. ఖచ్చితంగా ఎన్ని నిధులైనా ఖర్చు చేసి ఆ స్టడీ సర్కిళ్లను కొనసాగిస్తామని తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

Sri Md. Mahmood Ali – (శాసనసభ నియోజక వర్గం)



Sri Shabbir Ali (శాసనసభ నియోజక వర్గం)



Sri Syed Altaf Hyder Razvi - (శాసనసభ నియోజక వర్గం)



10.20 ఉ. శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : (బడ్జెట్ పుస్తకం చూపిస్తూ, అందులో ముస్లీంలకి 11శాతం రిజర్వేషన్ అని ప్రింట్ అయి ఉందని తెలియజేస్తూ) 11శాతం జనాభా ఉన్నటువంటి ముస్లీంలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామంటే నవ్వాలా, ఏడవాలా? ఒకసారి ఫిగర్స్ కరెక్ట్ చేసుకోండి. నాకు తెలిసిన వరకు అయితే 2001 సెన్సస్ ప్రకారంగా హైదరాబాద్ మరియు మిగతా తొమ్మిది జిల్లాల పాపులేషన్ 12.4శాతం ఉంది, అలాగే క్రిష్టియన్స్ పాపులేషన్ 1.4శాతం ఉంది అలాగే ఇతర మైనార్టీలందరిదీ కలిపి మొత్తంగా తెలంగాణాలో 14శాతం ఉంది. కానీ మీ బడ్జెట్ పుస్తకంలో కేవలం 11శాతం మాత్రమే జనాభా అని అన్నారు. ఈ లెక్క ఎక్కడ నుండి తెచ్చారు. మీరు ఇక్కడనే conspiracy చేస్తున్నారు.



మిస్టర్ ఛైర్మన్ : దయచేసి మీరు, మీరు మాట్లాడుకోవద్దు. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు సవరణ జరుగుతోందని చెప్పిన తరువాత దాని మీద ప్రశ్న అవసరం లేదు. దానిమీద సవరణ ఎప్పుడు తెస్తారనేది అడిగి సమాధానం తీసుకోండి.

మిస్టర్ ఛైర్మన్ : ఇస్తామని మంత్రి గారు చెప్పిన తరువాత, దానిమీద చర్చ అవసరం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్ : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ప్రింట్ మిస్టేక్ అయి ఉంటే, అయి ఉండవచ్చు. నేను కాదని అనడం లేదు. ఇది హౌజ్‌లో ప్రశ్న అడగకముందే రెక్టిఫై అయి ఉంటే సమస్య ఉండేది కాదు. లేదంటే, దాని మీద 11 శాతం, 12 శాతం, 14 శాతం అంటూ పెద్ద చర్చ జరిగేది. సరే, ఆ అంశం జోలికి నేను వెళ్లదల్చుకోలేదు. రెవెన్యూ మినిస్టరు గారు రెక్టిఫై చేశామని అన్నారు. మనకు తెలిస్తే కాదు, ప్రజలకు తెలియాలి. ప్రజలకు ఆ మెసేజ్ వెళ్లాలి. రెండవ విషయమేమంటే – 2004లో మేము అధికారంలోకి వచ్చేముందు మేము 5 శాతం రిజర్వేషన్ పెట్టాము, అంతకంటే ఎక్కువ మాట్లాడలేదు. దానికోసం ప్రయత్నం చేశాము. రెలిజియస్ రిజర్వేషన్లు ఇవ్వడానికి వీలు లేదు అనే అంశం కూడా కోర్టుల ద్వారా వచ్చింది. మేము మైనార్టీలకు ఖచ్చితంగా రిజర్వేషన్స్ కల్పించాలనే సదుద్దేశంతో, చిత్తశుద్ధితో 50% మించకుండా, 4% ఇచ్చాం. ఆ తరువాత రెలిజియస్ రిజర్వేషన్లు ఇవ్వ వద్దని అన్నారు కాబట్టి, అందుకు ఒక కమీషన్ వేసి దాని ద్వారా కమ్యూనిటీలను గుర్తించి, మాగ్జిమమ్ కవర్ అయ్యేట్లుగా రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. దాని వల్ల ఈనాడు లక్షలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతున్నది. ఎమ్.ఐ.ఎమ్. మిత్రులు ఇక్కడ ఉన్నారు. వాళ్లే క్వశ్చన్స్ ఇచ్చారు. చాలా గొప్ప పని చేస్తున్నారని అన్నారు. ఇవాళ టి.ఆర్.ఎస్. ప్రభుత్వం 15% రిజర్వేషన్ ఇస్తామని ఏదైతే కమిట్‌మెంట్ ఇచ్చారో దానిని దయచేసి కార్యరూపంలోకి తీసుకురండి. అందుకు మా సహకారాన్ని అందిస్తాము. మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామంటే వద్దని మేము అనము. మేము అందుకు సానుకూలంగానే ఉన్నాము. అయితే, దానిని ఏ విధంగా తీసుకురాగలుగుతారో చేస్తే మేము సంతోషపడతాము. కాంగ్రెస్ పార్టీ మాత్రం అనూహ్యమైన రీతిలో మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించిన మాట వాస్తవం. అందులో ఏ మాత్రం తేడా లేదు. 5 శాతం రిజర్వేషన్‌కు అవకాశం లేదు అన్నప్పుడు మేము కోర్టు అడ్డం వస్తుంది. రెలిజియస్ రిజర్వేషన్‌కు 50 శాతం మించడానికి వీలు లేదు అని అన్నప్పుడు దానిని సవరించుకుని రిజర్వేషన్లు ఖచ్చితంగా కల్పించాలనే ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం అప్పుడు చేసిందని మేము గర్వంగా చెబుతున్నాము. ఫర్దర్‌గా మీ ప్రభుత్వం చేస్తే మేము గర్విస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : షార్ట్ డిస్కషన్‌లో మైనారిటి వెల్ఫేర్ మీద చర్చ ఉంది కాబట్టి ఆ సమయంలో మాట్లాడదాము. దయచేసి క్వశ్చన్‌ని పూర్తి చేయనివ్వండి.



(అంతరాయం)

## ట్రాఫిక్ నియంత్రణ

ప్రశ్న నెం.137(13) సర్వశ్రీ డి. శ్రీనివాస్, ఎం.ఎస్.ప్రభాకర్ రావు, ఎం. రంగారెడ్డి, ఎం.ఎల్.సి.లు, గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) జంట నగరాలలో ట్రాఫిక్ దాదాపు అదుపు తప్పిపోయిందన్న విషయం వాస్తవమేనా ;

ఆ) ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు సరియైన ట్రాఫిక్ నిబంధనలను రూపొందించి, అమలుచేసే విషయం పరిశీలనలో ఉన్నదా?

(గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు (శ్రీ నాయిని నర్సింహారెడ్డి) అ) లేదండీ.

ఆ) అవునండీ. ట్రాఫిక్ రద్దీని మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) 2007-08 సంవత్సరంలో ట్రాఫిక్ విధానినికి 2192 హోంగార్డ్సులను కేటాయించడం జరిగింది. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ అధికారులను ట్రాఫిక్ నియంత్రణ విధులపై దృష్టి కేంద్రీకరిస్తున్నాము. ట్రాఫిక్ నిబందనల ఉల్లంఘనలను నియంత్రించడానికి పకడ్బంధీగా చర్యలు తీసుకోవడంతోపాటు నిఘా కెమెరాలను, డిజిటల్ కెమెరాలను, లేజర్ లెన్స్ మొదలగునవి ఉపయోగించడం జరుగుతోంది. ఆటోమెటిక్ రెడ్‌లైట్‌తోపాటు వేగ నియంత్రణ జంక్షన్‌లను ఏర్పాటు చేస్తూ సిగ్నల్స్‌లను జప్ వారిని కంట్రోల్‌చేయడం జరుగుతోంది. ట్రాఫిక్ సులువుగా ప్రయాణించడానికి ప్రభుత్వం 20 ఫ్లైఓవర్‌లను, వివిధ హైవే ఎక్స్‌ప్రెస్‌లను నిర్మించడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఫుట్‌వే నిర్మించడంతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో ఫుట్‌వే బ్రిడ్జీలను జిహెచ్‌ఎంసీ వారు నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో ఎస్టీఆర్ బయోగ్యాస్ ప్రాజెక్టు క్రింద 157 సిగ్నల్స్ పనిచేస్తున్నాయి. ఇరుకుగా ఉన్న ట్రాఫిక్ జంక్షన్లను విస్తరించడం కోసం జిహెచ్‌ఎంసి వారికి విన్నవించడం జరిగింది. హైదరాబాద్ ట్రాఫిక్‌పై నిఘా పెంచడానికి, ట్రాఫిక్‌పై రద్దీని నియంత్రించడానికి 355 నిఘా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నిలువ ఉండకుండా జిహెచ్‌ఎంసీ వారికి సంబంధిత విభాగాల అధికారులకు ముందస్తు సమావేశాలు నిర్వహించడం జరిగింది. రోడ్లపై చెడిపోయిన గుంతలను గుర్తించి మరమ్మత్తులను చేపట్టవలసిందిగా జిహెచ్‌ఎంసి వారికి సూచించడం జరిగింది. ట్రాఫిక్ సులభంగా సాగిపోవడానికి తీసుకున్న చర్యలపై స్పెషల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. వ్యాపార సముదాయాల ముందు అక్రమంగా పార్కు చేసిన వాహనాలను తొలగించడానికి ట్రాఫిక్ క్రేన్ వంటి వాహనాలను ఉపయోగించడం జరుగుతోంది. తోపుడుబండ్లు ఉన్న చోట ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా సుప్రీంకోర్టు నిబంధనలకు, పార్లమెంటులో తీసుకున్న తీర్మానం ప్రకారం వీరికి న్యాయం చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా విఐపి కాన్వాయ్‌లు సహృదయంతో సహకరిస్తున్నందువల్ల కేవలం జంక్షన్ల వద్ద మాత్రమే ట్రాఫిక్ క్లియరెన్స్‌లు ఇవ్వడం జరుగుతుంది. సాధారణ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా విఐపి కాన్వాయ్‌లు వెళ్లేప్పుడు సాధారణ ట్రాఫిక్‌ను అనుమతించడం జరుగుతుంది. లారీలను, ధర్నాలను చేసే రాజకీయపార్టీలను, విద్యార్థుల సంఘాలను ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని అభ్యర్థించడం జరిగింది. ఇదే విషయాన్ని ముందస్తు షరతుగా పెట్టి వారికి అనుమతులు ఇవ్వడం జరుగుతోంది. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే ప్రదర్శనలకు పబ్లిక్‌కి నగరంలో అనుమతులు ఇవ్వడం లేదు. వివిధ అవసరాలకు రోడ్లను త్రవ్వే ఏజెన్సీలు రాత్రి సమయాల్లోనే త్రవ్వాలని, దానికి కూడా అతి తక్కువ సమయాన్ని వినియోగించుకోవాలని ఆదేశాలివ్వడం జరిగింది.

అంతేకాకుండా త్రవ్వకం వల్ల దెబ్బతిన్న రోడ్లను వారే మరమ్మత్తులు చేయాలని ఆదేశించడం జరిగింది. ఆర్టీసి బస్సులు రోడ్ల మధ్య నిలిపి అంతరాయం కలిగించకుండా బస్సు స్టేజీలల్లో మాత్రమే నిలపాలని సూచించడం జరిగింది. ఈ విషయంలో నేను, ట్రాన్స్‌పోర్టు మంత్రిగారు, ట్రాన్స్‌పోర్టు కమీషనరుగారు, హైదరాబాదు పోలీసు కమీషనరుగారు కలిసి ముంబాయికి వెళ్లి ట్రాన్స్‌పోర్టు విషయంలో అక్కడ అమలు చేస్తున్న విధానాన్ని హైదరాబాదులో అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాము. ఆటో స్టాండ్ల కోసం నిర్దేశిత ప్రాంతాలను సూచించడం జరిగింది. ఇందు వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడం లేదు. పాఠశాల వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి పాఠశాలలకు వెళ్లే మార్గాల్లో స్వల్ప మార్పులను చేయవలసిందిగా పాఠశాలల యాజమాన్యానికి సూచించడం జరిగింది. పాఠశాలల ప్రాంగణంలోకి విద్యార్థుల తలిదండ్రుల వాహనాలను మరియు ఆటోలను అనుమతించాల్సిందిగా కోరడమైనది. ట్రాఫిక్ నియంత్రణలను ఉల్లంఘించిన వారికి శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆటోవారికి ఇంకా ఇతరులకు ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు వివిధ రూపాల్లో వారికి శిక్షణ ఇచ్చి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ట్రాఫిక్ నిబంధనలకు ఉల్లంఘించిన అనేక మందినికౌన్సిలింగ్ కోసం విద్యా పార్కులకు పంపడం జరిగింది. ట్రాఫిక్ పట్ల అవగాహనను కల్పించే ఫిల్మ్‌లను తయారు చేసి గోషామహల్ పార్కులో వాటిని ప్రదర్శించడం

జరుగుతుంది. బస్సు, ఆటో డ్రైవర్లకు, విద్యార్థులకు ట్రాఫిక్ పట్ల అవగాహన కల్పించే కర పత్రాలను పంచడం జరుగుతుంది.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు (మైకు లేకుండా) ః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మంత్రి గారిని స్టేట్‌మెంట్ అడగలేదు. సమాధానం మాత్రమే చెప్పమన్నాం.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి ః మీకు ఈ సమాచారం అవసరం లేదనుకుంటే నేను చాలిస్తాను. అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నకు నా వద్ద ఉన్న సమాచారాన్ని సమాధాన రూపంలోతెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పోట్ల నాగేశ్వర రావు(మైకు లేకుండా) ః వెనుకొచ్చిన కొమ్ములకంటే, ముందొచ్చిన...........

శ్రీ నాయిని నర్సింహారెడ్డి ః అన్నా వెనుకొచ్చిన కొమ్ములకు వాడి ఉంది, ముందొచ్చిన కొమ్ములకు వాడి లేదు ఏమిచేయమంటావ్. కాబట్టి, నా దగ్గర ఇంకా కావలసిన సమాచారం ఉంది, మీరు కోరితే దాన్ని కూడా సభ ముందు ఉంచుతాను, అవసరం లేదనుకుంటే ఊరుకుంటాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః మంత్రిగారి సమాధానం పూర్తవనీయండి.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మేము ప్రస్తుతం హైదరాబాదులో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంది ఇది వాస్తవమేనా అని ఒకే ఒక్క సాధారణ ప్రశ్నను మంత్రిగారిని అడిగాం. కానీ మంత్రిగారి సమాధానంలో కాదు అని సమాధానం ఇచ్చారు. కానీ అధ్యక్షా, హైదరాబాదులో ట్రాఫిక్ అనేది ఒక నరకం లాగా మారిందని మీకు కూడా తెలుసు.

10.40 ఉ. హైదరాబాదులో రోజుకు దాదాపు 20 నుండి 25 లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. దానికి ప్రపోర్షనేట్‌గా ట్రాఫిక్ పోలీసు వారు ఉన్నారా? రెండవది పోలీసుల హెరాస్‌మెంట్ ఎక్కువైపోతున్నది. వాళ్లు చాలన్లు మీద కలెక్షన్ల మీద దృష్టి పెడుతున్నారు గానీ, ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ మాత్రం చేయడం లేదు. అధికారులంతా సబ్ ఇన్స్పెక్టర్స్‌కు చాలాన్ల పుస్తకం ఇచ్చి రోజుకు ఒక వంద చాలాన్లు ఎట్టి పరిస్థితులలో చేయాలని టార్గెట్ పెట్టి, రెవెన్యూ తీసుకురావాలన్న విషయం కరక్టా? చాలాన్లు ద్వారా కలెక్ట్ అయిన సొమ్ము పోలీసులకు వెడుతున్నదా, ప్రభుత్వానికి వెడుతున్నదా, మునిసిపాలిటీకి వెడుతున్నదా అనేది చెప్పవలసిన అవసరమున్నది. చాలాన్లు కూడా రూ.200లు నుండి రూ.1000లు చేశారు. వంద శాతం కంటే ఎక్కువ చేశారు. ఏ క్యాలిక్యులేషన్ ప్రకారం చేశారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఏ సిస్టమ్ ప్రకారం చేశారు? ద్విచక్ర వాహనం సిగ్నల్ జంపింగ్ విషయం .......

మిస్టర్ ఛైర్మన్ః మీరు మాట్లాడుతున్నది ప్రశ్న గురించా లేక ప్రసంగమా? దయచేసి ప్రసంగాలు వద్దు. సమాధానమెలా వస్తుంది?

(అంతరాయం)

శ్రీ ఎమ్. రంగారెడ్డి ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, హైదరాబాదులో అంబులెన్స్ సమస్యగా ఉన్నది. వి.ఐ.పి వాహనాలకు క్లియరెన్స్ ఇస్తున్నట్లుగా అంబులెన్స్‌కు కూడా క్లియరెన్స్ ఇచ్చే విధానమేమైనా ఉన్నదా? చాలామంది ట్రాఫిక్‌లోనే చనిపోతున్నారు. హోం మినిస్టర్ గారంటే మాకు చిన్నప్పటి నుండి గౌరవం ఉన్నది. నేను ఆ ప్రాంతంలోనే ఉన్నవాడిని. నాకు చిన్నప్పటి నుండి బాగా తెలుసు. జూబ్లీహిల్స్‌లో ఒక ఫారెన్ హోటల్ ఇచ్చారు. నాలుగు చోట్ల ట్రాఫిక్ ఆగడం వల్ల రోజుకు రెండువందల వాహనాలు రోడ్లమీదే ఉంటున్నాయి. ఆ రూట్లో వెళ్లడమే కష్టమయిపోతున్నది. సరే మేము స్కూల్స్‌కు ఇచ్చి ఉంటే పొరపాటై ఉండవచ్చు. కానీ, మా హోం మంత్రిగారై ఉండి కూడా అటువంటివి ఇవ్వకుండా ఉంటే బాగుండేది. దానికేమైనా మార్పులు చేయాలని కోరుతున్నాను. అంబులెన్స్ విషయమై మాత్రం కొంచెం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి ః అధ్యక్షా, సభ్యులు శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ, చాలాన్లు బాగా పెంచారు అని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క నయా పైసా కూడా పెంచలేదు. గత ప్రభుత్వం హయాంలోనే విపరీతంగా వెన్నాడి, వెన్నాడి చాలాన్లు వేసిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి. గత ప్రభుత్వం చేసినదానినే మేము అమలు చేస్తున్నాము. దానిని తగ్గించడానికి మేము ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఆటో వాళ్లను ఇబ్బంది పెట్టవద్దని మేము మాటిమాటికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నాము. చిన్న చిన్న తోపుడు బండ్ల వాళ్లను, టూ వీలర్స్ మీద ప్రయాణించే వాళ్లను ఇబ్బంది పెట్టవద్దని మేము క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. గతంతో పోలిస్తే, ప్రస్తుతం చాలా తగ్గాయి. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. ప్రభాకర్ గారు పాత కాలం జ్ఞాపకాలు మాకు చెబుతున్నారు తప్పితే మా ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. దయచేసి దీనిని గమనించవలసిందిగా కోరుతున్నాము. ప్రజలకు మేలు చేసే విధంగా చాలాన్లు తగ్గించే విధంగా, ఎటువంటి వేధింపులు లేకుండా ప్రజా పోలీసులు అనేటట్లుగా వ్యవహరించడానికి మేము ప్రయత్నిస్తున్నాము. సభ్యులు శ్రీ రంగారెడ్డి గారు హోటల్ గురించి చెప్పారు. ఆ హోటల్ అడ్రసే నాకు తెలియదు. పర్మిషన్ ఇచ్చింది గత ప్రభుత్వం వారు. ఈ 5 నెలల్లో ఎవరైనా హోటల్ కట్టగలుగుతారా?

గత ప్రభుత్వంవారు ఇచ్చిన వాటిని కంట్రోల్ చేద్దాము. గౌరవ సభ్యులు సమాచారం ఇచ్చారు. తప్పకుండా నేను వెంటనే ట్రాఫిక్ పోలీసులకు చెప్పి ఆ హోటల్ వాళ్ల మీద చర్యలు తీసుకుని కంట్రోల్ చేస్తామని నేను వాగ్దానం చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు అసెంబ్లీలో ఉన్నారు కాబట్టి, ప్రశ్నలు నెం. 209 మరియు 101లు వాయిదా వేస్తున్నాము.

శ్రీ అరికెల నర్సారెడ్డి: (స్థానిక సంస్థలు) మా ప్రశ్న మరో రెండు మూడు రోజుల్లో వచ్చేట్లు చూడండి సార్.

## అవ్యవస్థీకృత కార్మికులు

ప్రశ్న నెం.213 (16) శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం ఎల్ సి గౌరవనీయులైన హోం, కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని జిల్లాల వారిగా భవన నిర్మాణ పనులలో నియమించబడిన అసంఘటిత కార్మికుల వివరాలు ఏమిటి?

ఆ) అర్హులైన వ్యక్తులకు ఇచ్చే ప్రమాదాల పరిహార పెంపు, ఇండ్లు / గృహాలు మరియు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

(ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన హోం, కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రిగారు (శ్రీ నాయిని నర్సింహారెడ్డి) అ) తెలంగాణ రాష్ట్రంలో నమోదైన భవన, ఇతర నిర్మాణ కార్మికుల మొత్తం సంఖ్య 7,18,461 (అనుబంధం జతపరచడమైనది).

ఆ) అవునండీ.

ఇ) చర్చించిన పిదప బోర్డు త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటుంది. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్‌గా పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులు (వివరాలు జిల్లాల వారిగా)

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | నమోదయిన బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సంఖ్య |
|---|---|---|
| 1. | వరంగల్ | 99,587 |
| 2. | కరీంనగర్ | 60,147 |
| 3. | ఖమ్మం | 59,308 |
| 4. | ఆదిలాబాద్ | 43,948 |
| 5. | రంగారెడ్డి | 66,468 |
| 6. | నిజామాబాద్ | 32,300 |
| 7. | మహబూబ్‌నగర్ | 93,355 |
| 8. | మెదక్ | 37,399 |
| 9. | నల్గొండ | 1,62,118 |
| 10. | హైదరాబాద్ | 63,831 |
| | మొత్తం | 7,18,461 |

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: బోర్డుకు సంబంధించిన పూర్తి వివరాలను బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ - ఆర్ఇసిఎస్ చట్టం క్రింద 1996లో బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యొక్క రక్షణ, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాల క్రింద, సౌకర్యాలు మరియు నియంత్రణను చూస్తుంది. బిల్డింగ్ అండ్ అదర్ వర్కర్స్ సేఫ్ మరియు నిర్మాణ వ్యయంలో 1 శాతం సెస్ వసూలు చేసి ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ మరియు అదర్ కన్‌స్ట్రక్షన్ వెల్ఫేర్ ఫండ్‌కు జమ చేసేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ బోర్డు వీరి సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను చేపడుతుంది. తెలంగాణా బిల్డింగ్ మరియు అదర్ కన్‌స్ట్రక్షన్ వెల్ఫేర్ బోర్డు జి.వో.ఎమ్.ఎస్. నెం. 6, తేది 17-9-2014 నాడు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. దీని తొలి సమావేశం తేది 26-9-2014 నిర్వహించి, తెలంగాణా బిల్డింగ్ వర్కర్స్‌కు వెల్ఫేర్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బోర్డులో ఇప్పటివరకూ 7.18 లక్షల లబ్ధిదారులు నమోదయినారు. రాష్ట్ర విభజన తరువాత తెలంగాణా బోర్డు మరియు కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ బోర్డు కింద సుమారు రూ.609,96,69,113లు ఉన్నాయి. జూన్, 2014నుండి చెక్‌ల ద్వారా డి.డి.ల రూపంలో సుమారు రూ. 26,53,82,398లు ఆంధ్రప్రదేశ్ బోర్డులో జమ అయినవి. అవి తెలంగాణా బోర్డుకు ట్రాన్స్‌ఫర్ కావలసి ఉన్నవి. ఒక విశేషమేమంటే - ఈ మధ్యన తెలంగాణా బోర్డును మేము ఏర్పాటు చేసి మా ఫండ్‌ను మాకు ఎలాట్ చేయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జాయింట్‌గా ఉన్న సెక్రటరీగారికి లెటర్ వ్రాస్తే, ఆంధ్ర ముఖ్యమంత్రి, ఆంధ్ర సెక్రటరీ మొత్తం ఎమౌంట్‌ను ఆంధ్రాకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేశారు. ఈ లోపల మనకు సమాచారం దొరికితే మేము ఛీఫ్ సెక్రటరీకి చెప్పి వాటిని స్తంభింపచేశాము. బ్యాంకు వాళ్లకు చెప్పి డబ్బులు పోకుండా చేశాము. ఈ విధంగా ఆంధ్ర ప్రభుత్వం మన డబ్బు మనకు రాకుండా, మన వాటా మనకు ఇవ్వకుండా ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణా బిల్డింగ్ మరియు అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నూతన అకౌంట్ ఎస్‌బిహెచ్, గన్‌ఫౌండ్రీలో ఏర్పాటు చేసిన తరువాత రూ.7,63,16,837లు అందులో జమ అయినవి. ఈ విధంగా ఈ అమౌంట్‌ను ఇన్‌క్రీజ్ చేసి ఎవరైతే సంక్షేమ

పథకాలు లబ్ధి పొందేవారి డబ్బుల రూపాయలను మారేజి గిఫ్ట్ రూ.5,000లు, మెటర్నరీ బెనిఫిట్ రూ.10,000లు యాక్సిడెంట్ రిలీఫ్ కింద యాక్సిడెంట్స్‌లో చనిపోయినవారికి రూ. 2 లక్షలు, అంగవైకల్యం చెందినవారికి రూ.25,000లు నుండి రూ.2 లక్షల వరకు నాచురల్ డెత్ రిలీఫ్ - రూ.30,000లు, మూడు నెలల వరకూ హాస్పిటలైజ్ అయిన వారికి రూ.15,000లు, అంత్యక్రియలు వంటి వాటికి రూ.10,000లు, స్వావలంబన పెన్షన్ కింద వర్కర్స్‌కు లక్ష రూపాయలు, కేంద్రప్రభుత్వం లక్ష రూపాయలు, బోర్డు లక్ష రూపాయలు చెల్లించాలి. స్కిల్‌డెవలప్‌మెంట్ ట్రైనింగ్‌కు ప్రతి వర్కర్‌కు రూ.150లు చొప్పున ఈ మధ్యన ఒక నమోదైన వర్కర్స్‌కు ట్రైనింగ్‌నివ్వడం జరిగింది. ఇంకా ఈ వెల్ఫేర్ ఫండ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో డిస్ప్యూట్ ముగిసిన తరువాత చనిపోయినవారికి అమౌంట్ పెంచాలని, యాక్సిడెంట్ అయిన వారికి కూడా అమౌంట్ పెంచాలని, మెటర్నిటీ బెనిఫిట్ పెంచాలని కొంత ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలనే ఆలోచనతోటి బోర్డు ఉన్నది. ఇంతలో రాష్ట్ర ప్రభుత్వాల మధ్యన ఫైనాన్షియల్ డిస్ప్యూట్ వచ్చింది. అది ఇంకా పరిష్కారం కాలేదు. అది పరిష్కారమయ్యాక కార్మికులను ఆదుకోవడానికి తప్పకుండా ఈ బోర్డు ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ : మంత్రిగారు మేము అడిగేవన్నీ కూడా చెప్పేశారు. చాలా సంతోషం. భవన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులకు చాలా మంచి సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించారు. మేమే అడుగుదామనుకున్నాము గానీ, ప్రభుత్వమే ముందుకు వచ్చి వాటిని అనౌన్స్ చేసింది. బడుగు, బలహీన వర్గాల వారే ఎక్కువగా భవన నిర్మాణంలో పనిచేస్తున్నారు కాబట్టి, నేను మంత్రిగారిని అడిగేదేమంటే - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలించినటువంటి సొమ్మును వెంటనే తెప్పించి ఇక్కడున్నటువంటి తెలంగాణాలో రూ.609కోట్లు మొత్తం జమ అయ్యేట్లు చూడాలని కోరుతున్నాను. అక్రమంగా తరలించినవారిపై గట్టి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా.కె.నాగేశ్వర్ : (పట్టభద్రుల నియోజకవర్గం) భవన నిర్మాణ రంగంలో సెస్ వసూలు సరిగా జరగడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా భవన నిర్మాణ యజమానులు, అధికారులు కుమ్మక్కై, చాలా సందర్భాలలో సెస్ నమోదు చేయలేదు. కార్మిక శాఖా మంత్రి స్వయానా కార్మికనాయకులు. అందువల్ల తెలంగాణాలో భవన నిర్మాణ యజమానులు ఎంతెంత బకాయిలు పడ్డారో వాళ్లది కరెక్ట్‌గా వసూలైందా, అసెస్‌మెంట్ కరెక్ట్‌గా అయిందా? 1 శాతం సెస్ కరెక్ట్‌గా వసూలైందా అనేది కనీసం అయిదు సంవత్సరాలది విచారణ జరిపినా కొన్ని వందల కోట్ల రూపాయలు ఈ నిధికి జమ అవుతాయి. ఆ ప్రయత్నం ఏమైనా చేస్తారా? కావాలంటే మేము వివరాలు కూడా తెప్పించి ఇస్తాము. అందులో అనుమానమేమీ లేదు. అసలు ఈ తతంగం జరుగుతోందని, సెస్ సరిగా నమోదు కావడం లేదు, వసూలు కావడం లేదని ప్రభుత్వ దృష్టిలో ఉన్నదా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

11.00 ఉ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా భవన నిర్మాణ యజమానులు, అధికారులు కుమ్మక్కై, చాలా సందర్భాలలో సెస్సు నమోదు చెయ్యడం లేదు. ఎందుకంటే కార్మిక శాఖ మంత్రి స్వయానా కార్మిక శాఖ నాయకుడు. అందువల్ల మీరు తెలంగాణలో ఈ భవననిర్మాణ యజమానులు ఎంతెంత బకాయి పడ్డారో వాళ్లది ఖచ్చితంగా వసూలయ్యిందా? అసెస్‌మెంటు కచ్చితంగా జరిగిందా, ఒక శాతం రుసుం ఖచ్చితంగా చెల్లిస్తున్నారా అనే విషయాన్ని గత ఐదు, పది సంవత్సరాల నుండి విచారణ జరిపితే కొన్ని వందల కోట్ల రూపాయలు ఈ నిధికి వస్తాయి. ఆ ప్రయత్నాలేమైనా చేస్తారా ? మీకు కావాలంటే మేము కూడా వివరాలు తెప్పించి ఇస్తాము. ఇందులో ఎటువంటి అనుమానం లేదు. అసలు ఇటువంటిది ప్రభుత్వం దృష్టిలో ఉందా? ఇలాంటి తతంగం జరుగుతోంది, ఈ నిర్మాణ నిధికి అసెస్‌మెంటు సరిగా జరగడం లేదు, సెస్సు సరిగా వసూలు కావడం లేదు, వసూలైన సెస్సు సరిగా నమోదు కావడం లేదనేది ప్రభుత్వం దృష్టిలో ఉందా? ఉంటే దీనిపై గత ఐదు, పది సంవత్సరాల నుండి వసూలైన దానిపై విచారణ జరిపించి, ఆ బకాయిలు తెప్పించే ప్రయత్నం ప్రభుత్వం ఏమైనా చేస్తోందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద్‌రావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, మన దేశంలో కాని, రాష్ట్రంలో కాని వ్యవసాయం తరువాత అత్యధిక శాతం ఉపాధి పొందే రంగం భవన నిర్మాణ రంగం. అటువంటి రంగంలో పనిచేసే కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈ నిధి నుంచి రూ.420 కోట్లను లూటీ చేసి ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు తరలించారు. భవన నిర్మాణ రంగంలో ఉన్న కార్మికుల పొట్ట కొట్టే విధంగా ప్రక్క రాష్ట్రం ఆలోచిస్తోంది. ఈ ఆలోచనలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. ఈ 420 అనే నంబర్‌ని ఎందుకు ఛిజొాట్చ చేసుకున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ 420 అనేది వారి నేచర్‌కి తగిన విధంగా సరిపోతుందని ఎంచుకున్నారేమో నాకు మాత్రం తెలియదు కాని, తక్షణమే ఈ నిధులు తెలంగాణా ప్రభుత్వ ఖాతాలోకి

తెప్పించి, భవన నిర్మాణ కార్మికులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి ః అధ్యక్షా, నాగేశ్వర్ గారు చాలా మంచి సలహాలు ఇచ్చారు. అది నిజం కూడా. పూర్తి స్థాయిలో ఒక శాతం సెస్సు వసూలు కావడం లేదు. అది పూర్తి స్థాయిలో జరిగితే కోట్ల రూపాయలు నిధికి జమ అవుతాయి. ఆ నిధితో భవననిర్మాణ కార్మికులకు, ఇతర పనులకు, పిల్లల చదువులకు సహాయం చేసేందుకు అవకాశం ఉంటుంది. చాలా విధాలుగా వీరిని ఆదుకునేందుకు అవకాశం కలుగుతుంది. నూతనంగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి, మన బోర్డు మనమే ఏర్పాటు చేసుకున్నాం. రూ.610 కోట్లు మన వాటా కింద రావాలి. అవి మనకు వచ్చినట్లయితే ఇంకా పూర్తి స్థాయిలో, ఎక్కడెక్కడైతే కుమ్మక్కయ్యారో, వారి మీద చర్యలు తీసుకుని, తప్పకుండా పూర్తి స్థాయిలో వసూలు చేసి, భవననిర్మాణ కార్మికులకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తాము. దీనికి తెలంగాణా ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనికి సభ్యుల సహకారం కూడా తప్పనిసరిగా కావాలి. సభ్యులు తగిన సమాచారం అందిస్తే, దాని ప్రకారంగా మేము తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఈ విషయంలో ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, మంత్రిగారిని అభినందిస్తున్నాను. మంత్రిగారు కార్మిక పక్షపాతి. ప్రభుత్వంలో ఉన్నా, స్వయాన కార్మిక నాయకుడు కాబట్టి మంత్రిగారు కార్మిక నాయకుడిగానే సమాధానం చెప్పారు. సహజంగా ప్రభుత్వం ఇటువంటివి ఒప్పుకోదు. కాని మంత్రిగారు ఉన్నది ఉన్నట్లుగానే చెప్పారు. కార్మిక రంగంలో అనుభవం ఉన్న ముగ్గురు సభ్యులతో ఒక కమిటీ వేయండి, దానికి మీరు ఛైర్మన్ గా ఉండండి. ఈ డబ్బును తిరిగి తెచ్చుకొని ఈ విషయంలో కార్మికులకు న్యాయం చేద్దాం.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి ః పెద్దలు శ్రీ భాను ప్రసాద్ గారు 420 అన్నారు. నిజంగానే ఆంధ్రప్రభుత్వం 420నే చేసింది. ఉన్న నిధులను దొంగలించడానికి ప్రయత్నం చేశారు. అది చాలా దుర్మార్గం. మావాటా మాకు ఇవ్వకుండా, మొత్తం నిధులు ఇక్కడినుండి తరలించాలని ఆంధ్రా ప్రధాన కార్యదర్శి గారు ఆ ముఖ్యమంత్రిగారి సలహాతో తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తే, మా అధికారులు డి.డిల ద్వారా డిపాజిట్ అయిన నిధులు ఆపగలిగుండ్రు. అనుకోకుండా రూ. 420 కోట్లు వచ్చేశాయి. డా. నాగేశ్వర్ గారు చెప్పినట్లు తప్పకుండా కమిటీ వేద్దాం. దీనిలో సభ్యులందరి సహకారం కావాలి. భవన నిర్మాణ కార్మికుల జీవితాలు మెరుగు పర్చుటకు కృషి చేద్దాం. వాళ్లు అందరికి భవనాలు కడతారు కాని వారికి మాత్రం ఉండడానికి ఇల్లు ఉండదు. గుడిసెలలో ఉంటున్నారు. కాబట్టి ఈ నిధులు వసూలు చేసి వారికి ఇండ్లు కట్టించడం లాంటి పనులకు మీ అందరి సహకారం కావాలి. మనం అందరం కలిసి భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేసేందుకు కృషి చేద్దాం.

## ఛత్తీస్‌ఘడ్ నుండి గుత్తి కోయ గిరిజనులు భద్రాచలం ప్రాంతానికి వలస

ప్రశ్న నెం. 19 శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ ప్రాంతం నుండి పాల్వంచ, భద్రాచలం డివిజన్లకు వేలాది మంది గుత్తి కోయ గిరిజనులు వలస వస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా:

(ఆ) అయితే, స్థానిక గిరిజనులకు భూమిపై వున్న రాజ్యాంగపరమైన హక్కులు, యాజమాన్య హక్కులను పరిరక్షించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరుపున ఆర్థికశాఖా మాత్యులు

(శ్రీ ఈటల రాజేందర్)ః (అ) అవునండి.

(ఆ) తెలంగాణ రాష్ట్రంలో గుత్తి కోయలను గిరిజనులుగా ప్రకటించనందున వారికి గిరిజనులుగా ఎటువంటి కుల ధృవీకరణ సర్టిఫికెటును జారీ చేయడం లేదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు ఉద్దేశించినట్టి ఏదేని రాజ్యాంగపరమైన హక్కులు, ప్రయోజనాలను వినియోగించుకోవడానికి వారికి హక్కు లేదు. 1/70 ద్వారా సవరించబడిన 1959, ఆంధ్రప్రదేశ్ షెడ్యులు ప్రాంతాల భూమి బదలాయింపు క్రమబద్దీకరణ నిబంధనల ప్రకారం వారికి (గుత్తి కోయలు) భూమిని బదిలీ చేయడం చెల్లదు. కావున, 1/70 చట్టం ద్వారా సవరించినట్లుగా 1959, ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాల భూమి బదిలాయింపు క్రమబద్దీకరణ నిబంధనలను అమలు చేయడం ద్వారా స్థానిక గిరిజనుల భూమిపై యాజమాన్య హక్కును పరిరక్షించమవుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖా మంత్రిగారికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రివర్యులు పాక్షికంగా కొంత సమాచారం ఇచ్చినందుకు సంతోషం. Pre mature tribal group అనే ఒక డిపార్టుమెంటు ఐటిడిఏ ఉంది. 2009లో Inter

displaced people (IDP) కింద ఒక సర్వే చేశారు. ఖమ్మం జిల్లా ఛత్తీస్‌ఘడ్ బోర్డర్‌లో ఉంటుంది. అక్కడ మావోయిస్టుల చర్యలు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడే గౌరవ హోం మంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు ఉన్నారు. ముఖ్యమంత్రి గారికి ఈ ప్రశ్న ఎందుకు వేశానంటే అందరూ కలిసి దృష్టి పెట్టవలసిన విషయం కాబట్టి. ఖమ్మం జిల్లా పరిస్థితి కొంచెం డీవియేట్ అయింది. తెలంగాణా వచ్చినందుకు సంతోషం. ఉద్యమం పుట్టినది మా జిల్లాలోనే. కానీ ఏడు మండలాలు పోయి, మాది అరణ్య రోదనగా ఉంది. ప్రభుత్వం కొంచెం శ్రద్ధ వహించాలి. మా బాధలు చెప్పుకోడానికి మంత్రి లేరు. చివరికి సీత కన్ను వేసినట్లున్నది. ఈ “గుత్తి” కోయలు రాత్రి పూట పంటలు ధ్వంసం చేస్తున్నారు. వీరు ఎక్కువగా పాల్వంచ, చర్ల, వెంకటాపురం, కొత్తగూడెం, బూర్గంపాడు వద్ద సంవత్సరాల తరబడి వీరు నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరు కొద్దిగా రఫ్‌గా వ్యవహరిస్తారు. వీరివల్ల స్థానిక గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. గిరిజన సంఘాలు నాకు ఇచ్చిన రిప్రజంటేషన్‌ను బేస్ చేసుకుని, మీద్వారా ఈ సభలో ప్రభుత్వాన్ని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాను. ఇది చాలా సున్నితమైన సమస్య. హోం మంత్రిత్వ శాఖ, రెవెన్యూ శాఖ మానిటరింగ్ చేయాలి. ముఖ్యమంత్రి స్థాయిలో ఒక ప్రత్యేక కమిటీని వేసి, స్థానికులకు ఇబ్బంది లేకుండా వీరికి ఉన్న గుర్తింపు ఏమిటి, ఎంతమంది ఉన్నారు అనే విషయం సర్వే చేయవలసిన అవసరం ఉంది. ఇంతకుముందు చేసిన సర్వే అసంపూర్తిగా చేసి వదిలేశారు. వీరు రేషన్ కార్డులు, జాబు కార్డులు పొందారు. వేలాది మంది ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేస్తున్నారు. జమీన్, జంగల్, జల్ అనే నినాదం ఇందుకోసమే వచ్చిందని నేను మనవి చేస్తున్నాను.

**11.10 ఉ.** మన ప్రాంతం, మన హక్కులు, మన నీళ్ళు, మన నిధులు, ముఖ్యంగా గిరిజన ప్రాంతం. పక్క రాష్ట్రం కారణాలేవైనా అక్కడ నక్సలైట్ వర్సెస్, మావోయిస్ట్ వర్సెస్ ఫైటు. దానిలో ఇన్‌ఫిల్ట్రేషనా? అదొక కారణమా? ఇంకే కారణమైనా. కానీ మా హక్కులు మేము కోల్పోవడానికి సిద్ధంగా లేము. గౌరవ మంత్రిగారికి ప్రభుత్వం ద్వారా మేము కోరుకునేది. అందరికీ ఈక్వల్ కన్సర్న్ ఉంది. అక్కడ అరణ్యరోదన ఉంది. ఇప్పుడు రెండు ప్రభుత్వాలయొక్క అడ్మినిస్ట్రేషన్ కూడా పక్క రాష్ట్రంలో కలిసిపోయిందని చెప్పి వీళ్ళు పట్టించుకోలేదు. తరువాత చూసుకుందాములే అని వాళ్ళు. అక్కడ చాలా అగమ్యగోచరంగా పోలవరం ముంపు ప్రాంతంలోని ఏడు మండలాల పరిస్థితి ఉంది. అది ప్రత్యేకమైన పరిస్థితి. ఉన్న దాంట్లో ఏదన్నా అడ్జస్ట్ చేసుకుందామంటే వచ్చి మీద పడ్డారు. మన పంటలు కోసుకుంటున్నారు. ముఖ్యంగా ఫారెస్ట్ ధ్వంసం చేసుకుంటున్నారు. దయచేసి నేను అనేది దీని మీద ఆన్సర్ కోసం ఆన్సర్ అనే విధంగా కాకుండా వారికి మేలు జరిగేలా ఉండేలా చూడండి. నేనేమీ క్వశ్చన్ చేయడంలేదు. మీకు చిత్తశుద్ధి ఉంది. ఉండాల్సిందే. ముఖ్యమంత్రిగారి స్థాయిలో మానిటర్ చేసి అసలు ఖమ్మం జిల్లాలో ఏం జరుగుతోంది?

బస్తర్ ప్రాంతం ఛత్తీస్‌గఢ్ ప్రాంతం. ఎందుకంటే లా అండ్ ఆర్డర్ విషయం కూడా చాలా ముఖ్యమైనది. ఎందుకంటే మాకు అనేకమైనటువంటి లేఖలు వస్తున్నాయి. గౌరవ సభలో మాకు ఉన్న సెక్యూరిటీ కూడా విత్‌డ్రా చేయండి, హోం మంత్రిగారికి చెప్పినా పరవాలేదు. ఇది పెద్దల సభ. అది చిన్న సభ. అదీ గౌరవ సభే. ఇదీ గౌరవ సభే. ఎం.ఎల్.ఏలకు నలుగురు గన్‌మేన్‌లుంటే ఇక్కడి సభ్యులకు ఇద్దరు గన్‌మేన్‌లు ఉన్నారు. హోం మంత్రిగారు, డిప్యూటీ ముఖ్యమంత్రిగారూ కూడా ఈ సభని రెప్రజెంట్ చేస్తున్నారు. ఆ సబ్జెక్టు ఇందులో కలవకపోయినా సెక్యూరిటీ పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్తున్నాను. మేము పోయి అక్కడ మాట్లాడాల్సిన పరిస్థితి ఉంటే మా జనంతో మేము పోతాం. మా సెక్యూరిటీ కూడా విత్‌డ్రా చేయండి ఏం ప్రాబ్లం లేదు. సెక్యూరిటీ లేకుండా ఎం.ఎల్.సీలు పనిచేస్తాం, తప్పులేదు. దానికేం తప్పులేదు. మేం అందరమూ కూడా రెడీగా ఉంటాము. మా వ్యక్తిగతంగా నేను మాట్లాడడంలేదు. అక్కడ పోయే పరిస్థితి లేదు, గందరగోళంగా ఉంది. ఇన్‌ఫిల్టరేషన్ ఎక్కువైంది. షెల్టర్ జోన్ అయ్యింది. నక్సలైట్ల ప్రభావమనేది ఒక సమస్య. అక్కడ గిరిజన హక్కులు కబళించే పరిస్థితి ఉంది. పక్క రాష్ట్రం నుంచి వస్తుంటే మేమైతే సైలెంట్ స్పెక్టేటర్స్‌గా ఉండదలచుకోలేదు. ఇప్పుడు మేము మీ దృష్టిలో ఎందుకు పడుతున్నామంటే దీనికొక డైరెక్షన్ పోవాలి. ఇది పెద్దల సభ. ఎవరైనా ఐ.ఏ.యస్, ఐ.పి.యస్ అధికారులతో ఒక విజిలెన్స్ కమిటీ వేయండి. ఏది ఉచితమైతే అది వేయండి. ముఖ్యమంత్రి స్థాయిలో మానిటర్ చేయండి. ఖమ్మం జిల్లా పోలవరం ముంపు ప్రాంతంలో భద్రాచలం, పాల్వంచ డివిజన్‌లో ఏం జరుగుతోంది? మీకు సమాచార మేదైనా ఉందా? అక్కడ ప్రజల ఇబ్బందులేమున్నాయి? వాస్తవ పరిస్థితులు ఏమున్నాయి? ఈ ఇన్‌ఫిల్టరేషన్ వల్ల ఏమైనా ఇబ్బందులున్నాయా? మన హక్కులు పోతున్నాయా? స్వంత రాష్ట్రం వచ్చి అయిదారు నెలలైంది. కానీ నేను ఇంకొక రకంగా కాదు. పాయింట్‌వైజ్‌గా నేను మాట్లాడుతున్నాను. సీరియస్ ఇష్యూ కాబట్టి మొదటే నేను రెండు నిమిషాలు ఎక్కువే తీసుకుంటానని చెప్పాను. దయచేసి దీనిమీద

దృష్టి పెట్టండి. మన హక్కులు కోల్పోవద్దు. అలాగే శాంతి భద్రతల అంశంగా హోం మంత్రి గారు దృష్టిపెట్టి మీ పోలీసుతో కూడా మాట్లాడి అక్కడ ఏం జరుగుతోంది, ఇందులో కనెక్షన్స్ ఏమి ఉన్నాయనేది చూడండి. వాళ్ళొచ్చి ఇన్‌ఫిల్టర్ అయ్యి వస్తే ఇందులో సంబంధాలేం ఉన్నాయి? రేపు పొద్దున చాలా ఇబ్బందులుంటాయి. అందుకొరకు మీరు దయచేసి స్పష్టంగా దీనిమీద హక్కులు కాపాడడంలో, శాంతి భద్రతలు కాపాడడంలో ఆ ప్రాంతంలో కనీసం ప్రభుత్వం ఉన్నదనిపించుకునే కార్యక్రమం చేయండని మీద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణః అధ్యక్షా, ఈ గుత్తికోయల సమస్య అనేది చాలా జటిలమైనటువంటి సమస్య. దీనివల్ల మన రాష్ట్రానికి సంబంధించి ముఖ్యంగా ఖమ్మంజిల్లాకు సంబంధించి విలువైనటువటువంటి, అతి ముఖ్యమైనటువంటి అటవీ ప్రాంతం ఏదైతే ఉందో మొత్తం వాళ్ళు కొట్టేసి దానిని ఉపాధికి ఉపయోగిస్తున్నారు. వీళ్ళందరూ ఊరికి, లేదా మన జిల్లా బోర్డర్‌కు కానీ, లేక అక్కడున్నటువంటి ముప్పై, నలభై కిలోమీటర్ల లోపల ఫారెస్టులో వాళ్ళు తయారుచేసుకుని అక్కడ్నే జంతువులు వేటాడడం, అవసరమైతే మిర్చి కల్లాలు వేసి ఎండబోసిన సమయంలో ఫిబ్రవరి, మార్చి, మే నెలలో అర్ధరాత్రిపూట మూకుమ్మడిగా వస్తే ఒక్కరోజే ఒక వంద క్వింటాళ్లు కూడా దోచుకువెళ్ళిపోతారు. వాళ్ళ దగ్గర పెద్ద పెద్ద గల్లలుంటాయి. రాత్రికి రాత్రే అక్కడున్న వాళ్ళని పట్టేసి కొట్టేసి వెళ్ళిపోతుంటారు. లేకపోతే వాళ్ళొచ్చి మేకలు లాంటి పశు సంపదని ఒకటే రోజు తోలుకుని వెళ్ళిపోతారు. వాళ్ళు అట్లా ప్లాన్ చేసుకుంటారు. ఈమధ్య కాలంలో చత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత నక్సలైట్లతో వీళ్ళు కొంత ఉండి మన ప్రాంతానికి రావాలనుకున్నప్పుడు నక్సలైట్లు మావోయిస్టులతో వాళ్ళు ఒక పది మంది ఉంటే వందలమందిని వీళ్ళు తీసుకొచ్చి ఎక్కడ ఏం చేయాలంటే ఆ కార్యక్రమం చేసి వెళ్ళిపోతారు. అందువల్ల దీనిని నియంత్రించకపోతే ఏమవుతుందంటే ఇప్పుడు 1/70 ఉంది. వారికి ఇవ్వడానికి ఏం హక్కులేదు. ఇక్కడున్న గిరిజనులకు పశు సంపదను, ఆస్తులను కూడా దోచుకుపోయే కార్యక్రమం జరుగుతోంది. దీనిమీద సీరియస్‌గా తీసుకుని చేయాలి. ఇంతకు ముందు భద్రాచలానికి అడిషనల్ ఎస్.పి స్థానం ఉండేది. ఐపియస్ ఆఫీసర్‌ను వేసేవారు. ఇప్పుడు భద్రాచలం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో, నాలుగు మండలాలు తెలంగాణలో ఉండేసరికి ఆ పోస్టులు కూడా ఉండే పరిస్థితిలేదు. అందుకని అక్కడ ఒక్క సి.ఐ సర్కిలే ఉండే అవకాశముంది. అప్పుడు ముగ్గురు సి.ఐలు ఉండేవారు. హోం మినిస్టర్‌గారు కూడా ఇక్కడున్నారు కాబట్టి ఇందాక సుధాకర్‌రెడ్డిగారు చెప్పినట్లు అక్కడ ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకోవాల్సిన అవసరముంది. ఎట్టి పరిస్థితిలో పోలీసులను అక్కడ పెట్టి మన ఆస్తులు ధ్వంసం కాకుండా, మన అడవులు ధ్వంసం కాకుండా, మన ప్రాంతానికి వాళ్ళు ఎంక్రోచ్ అవ్వకుండా చూడాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వంపైన ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, గత అనేక సంవత్సరాలుగా గోదావరి పరివాహక ప్రాంతంలో మనదేమో ఇటువైపు, అటువైపు ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా మధ్య కొన్నివేలాదిమంది గుత్తికోయ కుటుంబాలు మన దగ్గరికి వలస వచ్చిన మాట వాస్తవం. దీనిలో మీకు తెలుసు సాల్వాజుడుం-ఈ రెండు ప్రాంతాల మధ్య జరుగుతున్నటువంటి ఈ కూంబింగ్ ఆపరేషన్స్ ఇవన్నీ కూడా మనకు తెలిసిన అంశమే. వాళ్ళు చాలా ప్రిమిటివ్ ట్రైబల్స్. చాలా రిమోట్‌గా లైఫ్ లీడ్ చేస్తున్నారు. నాకు తెలిసి ఇప్పుడు అధికారులు ఇచ్చినటువంటి లెక్కల ప్రకారంగా మీ ఖమ్మం జిల్లావరకు పదివేల పైచిలుకు ఇప్పటికే వాళ్ళకి సెటిల్ అయ్యింది. మళ్ళీ మా ఏటూరునాగారం, మంగపేట ప్రాంతాలు కాకుండా అక్కడివి మాత్రమే. కాబట్టి ఇప్పటికే వాళ్ళ అవసరాలకోసం దాదాపు 89 బోర్లు వేశాము. ఇంకొక 50 బోర్లు పెండింగ్‌లో ఉన్నాయి. 755 రేషన్‌కార్డులు ఇచ్చి ఉన్నాము. ఇంకొక 1849 మందికి రేషన్‌కార్డులు ఇవ్వాలని పెట్టుకున్నారు.

ఎన్.ఆర్.ఇ.జి.యస్. కింద కూడా 1690 మంది ఎన్‌రోల్ చేసుకున్నారు. ఇంకా 1375 మందివి పెండింగ్ ఉన్నాయి. ఆరోగ్య ఉప కేంద్రాలు వాళ్ళకోసం 21 ఇప్పటికే ఎస్టాబ్లిష్ చేశాము. ఇంకా 14 ప్రతిపాదనలున్నాయి. ఆరోగ్య కార్యకర్తలు ఇంకా 40 మంది కావాలని రాశారు. అట్లనే ఐ.సి.డి.యస్ దాదాపు 78 ఉన్నాయి. ఇంకా 37 ప్రతిపాదనలున్నాయి. ఇట్లా ఆర్.బి.సి.సి స్కూల్స్, ఇవన్నీ కూడా కొంత యాక్టివిటీ జరిగిన మాట వాస్తవము. ఇంకా జరగాల్సింది ఉందని చెప్పి రెకమెండేషన్ వచ్చినమాట కూడా వాస్తవం. మీరన్నట్లుగా ఐ.డి.పి కింద వాళ్ళు కొంత స్టడీ చేసి ఎట్లా ఆదుకోవాలో ప్రభుత్వాలు ఇప్పటిదాకా ప్రయత్నం చేసినమాట వాస్తవం. కానీ ఇవాళ ఏడు మండలాలు ఏవైతే ఆంధ్ర రాష్ట్రంలో కలుపుకునే ప్రయత్నం చేశారో, కలుపుకున్నారో వాటి విషయంలో మీకు తెలుసు మనం కొట్లాడాల్సినంత కొట్లాడినం. వాస్తవంగా ఇంత పెద్ద అంశం ముందు చిన్నదానికి చిక్కు పెట్టుకుని కాలయాపన చేయవద్దనేదానితో ఉన్నది. ఇప్పటికి కూడా తెలంగాణ ప్రభుత్వం నుండి ఆ ఏడు మండలాలకు కరెంటు సప్లై పోతున్నమాట వాస్తవం. మనకు రావాలని ప్రతి ఒక్కరికీ

ఉన్నది. మీకు తెలుసు సుధాకర్‌గారు, పోలవరం ముంపు ప్రాంతాల ప్రాజెక్టు కింద వందల గ్రామాలు మునిగిపోతున్నప్పుడు కూడా మనం ఉద్యమాలు చేసినాం. కాబట్టి ఒక యించు భూమి వదిలిపెట్టుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగాలేదు. న్యాయపరమైన పోరాటం చేస్తాం. రెండవది ఆ ఏడు మండలాలలో ఇప్పటికిప్పుడు ఇంకా ఆ ప్రజలకు ఇబ్బంది కనుక ఉండి ఉంటే ఖచ్చితంగా తెలంగాణ ప్రభుత్వం మానవతా కోణంలో ఆ ప్రయత్నం చేస్తుందని చెప్పి మనవి చేస్తున్నాను. అదేవిధంగా గుత్తికోయిల విషయంలో మా ఎం.ఎల్.సిగారు చెప్పినట్లుగా మేకల్ని, గొర్రెల్ని ఎత్తుకుపోవడం, పశువుల్ని తోలుకుపోవడం, మిర్చి ఎత్తుకుపోవడం, దౌర్జన్యం చేయడం, దొంగతనాలు చేయడం ఏదైతే ఉందో ఖచ్చితంగా దీనిని కంట్రోల్‌చేయాల్సిన అవసరముంది. ఏ రాష్ట్రప్రభుత్వం కూడా ఇలాంటి చర్యల్ని సమర్థించదు. ఖచ్చితంగా వాటిని నిలువరించే ప్రయత్నం చేస్తాం.

అదే సమయంలో అవసరమైతే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో, ఒరిస్సా ప్రభుత్వంతో కూడా మాట్లాడుకుని ఈ సమస్య పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. తప్పకుండా పరిష్కారం చేస్తాం. అంతిమంగా ఇవాళ అటవీ ప్రాంతాలలో మనకు తెలుసు అశాంతి ఎలా ఉందో, ఇన్ని సంవత్సరాలుగా ఎంత బాధపడ్డామో అట్లాంటి విషయంలో కూడా ఖచ్చితంగా మా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఎం.ఎల్.సిలు గౌరవ సభ్యులు, ఈ వ్యవస్థలో మొట్టమొదటిగా గౌరవ ప్రజాప్రతినిధులని రక్షించుకోవల్సిన ఆవశ్యకత ఉంది. వాళ్ళని గొప్పగా గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్రప్రభుత్వానిదే. ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఇంటర్‌ఫీన్ కాదు. వాళ్ళ వాళ్ళ కమిటీలు ఏవైతే ఉంటాయో చర్చించుకుని ఈ సెక్యూరిటీ విషయంలో నిర్ణయం తీసుకోవచ్చు. ఒకవేళ కనుక మీ సభ్యులు కోరితే ఖచ్చితంగా ప్రభుత్వం rethink చేసుకునే ఆస్కారం ఉంది. అవసరమైతే ప్రొవైడ్ చేస్తామని చెప్పి మనవి చేస్తున్నాను. ఇంకా అన్నిటికంటే ముఖ్యమైనది ఎవరెవరైతే జంగల్‌ఏరియాలో ఉన్నారో సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న ఎం.ఎల్.ఏలు, ఎం.పిలు, ఎం.ఎల్.సిలు కావచ్చు వాళ్ళకి తప్పకుండా అవసరమైతే అడిషనల్ సెక్యూరిటీ కూడా ఇచ్చుకుని మనం కాపాడుకునే ప్రయత్నం చేస్తామని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మానవతా దృక్పథంతో తీసుకునే చర్యలు, పక్క రాష్ట్రంతో మాట్లాడడం లాంటివి ఒక ఎత్తు. కానీ కౌన్సిలింగ్ చాలా ఇంపార్టెంట్. ఆ ప్రాంతంలోని కుల సంఘాలతో కౌన్సిలింగ్‌చెయ్యాలి. మీరు ఇన్నివేలమంది ఉన్నారు. మా ప్రాంతంలో ఈ ఇబ్బందులు జరుగుతున్నాయి. కౌన్సిలింగ్‌కు తీసుకునే చర్యలు ఒకటి చెప్పాలి. మెకానిజం అనేదానిని ఎవాల్వ్ చేయాల్సిన అవసరముంది. రెగ్యులర్‌మెకానిజం ఫెయిలైంది. అదీ నేను చెప్పేది. మేమైనా, ఎవరైనా సరే అక్కడ సిస్టం చూడండి. ఒక స్పెషల్ కమిటీ వేసి ఈయొక్క సమస్య మీద మానిటర్ చేయండి దయచేసి. ముఖ్యమంత్రిగారి స్థాయిలో మీరు ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకుని మానవతా దృక్పథంతో చేయండి. వరదలు వస్తే కూడా సహాయం చేశాము. ఉండే పద్ధతిలో ఉండాలి కానీ మన హక్కులు కబళిస్తూ దోపిడీ చేస్తూ, ధ్వంసం చేస్తున్నటువంటి ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయనేది నా అభిప్రాయం. గౌరవసభ సభ్యులకు అగౌరవంగా ఉన్న మాటేమిటంటే, పెద్దల సభఅని అంటూనే, సెక్యూరిటీ కావాలంటే సభ్యులు కోరితేనే ఇస్తామని అంటున్నారు. హైలెవల్ కమిటీ ఏంటి అధ్యక్షా? మేం కూడా ప్రభుత్వంలో పది సంవత్సరాలున్నాము. ప్రభుత్వం సుప్రీం. ముఖ్యమంత్రి గారుంటారు. మీకు ఇష్టమైన వాళ్ళకి threat perception ఎక్కువగా చూపించవచ్చు. ఇష్టంలేని వాళ్ళకి వీళ్ళకి అవసరం లేదనవచ్చు. అవసరం లేని వాడికి ఎస్కార్టు కారు ఇవ్వవచ్చు. అది వేరే విషయం. నేను దాంట్లో డీటెయిల్‌గా కూడా పోను. ఏ అధికార యంత్రాంగం ఉన్నా ప్రభుత్వం యొక్క మైండ్‌సెట్‌ను బట్టి పనిచేస్తుంది. అదే విధంగా హైలెవల్ కమిటీ అంటే ముఖ్యమంత్రి, హోం మంత్రి కంటే హైలెవల్ కమిటీ కాదు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం. పెద్దల సభ సభ్యుల్లో ఇదొక అప్రెహెన్షన్ ఉందని లెటర్ రాయడం కూడా జరిగింది. ఆల్‌రెడీ ప్లేస్‌డ్ ఆన్ ది రికార్డు తప్పితే మాకేదో సెక్యూరిటీ కావాలని అడగడంలేదు. ఉన్న సెక్యూరిటీ విత్‌డ్రా చేసినా అభ్యంతరంలేదు. మేం ప్రజలనుంచి వచ్చినవాళ్ళం. మీకు ఏం గౌరవం ఉందో అని చెప్పడం తప్పితే మేమేదో అడుక్కోని తీసుకోవాల్సిన అవసరం అంతకంటే లేదు. ఈ ఇష్యూలో కమిటీ వేయండని మీద్వారా చెప్తున్నాను.

శ్రీ ఫారూఖ్ హుస్సేన్: (నామినేటెడ్) అధ్యక్షా, ప్రాబ్లమ్స్ ఎవరికైతే ఉన్నాయో వాళ్ళకి మేము సెక్యూరిటీ ఇస్తామని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. గౌరవ సభ్యులు డి.శ్రీనివాస్‌గారు ముఖ్యమంత్రిగారికి లెటర్ రాసారు. ఎం.ఎల్.ఏలకైతే ఇద్దరిద్దరు గన్‌మెన్‌లెట్లయితే ఇచ్చిన్రో ఎం.ఎల్.సిలకు కూడా ఇద్దరిద్దరు గన్‌మెన్‌లు ఇవ్వాలని చెప్పినా ఇప్పటివరకూ ఆ గన్‌మెన్‌లను ఇవ్వడం జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హోం మినిస్టర్‌గారికి, మాజీ మంత్రివర్యులైన నర్సింహారెడ్డిగారికి 1+1 గన్‌మెన్‌వారు ఎం.ఎల్.ఏగా లేకున్నా వారు మాజీ మంత్రి కాబట్టి వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇవ్వడం జరిగింది. టి.ఆర్.యస్, బిజెపి, మజ్లీస్, తెలుగుదేశం అని

చూడకుండా కూడా అందరికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యూరిటీ ఇవ్వడం జరిగింది. కానీ ఈరోజు హోం మినిస్టర్‌గారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు ఎల్.ఓ.పిగారు ఏదైతే లెటర్ రాసింన్రో దానిమీద స్పందించమని చెప్పి నేను కోరుతున్నాను. ఎం.ఎల్.ఏలకన్నా ఎం.ఎల్.సిలు ఎక్కువని ఇదే సభలో ముఖ్యమంత్రి గారు చెప్పింన్రూ.

శ్రీ ఈటల రాజేందర్ : గౌరవ సభ్యులు సుధాకర్‌రెడ్డిగారు లేవనెత్తిన అంశమేదైతే ఉందో నేను ఇప్పటికే చెప్పి ఉన్నాను. ఖచ్చితంగా మన పొరుగు రాష్ట్రాలతో మాట్లాడుకునే ప్రయత్నం చేస్తాం. రెండవది ఈ గడ్డమీద ఎవరు నేరం చేసినా కూడా చట్టం తన పరిధి తనకుంటది ఆ పని చేస్తది. వాళ్ళకి మినహాయింపు అన్నది లేదు. మూడో అంశమేమిటంటే ఇక్కడ కౌన్సిలింగ్ అనేది తప్పకుండా చెయ్యాలి. వాళ్ళ కులాల పరంగా, వాళ్ళ పెద్దల పరంగా, వాళ్ళ సంఘంలో ఉన్న వారి పరంగా తప్పకుండా చెయ్యాల్సి ఉంది. ఆ చర్యలు కూడా చేపడతాం. కేవలం పనిష్మెంట్ మాత్రమే కాదు వాళ్ళని సంస్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది. వాళ్ళకి ఆర్థిక పరమైన అంశాలు కావచ్చు. వాళ్ళ బ్యాక్‌వార్డ్‌నెస్ విషయంలో కావచ్చు చేస్తాం. ఇష్యూ సెక్యూరిటీకి సంబంధించిన విషయం. నిజానికి ఈ ప్రశ్నకు సంబంధంలేదు. అయినా మా ప్రభుత్వం ఎవరికీ వ్యతిరేకం కాదు. నేను అందుకే ముందే చెప్పాను. మీ గౌరవానికి, మీ రక్షణకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందనే విషయం మీకు చెప్తున్నాను. డి.శ్రీనివాస్‌గారి ఉత్తరం కావచ్చు, ఇతరత్రా కావచ్చు తప్పకుండా మా ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకెళ్తాం. ఖచ్చితంగా సమీక్షించుకుంటాం.

రెండవదేమిటంటే నాకు తెలిసి గౌరవ ఎం.ఎల్.సీలకు గతంలో కూడా 1+1 ఉందనుకుంటాను. మాకైతే అప్పుడు 1+1 ఇచ్చారు. ఆ విషయం మా డిప్యూటీ సి.ఎంగారు కూడా చెప్తున్నారు. గతంలో ఏముందో ఆ ప్రాక్టీసు నడుస్తుందని మేము అనుకుంటున్నాము.

(అంతరాయం)

ఎవరెవరైతే ఫారెస్టు ఏరియాలో ఉంటున్నారో, సమస్యాత్మక ప్రాంతంలో ఉంటున్నారో వాళ్ళకి తప్పకుండా ప్రభుత్వం ప్రొవైడ్ చేసే ప్రయత్నం చేస్తుంది. అందులో అనుమానంలేదు. అంతిమంగా గౌరవ సభ్యులు చెప్పినటువంటి అంశాన్ని మా ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకెళ్తాం.

మిస్టర్ చైర్మన్ : క్వశ్చన్ నెంబర్ 235. డిప్యూటీ సి.యం గారు శాసన సభలో ఉన్నారు కాబట్టి ఈ క్వశ్చన్‌ను వాయిదా వేయడం జరిగింది. ఇప్పుడు క్వశ్చన్ నెంబర్ 144.

## 11.30 ఉ. భూమి శాస్త్రీయ సర్వే

ప్రశ్న నెం. 144 (19) సర్వశ్రీ కర్నె ప్రభాకర్, ఎస్.రాములు నాయక్, ఎం.ఎల్.సి.లు; గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని భూముల విషయంలో ఒక శాస్త్రీయ సర్వేను నిర్వహించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయమై కేటాయించిన నిధుల వివరాలు ఏమిటి? సర్వే పూర్తి కావడానికి పట్టే సమయమెంత?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ అ) అవునండీ.

ఆ) సర్వే కోసం రూ.254 కోట్లను కేటాయించడమయింది. ఈ సర్వే 2017, మార్చినాటికి పూర్తవుతుంది.



శ్రీ కర్నె ప్రభాకర్ : (నామినేటెడ్) రెండవసారి జరుగుతున్న ఈ సభలో మొదటిసారి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు కె.సి.ఆర్‌గారి నాయకత్వంలో మీరు ఉద్యోగ సంఘ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మీ నాయకత్వంలో పనిచేసినటువంటి అదృష్టంగా ఇవాళ సభాధ్యక్షులుగా మీరుండి మీ ఆదేశం మేరకు నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు, అదే విధంగా ఈ సభకు నేను వచ్చే విధంగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారికి, నన్ను నియమించినటువంటి గవర్నరు పెద్దలు నరసింహన్‌గారికి అదే విధంగా నా నియామకానికి సహకరించినటువంటి మంత్రివర్గ సభ్యులకి ఈ సభలో నన్ను అభిమానిస్తూ, నన్ను ఆశీర్వదించే పెద్దలందరికీ కూడా నమస్కారం.

అధ్యక్షా, ఆసఫ్‌జాహీ నుండి మొదలుకొని నిజాం నవాబుల వరకు హైదరాబాద్ చుట్టూ లక్షలాది ఎకరాల ల్యాండ్ బ్యాంకు ఉండేది. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో. నిజానికి ఇంతకుముందు మంత్రిగారు చెప్పినట్లుగా 1930 సంవత్సరంలో జరిగినటువంటి సర్వేనే ఇంకా కొనసాగుతోందే తప్ప మధ్యలో ఎప్పుడూ కూడా సర్వే చేసినటువంటి సందర్భాలు లేవు. అస్తవ్యస్తంగా ఉంది. ఈ రాష్ట్రంలో సర్ఫేకాజు భూములు, దేవాలయాల భూములు, వక్ఫ్ భూములు, సికం భూములు, ప్రభుత్వ పార్కులు ఇవన్నీ కూడా ఇప్పటికే అన్యాక్రాంతమై పోయినాయి. దీనిని గత ప్రభుత్వాలు ఎన్నడూ పట్టించుకున్నటువంటి సందర్భాలు లేవు. గత ప్రభుత్వాలు కేటాయించినటువంటి సెజ్‌లు ఏవైతే ఉన్నయో పోలవల్లి సెజ్ కావచ్చు, ఫ్యాబ్‌సిటీలాంటి సెజ్ కావచ్చు ఏవైతే ఉన్నాయో ఇవన్నీ కేటాయించడం వరకే జరిగింది తప్ప అవి ఉపయోగంలో కూడా లేవు. వీటన్నిటిపైనా ఈ ప్రభుత్వం సర్వే చేయడానికి సిద్ధంగా ఉన్నాదా? దానికోసం ఏమైనా నిధులు కేటాయించడం జరిగిందా? ఎప్పటిలోగా సర్వే నిర్వహించాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది? హైదరాబాద్ చుట్టు ప్రక్కల చాలా లక్షల, కోట్ల భూములున్నాయి. ప్రభుత్వ పరంగానే కాకుండా ప్రైవేటు రైతుల భూములు కూడా అన్యాక్రాంతం అయ్యాయి. ఆ రైతులు అనేక సందర్భాల్లో ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగి, అనేక సందర్భాల్లో ఖ్షు ఖత్షు కార్యాలయాల్లో మా రికార్డులు ఏమున్నాయి, కాసరపహణిలో మా పేరు వస్తుంది కాని, మా భూములు లేవు సర్వే నిర్వహించండని చెబితే ఇప్పటివరకు సర్వే నిర్వహించని పరిస్థితి. కారణం ఏమంటే గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అప్పటి రియాల్టర్లకు, అనుకూలంగా అన్యాక్రాంతం చేసినటువంటి ఒక అపవాదు మాత్రం ఉంది.

రాజేంద్రనగర్, చేవెళ్ల డివిజన్‌లలో అనేక భూములు అన్యాక్రాంతం అయ్యాయని చాలా మంది రైతులు ప్రత్యక్షంగా మా దగ్గరకు రావడం జరిగింది. వారు చెప్పిన విషయం ఏమంటే, తహసిల్దారు దగ్గరకు వెళ్లి మా భూములపై సర్వే నిర్వహించండని అప్లికేషన్స్ పెట్టుకుంటే వారి రికార్డులు లేవని, తగులబడిపోయాయని, చినిగిపోయాయనే పద్ధతుల్లో సమాధానాన్ని లీటబ్బీగా ఇవ్వడం జరిగింది. దీనికోసం వెంటనే సర్వే నిర్వహించే పద్ధతిలో ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? తీసుకుంటే ఎప్పటిలోగా తీసుకుంటుందనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, గతంలో నిజామాబాద్ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే చేయడానికి నిర్ణయించారు. ఆ సర్వే రిపోర్టు ఏదైతే ఉన్నదో అది ఇదివరకే పూర్తి కావాల్సి ఉంది. ఆ సర్వే నివేదిక ఏమైనా వచ్చిందా? వస్తే, ఆ వివరాలు మాకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కె.నాగేశ్వర్ : అధ్యక్షా, ఒక మధ్య తరగతి పౌరుడు భూమి కొనుగోలు చేస్తే, ఐదేళ్లకో, పదేళ్లకో ఈ భూమి ఇప్పటికే పదిసార్లు వేరే వారికి అమ్మబడిందని అంటే, ఆ మధ్య తరగతి పౌరుడు ఏమి చేయాలి? నేను ఒక పౌరుణిగా వెళ్లి ఇదిగో ఈ భూమి నేను కొనవచ్చా? అంటే ప్రభుత్వం తరఫున అవును కొనవచ్చు అనేట్టు సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తుంది. మన దేశంలో ఇప్పటివరకు కూడా టైటిల్ రిజిస్ట్రేషన్ కాదు. సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ అవుతుంది. చాలామంది అనుకుంటారు, నేను సుధాకర్ రెడ్డి గారి దగ్గర భూమి కొనుగోలు చేస్తే, సుధాకర్ రెడ్డి గారి భూమి నాకు బదలాయించారు అనుకుంటారు. కానీ, కాదు. సుధాకర్ రెడ్డి గారు నాకు అమ్మారు అన్న దానినే రిజిష్టర్ చేస్తారు. ఒకవేళ అది సుధాకర్ రెడ్డి గారి భూమి కాదని తేలిపోతే అది నా భూమి కూడా కాదు. నాకు తెలిసినంత వరకు ఆస్ట్రేలియా వంటి దేశాల్లో రెవెన్యూ యాక్టులో ఈ ల్యాండ్ టైటిల్ రిజిస్ట్రేషనే చేసే అవకాశం ఉన్నది. ఇది గతంలో స్టాండింగ్ కమిటీలో మరియు రెవెన్యూ సమావేశాల్లో లేవనెత్తితే ఆరోజు ఉన్నటువంటి ముఖ్య కార్యదర్శులు అంగీకరించారు కూడాను. ఆ దిశగా తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడు వెళుతుంది? ఈరోజుల్లో ఇంత అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానం వచ్చిన తరువాత కూడా భూమి అక్కడే ఉంటుందా? ఎక్కడ ఉన్నదో తెలియదు. అలా కాకుండా ఇప్పటికైనా ఒక యాక్షన్ ప్లాన్‌తో ప్రతి భూమి యజమాని ఎవరు? ఆ భూమి ఎక్కడుంది? ఆ యజమాని కరెక్టా, లేదా? అని లెక్కలు చెప్పి ఒక భూమి కొనుగోలు చేసినప్పుడు ఆ భూమి యాజమాన్య హక్కులు బదలాయించేలా మీరు చేయగలరా? కేవలం కొనుగోలు మాత్రమే రిజిష్టరు చేస్తూ, రేపు భూమి యాజమాన్యంపైన ఎవరైనా పేచీ పెడితే, ఆ మధ్య తరగతి పౌరుడు ఇబ్బందుల్లో పడే పరిస్థితి లేకుండా ఎప్పుడు చేస్తారు? ఎప్పుడు ఒక యాక్షన్ ప్లాన్ పెట్టుకుంటారు.

శ్రీ కె.యాదవ రెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. కాబట్టి, దీనిపై కొంత సమయం తీసుకున్ననూ రెవెన్యూ మంత్రి గారు కొద్దిగా ఆలోచన చేయాలి. హైదరాబాద్ మరియు రంగారెడ్డి రెండు జిల్లాల్లోనే దాదాపు 13వేల ఎకరాలు ఒకటి, 46వేల ఎకరాలు ఇంకోటి అలా లెక్కతీస్తే దాదాపు 80వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని, వాటికి రికార్డులు లేవని ప్రత్యక్షంగా రెవెన్యూ శాఖా మాత్యులు ధర్మాన ప్రసాద రావు గారు ఉన్నప్పుడు ఒక ప్రశ్నకి జవాబు తెలియజేయడం జరిగింది.

రికార్డులు లేవన్న దానికి మేము ఒక హౌజ్ కమిటీ వేయమని ప్రభుత్వాన్ని కోరాము. కారణాలు ఏవైతేనేమి హౌజ్ కమిటీ రాలేకపోయింది. వాటి పట్ల చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం ఏమాత్రం ముందుకు రాలేదు. నిజాం కాలంలో ఒక సర్వే ప్రకారం 276 చెరువులు ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య 146 వచ్చిందనేది ప్రభుత్వం ఒప్పుకుంటుంది. ఇటువంటి అన్యాక్రాంతమైపోయిన వాటికి బాధ్యులు ఎవరు? ఇటు రెవెన్యూ శాఖ అధికారులు లేకుండా ఏ రియాల్టరు కూడా కుమ్మక్కై చేసుకునే ప్రయత్నం ఉండదు కాబట్టి, రెవెన్యూ శాఖ అధికారులు మరియు రియాల్టర్లు ఇద్దరు కలిసి దీన్ని వశపరచుకొని వారు హౌజింగ్ సొసైటీలు పెట్టుకొని ఈపాటికి చాలా చోట్ల ఫ్లాట్స్ కూడా అయిపోయాయి. అదే రకంగా వక్ఫ్ భూములు అయ్యాయి. అదే రకంగా ఈ ఫేక్ డ్యాకుమెంట్స్ సృష్టించి రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఎంత ఘోరంగా ఉందంటే, అవసరమైతే ఈ కౌన్సిల్‌ని రిజిస్ట్రేషన్ వేరే వ్యక్తికి చేయాలంటే వాడేమి ఆబ్జెక్షన్ చేయడు. నాదేముంది డబ్బు వస్తుంది కదా, ఏదైతేనేమి చార్మినార్ నైనా రిజిస్ట్రేషన్ చేస్తానంటాడు. కాబట్టి వీటికి పకడ్బంధీగా ఈ సర్వేల్లో కొన్ని నియమాలు తీసుకురావాలి. మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్, పూణే అధికారి ఒకరు స్వయంగా ఒక సాఫ్ట్‌వేరు అభివృద్ధి చేసి అక్కడ బయోమెట్రిక్ ఏదైతే వ్యక్తి భూమి ఆయన పేరు మీద ఉంటుందో ఆయన పింగర్ ప్రింటు పెడితే తప్ప, దాని వివరాలు లేకుండా ఉంటాయి. అటువంటి సర్వే కొరకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అటువంటిది ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? భూభారతి కమీషన్ గురించి చెప్పారు. ఇది చాలా రోజులు అయింది. దీనికి అవసరమైన నిధులు కూడా ఇచ్చారు. ఎందుకు అది ఆలస్యం అవుతోంది? దానిమీద కూడా ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాములు నాయక్ : (నామినేటెడ్) అధ్యక్షా, హైదరాబాద్ చుట్టు ప్రక్కల ఉన్నటువంటి రాజేంద్రనగర్, శేర్‌లింగం పల్లి, శంకర్ పల్లి కానీవ్వండి రామచంద్రపురం కానీవ్వండి. ఈ మండలాల్లో గిరిజనులకు 1975లోనే సెక్షన్ 38 సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఎస్సీలకు ఇనాం భూములని ప్రభుత్వం సర్టిఫికెట్లు ఇచ్చింది. కానీ ఇంతవరకు అది సర్వే లేదు. సర్టిఫికెట్స్ చేతిలో ఉన్నాయి, గానీ భూమి ఎక్కడుందో తెలియదు. ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి గారు భూములు విషయాన్ని సర్వే చేపిస్తామని చెప్పడం జరిగింది. ఏదైతే సెక్షన్ 38 సర్టిఫికెట్ ఉన్నదని సంతోషపడడమే తప్ప, ఆ భూమి ఎక్కడుంది, దానిని ఏవిధంగా సాగు చేసుకోవాలనేది లేదు. సమఖ్య రాష్ట్రంలో ఏదైతే దళిత, గిరిజనుల భూములను ఎవరైతే బిల్డర్లు, పెట్టుబడిదారులు ఉన్నారో వారు మొత్తం అన్యాక్రాంతం చేసేసి వారు దానిపైనా పూర్తిగా సంతోషిస్తున్నారు. అటువంటి సెక్షన్ 38 పట్టా గానీ, లావణి పట్టా ఇచ్చిన దానిపైన ఒక కమిటీ వేసి ఎన్ని రోజుల్లో సర్వే చేస్తారు? అనేది ఆలోచించాల్సిందిగా మీద్వారా మంత్రి వర్యులను కోరడమైనది.

శ్రీ టి. భాను ప్రసాద రావు : అధ్యక్షా, ఈ భూ సర్వేకు సంబంధించినటువంటి విషయంలో మిత్రులు శ్రీ కె. యాదవ రెడ్డి గారు చెప్పినట్లు మేము అడిగినటువంటి ప్రశ్నకు సమాధానం చెబుతూ, అప్పుడు ఉన్నటువంటి రెవెన్యూ మంత్రి వర్యులు మాట్లాడడం జరిగింది. హైదరాబాదు రంగారెడ్డి జిల్లాలలో ఉన్న ప్రభుత్వ భూములెన్ని? 1956లో రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటివరకూ ఎన్ని ప్రభుత్వ భూములు వినియోగించబడ్డాయి? బడుగు బలహీన వర్గాలకు ఇచ్చినవి కానీ, కార్యాలయాల కొరకు ఇతర సౌకర్యాల కొరకు కానీ, పరిశ్రమల కొరకు కేటాయించిన భూములు వంటి వాటికి సంబంధించి భూములెన్ని? మిగిలిన ప్రభుత్వ భూములెన్ని అని అడిగినప్పుడు వాటి గురించి అప్పటి రెవెన్యూ మంత్రివర్యులు చెబుతూ 86వేల ఎకరాల భూమిని ఇంతవరకూ ఐడెంటిఫై చేయలేదు అని స్పష్టంగా చెప్పారు. 86వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఏమయిందో మా దగ్గర రికార్డులు లేవు అనే విషయం ఆరోజున మంత్రిగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈనాడు చాలా ప్రాంతాలలోని మండల కార్యాలయాలలో ఆ మండల పరిధిలోకి వచ్చే గ్రామాలకు సంబంధించిన మ్యాప్‌లు ఏవీ కూడా అందుబాటులో లేవని చెబుతున్నారు. ఒకవేళ ఆ విధంగా అందుబాటులో లేని ప్రాంతాలలో గతంలో అసలు ఎందుకు ఫైల్స్ మిస్ అయ్యాయి, ఏ రకంగా డాక్యుమెంట్లు అందుబాటులో లేవనే విషయాలను పరిశీలించి డాటా డిగ్గింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఎక్కడెక్కడ డాటా అవైలెబుల్‌గా ఉందో వాటిని సేకరించి ఆయా కేంద్రాలలో ఉంచి, సంబంధిత అధికారులను బాధ్యులుగా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇంతకుముందు సభ్యులు శ్రీ రాములు నాయక్ గారు చెప్పినట్లుగా ఎక్కడెక్కడైతే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయో వాటి మీద అధ్యయనం చేయడానికి ఉభయ సభలకు సంబంధించిన సభ్యులతో ఒక కమిటీని వేయడం గానీ లేదా ఒక సభా సంఘాన్ని వేయడం గానీ చేసి వీటిని వెలికితీసుకురావలసిన అవసరమున్నది. ఆ దిశగా ప్రభుత్వమేమైనా చర్యలు తీసుకుంటుందా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ మహమూద్ అలీ : భూమి విషయం అంటే, చాలా లిటిగేషన్స్ ఉంటాయి. నిజామాబాద్‌లో భూభారతి సర్వే చేశారు

అందులో 1 శాతం భూమి లిటిగేషన్‌లో ఉందని తేలింది. చాలా సర్వే చేయాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు రెవెన్యూ రికార్డులు గోల్‌మాల్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు భూములు సర్వే చేయమని చెప్పారు, కొంతవరకు సర్వే చేస్తే చాలా వరకు మిస్ అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఎస్సీ/ఎస్టీలకు పట్టాలు ఇచ్చారు భూమి ఇవ్వలేదు. కొన్ని ప్రాంతాల్లో భూములిచ్చారు, పట్టాలు ఇవ్వలేదు. గౌరవ సభ్యుల సలహాలను పరిగణలోకి తీసుకొని భవిష్యత్తులో భూముల విషయాల్లో లిటిగేషన్ లేకుండా ఉండడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ కె.యాదవరెడ్డి (మైకు లేకుండా) : హౌజ్ కమిటీ ఏమైనా వేస్తారా? తెలియజేయండి.

శ్రీ మహ్మద్ మహమూద్ అలీ : వచ్చే మాసంలో సర్వే కమిటి వేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. భూముల సైంటిఫిక్ సర్వే ఎలా చేయాలి? హౌజ్ కమిటీ విషయమై క్యాబినెట్‌లో నిర్ణయించేందుకు ఆలోచిస్తాం.

ప్రశ్న నెం.31(20) శ్రీ కె.ఆర్. ఆమోస్, ఎం.ఎల్.సి., గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ) అధిక విస్తీర్ణంలో దేవాలయ భూములు చట్టవిరుద్ధ ఆక్రమణలో వున్న విషయం వాస్తవమేనా ,

ఆ) జిల్లావారీగా దేవాలయ భూముల మొత్తం విస్తీర్ణం వివరాలు మరియు వాటి ఆక్రమణల వివరాలేమిటి,

ఇ) ఈ భూముల నుండి ఆదాయాన్ని పెంచడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవ నీయులైన ముఖ్యమంత్రిగారి తరుపున రెవెన్యూ శాఖా మాత్యులు : శ్రీ ఈటల రాజేందర్ గారు.

అ) లేదండీ.

ఆ) అనుబంధాన్ని జతచేయడమయింది.

ఇ) నియమాల ప్రకారం ఎప్పటికప్పుడు భూములను బహిరంగ వేలం ద్వారా కౌలుకివ్వడం, సంప్రదింపుల ద్వారా నవీకరించడం జరుగుతుంది.

శ్రీ కె.ఆర్.ఆమోస్ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, అన్యాక్రాంతం దేవాలయ భూములు 14,530 ఎకరాలున్నాయని వివరణ ఇచ్చారు. ఈ వివరణ ప్రకారం 14,530 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయంటే వీటిని ఎప్పటిలోగా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. మొత్తం భూమిలో 83,622 ఎకరాలు అన్యాక్రాంతంగా ఉన్నాయని చెప్పారు. వీటిని కౌలుకి ఇవ్వడానికి నియమం ప్రకారం వేలం ధర ఇస్తామని చెప్పారు. ఇంత భూమి వృధాగా ఉంది కాబట్టి, ఎంత త్వరగా దానిని వేలం ద్వారా వేరే వారికి ఇవ్వగలరు? దానివల్ల కొందరికి లాభం అవుతుంది. కాబట్టి దానికి కూడా మంత్రిగారు వివరణ ఇస్తే బాగుంటుంది. దేవాదాయ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ఉన్నప్పుడు కామన్ గుడ్ ఫండ్ అనేది ఉండేది. దానికి తిరుమల నుండి చాలా వరకు నిధులు వస్తుండేవి. వాటితో తెలంగాణాలో గానీ ఆంధ్రప్రదేశ్‌లో గానీ దేవాలయాలు అభివృద్ధి చేసేందుకు వీలుండేది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో తిరుమల నుండి తెలంగాణ రాష్ట్రానికి కామన్ గుడ్ ఫండ్ రావడానికి వీలు లేదు కాబట్టి తెలంగాణ ప్రభుత్వం కామన్ గుడ్ ఫండ్ క్రియేట్ చేసి దేవాలయాలు మరమ్మత్తులు చేయడానికైనా, అభివృద్ధి చేయడానికైనా సువుఖంగా ఉందా? అనేది తెలియజేయాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, ప్రశ్న అడిగిన దానిలో నా పేరు లేదు గానీ, కరీంనగర్ జిల్లాకు సంబంధించి ధర్మపురి దేవాలయం భూముల్లో వక్ఫ్, దేవాదాయ శాఖది మరియు కొందరి వ్యక్తులది కలపి ఒకటే ప్రాంతంలో దాదాపు వెయ్యి ఎకరాల భూములను రిజిస్ట్రేషన్, పట్టామార్పిడి చేసుకున్నారు. దానికి సంబంధించిన వివరాలు గౌరవ మంత్రి గారికి టీ విరామ సమయంలో సమర్పిస్తాను. ఎందుకంటే, ఈ ప్రశ్న ఇప్పుడు వస్తుందనేది నేను ఊహించలేదు. వెయ్యి ఎకరాలు గోల్‌మాల్ అయ్యాయి. ఇది అందరికీ తెలిసిన విషయమే అనుకుంటున్నాను. మంత్రిగారు దీనిమీద చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, భద్రాచలం దేవస్థానానికి సంబంధించిన అంబా సత్రం భూములు, కొత్తగూడెం మండలంలోని సీతారాంపురం, తారుకొండ రామారం ప్రాంతాల్లో ఉన్నాయి. ఆ భూములు సేద్యంలో ఉన్నాయి. దానివల్ల దేవాలయానికి ఏరకంగా ఆదాయం వస్తుంది. ఇప్పుడు ఆ భూముల్ని కౌలుకు ఇచ్చారా? ఏదైనా సరే అధీకృతంగా చేశారా? చేస్తే ఏరకంగా అవి రైతుల చేతుల్లో ఉన్నాయి? ప్రభుత్వ పరంగా ఎకునాలెడ్జ్ చేస్తున్నారా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు అనుబంధాన్ని జతచేయడమైనదని ఇచ్చారు. దీనిలో చూస్తే రికార్డు పరంగానే ఆక్రమణల క్రింద ఉన్న ఎకరాలు, గుంటలు కూడా ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో

దేవాలయాల భూములు అక్రమంగా దౌర్జన్యం చేసి ఆక్రమించుకున్నవి చాలా ఉన్నాయి? ఏదైతే ఆదాయం వస్తే, ఆ ఆదాయం ద్వారా దేవాలయాలకు సేవ చేసే సౌకర్యం లేకుండా పోతుంది. చాలా దేవాలయాలు మూతపడిపోతున్నాయి. కాబట్టి ఆదాయం వచ్చేటువంటి వాటిని అక్రమంగా ఆక్రమించుకొన్నవి ఏవైతే ఉన్నాయో వాటిమీద తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే అన్యాక్రాంతం అయినటువంటి భూములను కబ్జాదారులనుండి తీసుకొని వాటిని వేలం మీద గాని ప్రస్తుతం ఉన్నటువంటి ధరలో గాని కౌలుకు ఇవ్వాలని కోరుతున్నాను.

11.50 ఉ. శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, ఈ దేవాదాయ భూములను ఒక స్పెసిఫిక్ పర్పస్ కొరకు అలాట్ చేయడం జరిగింది. కానీ, ఈ రోజు చూస్తే, ఆ భూములన్నీ అన్యాక్రాంతమైనట్లుగా మనం చూస్తున్నాము. ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాలో జోగులాంబ గుడి ఉన్నది. ఆ దేవాలయానికి చాలా భూములున్నాయి. నిత్యాన్నదానం కొరకు ఆయా భూములను ఇవ్వడం జరిగింది. కానీ, అక్కడ నిత్యాన్నదానం సరిగా జరగడం లేదు. ప్రభుత్వం పూర్తిగా దానిని స్వాధీనం చేసుకుని ఏ ఉద్దేశ్యం కొరకు ఈ భూములను కేటాయించారో, ఆ పర్పస్‌ను సాధించాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ పూల రవీందర్ : (వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) దేవాలయాలలో దేవునికి సమర్పించిన భూములను ఎవరికి అవకాశం దొరికిన మేరకు వారు ఆక్రమించుకుంటున్నారు. కాకతీయుల కాలంనాడు కట్టినటువంటి దేవాలయాలను ఉదాహరణగా తీసుకుంటే – వరంగల్ జిల్లాలో రామప్ప దేవాలయం గానీ, వేయిస్తంభాల గుడి గానీ చాలా పురాతనమైనవి, ప్రశస్తి కలిగినవి. కానీ, ఇప్పటివరకూ చూస్తే, గత ప్రభుత్వాలు ఏనాడూ అభివృద్ధి చేయాలనే ఆలోచన చేయలేదు. మన ప్రభుత్వంలోనైనా అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను. నల్గొండ జిల్లా ఆలేరు మండలం, కొలనుపాకలో ప్రాచీనకాలానికి చెందిన శివాలయం ఉన్నది. కానీ, అక్కడ కార్యక్రమాలన్నీ కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చిన పూజారులు నిర్వహిస్తుంటారు. వందల ఎకరాల భూమి కర్ణాటక రాష్ట్రంలో ఉన్నది. దానికి సంబంధించిన అసలు ఎన్ని ఎకరాల భూమి ఉన్నది, దాని నుండి ఎంత ఆదాయం వస్తున్నదనే సమాచారం తెప్పించాలని ఆ దేవాలయం శిథిలావస్థలో ఉన్నది కాబట్టి దానిని అభివృద్ధి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, సభ్యులు చెప్పినదాంట్లో వాస్తవమున్నది. గతంలో ధూప, దీప, నైవేద్యాల కోసం ధార్మిక సంస్థలను గొప్పగా నడపాలని కొంతమంది దాతలు ఇచ్చిన భూములు మరియు ప్రభుత్వ పరమైన భూములు దేవాలయాలకు ఉండేవి. కానీ, కాలక్రమంలో ఆ ఆలోచన, ఆశయం జావకారిపోయాయి. 23,622.16 ఎకరాలు మొత్తం దేవాలయ భూములుంటే ఈనాడు 14,530.22 ఎకరాలు కబ్జాకు గురైనట్లుగా ప్రభుత్వ రికార్డులలో ఉన్నది. అందులో కూడా 30 వేల ఎకరాల భూములు ఆయా దేవాలయాల పరిధిలో ఉండి వాళ్ల ఇష్టానుసారం కొనసాగుతున్నాయి. కేవలం చట్ట ప్రకారంగా సెక్షన్ 80 నుండి మొదలు పెట్టి 89 వరకూ ఒక్కొక్క సెక్షన్ ఒక్కొక్కదానిని నిర్దేశిస్తున్నది. వాటి ప్రకారంగా బహిరంగ వేలం ద్వారా మాత్రమే లీజుకు ఇచ్చే అవకాశం ఉన్నది. ఆ లీజు కూడా ప్రభుత్వ లెక్కల ప్రకారంగా దాదాపు 40వేల ఎకరాలు ఉంటే, వచ్చే లీజు ఫండ్ సంవత్సరానికి కేవలం రూ.80లక్షలు మాత్రమే. అంటే చాలా నామినల్ ఇది. మామూలుగా గ్రామాలలో ఒక ఎకరాన్ని లీజుకి ఇస్తే, మెట్టభూమి అయితే రూ.10,000లు, నీరున్న పొలమైతే రూ.15,000నుండి 20,000లు లీజుకి ఇచ్చే అవకాశం ఉన్నది. బహిరంగవేలం ద్వారా పారదర్శకంగా లీజుకు ఇచ్చిన భూమి కూడా ఉల్లంఘనకు గురైన మాట వాస్తవం. ఇవాళ వీటి మీద అనేక సందర్భాలలో కోర్టులకు వెళ్లడం జరిగింది. కొన్ని అంశాలపై తీర్పులు కూడా వచ్చాయి. తీర్పులు మనకు అనుకూలంగా వచ్చిన తక్షణమే మళ్లీ వాటిని హాండోవర్ చేసుకుని బహిరంగవేలం ద్వారా ఇవ్వవలసి ఉంది. కొన్ని చోట్ల కోర్టు తీర్పు అనుకూలంగా ఇచ్చినప్పటికీ కూడా ఆక్రమించుకున్నారు. ఎక్కడెక్కడ కోర్టులలో పెండింగ్ ఉండి, తీర్పు రాకపోతే ఆ విషయాలలో కూడా ఆ భూములను ఆక్రమించుకున్న వారు ప్రభుత్వం వారికి డబ్బులు జమ చేయాలి. కానీ, అది కూడా జరగడం లేదు. దీని మీద "టగిడి" గారి కమిటీ వేయడం జరిగింది. గతంలో శ్రీ రఘోత్తమరావుగారు సిసిఎల్ఏ గా ఉన్నప్పుడు కూడా కమిటీ వేయడం జరిగింది. సింగిల్ జడ్జి వెంకట రామరెడ్డి గారి ఆధ్వర్యంలో కూడా కమిటీ వేయడం జరిగింది. పెద్ద ఎత్తున తీర్పులు కూడా ఉన్నాయి. ప్రస్తుతం అవి చదవడానికి వీలు లేకపోయినా చాలా రికమండేషన్లు చేశారని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ "టగిడి" గారి రికమండేషన్ల విషయమై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుంది. రఘోత్తమరావు గారు ఇచ్చిన నివేదిక, వెంకటరామిరెడ్డి గారు ఇచ్చిన రికమండేషన్లు కూడా ప్రభుత్వం తీసుకుని తగిన చర్యలు తీసుకుంటాము. ఎక్కడెక్కడైతే దుర్మార్గంగా ఆక్రమించుకున్నారో వాటిని ఉపేక్షించే ప్రశ్న లేదు. గురుకుల ట్రస్ట్ భూముల విషయంలో కూడా గొప్ప ఆశయంతో ఇచ్చిన భూములను కూడా వ్యాపారమయం చేసుకుని సమాజం ఏవగించుకునే స్థాయికి చేరుకోవడం మనం చూశాము. కాబట్టి, ప్రభుత్వానికి సర్వాధికారాలు

ఉంటాయి, అవి గురుకుల ట్రస్ట్ భూములు కావచ్చు, దేవాలయ భూములు కావచ్చు, లేదా వివిధ ధార్మిక సంస్థలు కావచ్చు ఏవైనా సరే పర్పస్‌కు విరుద్ధంగా పోతున్నప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం వెనకాడదని చెప్పి సభ్యులకు హామీ ఇస్తున్నాను. వీటిని పూర్తిగా సంరక్షించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే రెండు, మూడు సార్లు సమావేశాలు ఏర్పాటు చేసి, ఈ సమస్యను ఒక కొలిక్కి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం త్వరితగతిలోనే ఈ సమస్య మీద అందరి సభ్యుల అభిప్రాయాన్ని తీసుకుని శాస్త్రీయంగా, ప్రభుత్వానికి నష్టం జరగని పద్ధతిలో తగిన చర్యలు చేపడతామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఆర్. ఆమోస్ః కామన్ గుడ్ ఫండ్ (సిజిఎఫ్) గురించి మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, పెద్దలు శ్రీ కె.ఆర్.ఆమోస్‌గారు చెప్పినట్లుగా, గతంలో రూ.3లక్షలు మాత్రమే చిన్న చిన్న గుళ్లకు ఇచ్చేవారు. దేవాలయాలను పునరుద్ధరణ చేయడానికి, కొత్తగా కట్టడానికి నిధులు ఇచ్చేవారు. అప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కొంత ఆదాయం ఉన్నమాట వాస్తవం. తెలంగాణాలో అంత గొప్పగా ఆదాయం లేదు. ఎందుకంటే మన దేవాలయాలు కూడా సమైక్య రాష్ట్రంలో కొంత నిరాదరణకు గురైన మాట వాస్తవం. హైదరాబాదు పక్కనే ఉన్న యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనారసింహస్వామి వారి దేవస్థానం ఎంత ప్రాచుర్యమైనదో అందరికీ తెలిసినప్పటికీ ఆంధ్రా పాలకుల ఏలుబడిలో నిర్లక్ష్యానికి గురైనది. వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న వంటి దేవాలయాలు నిర్లక్ష్యానికి గురైనాయి. భద్రాచలం శ్రీ సీతారాముల వారి దేవస్థానం గురించి కొంచెం పట్టించుకున్నప్పటికీ, ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉన్నది. ప్రభుత్వం మన తెలంగాణా ప్రాంత గుళ్లని గొప్పగా అభివృద్ధి చేయాలని కొండగట్టు అంజన్న, వేములవాడ రాజన్న గుళ్లను అభివృద్ధి చేయాలని నిధులు కేటాయించింది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడగానే, మొన్ననే రూ.100కోట్లు మొట్టమొదటిసారిగా కేటాయించడమైనది. సిజిఎస్ కింద ఇచ్చే మూడు లక్షలు కూడా సరిపోదు. దానిని కూడా రూ.5 లక్షలకు పైబడి ఉంటేనే బాగుంటుంది కాబట్టి, అవసరమైతే ప్రభుత్వ నిధులు కొన్ని నిధులు కేటాయించుకుంటే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతాలలోని ఎమ్ఎల్ఏలు, ఎమ్ఎల్సీలు ఒక ఎల్లమ్మ గుడి, పెద్దమ్మ గుడి అభివృద్ధి చేసుకుంటామనే డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ ఖజానానుండి డబ్బులు కేటాయించుకునేవాటి విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. గతంలో నిధులు కేటాయించినవి గానీ, కొత్తగా ఇచ్చే వాటికి గానీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను అధ్యక్షా.

## ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ వద్ద పర్యాటక అభివృద్ధి

ప్రశ్న నెం. 235(18) సర్వ శ్రీ సబావత్ రాములు నాయక్, పాతూరి సుధాకర్ రెడ్డి, కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.లు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) కీర్తిగాంచిన గిరిజన నాయకుడు కొమరం భీం పేరిట ఆదిలాబాదు జిల్లాలో కొమరం భీం స్మారక పార్కును నిర్మించాలని ప్రతిపాదించడమయిందా ః

(ఆ) గిరిజన నాయకుని జన్మస్థలమైన జోడేఘాట్‌వద్ద పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదించడమయిందా ః

(ఇ) అయితే ఆ వివరాలు ఏమిటి?

(గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరుపున ఆర్థిక శాఖామంత్రిగారు శ్రీ ఈటల రాజేందర్ గారు) (అ) అవునండీ.

(ఆ) అవునండీ. జోడేఘాట్ అనేది ఆయన జన్మస్థలం కాదండీ. అమరత్వం పొందిన స్థలం.

(ఇ) 201415 సంవత్సరంలో గిరిజన ఉప ప్రణాళిక నిధుల క్రింద రూ. 25.00 కోట్ల అంచనా వ్యయంతో 81 ఎకరాల 34 గుంటల విస్తీరణంలో గిరిజన సాంస్కృతిక కేంద్రం, పర్యాటక కేంద్రంగా ఆదిలాబాదు జిల్లాలోని కెరమెరి మండలంలోని జోడేఘాట్ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి, గిరిజన మ్యూజియం, కొమరం భీం స్మారక చిహ్నాన్ని నిర్మించడం కోసం 9102014 తేదీ గల గిరిజన సంక్షేమ (విద్యా) శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం.87లో ఉత్తరువులను జారీ చేయడమయింది.

## 6-11-2014 తేదీగల ఆదిలాబాదు జిల్లా కలెక్టరు గారి నివేదిక ప్రకారం ప్రణాళికాబద్ధమైన కార్యకలాపాలు ః

1. కీర్తిశేషులు కొమరం భీం గారి ప్రస్తుత సమాధి వద్ద బహిరంగయాపి థియేటర్‌తో కొమరం భీం స్మారక చిహ్నం. కొమరం భీం గారి జీవిత చరిత్రపై ఓపెన్ యాంపిథియేటర్‌లో సౌండ్,లైట్ల ప్రదర్శనను కూడా ఉద్దేశించడమవుతుంది.

2. గోండు గిరిజన మ్యూజియం, ప్రదర్శన గ్యాలరీ నిర్మాణం.

3. ఇందిరా ఆవాస్ యోజన (ఐఎవై) తో జోడేఘాట్ గ్రామాన్ని ఒక "నమూనా గిరిజన గ్రామం" గా అభివృద్ధి చేయడమవుతుంది. అర్హులైన లబ్దిదారులందరికి గృహ నిర్మాణం, అంతర్గత మురుగు కాలువలతో సిమెంటు కాంక్రీటు రోడ్లు, సౌరవిద్యుత్‌తో వీధి దీపాలు, 24 గంటలు పైపుల ద్వారా నీటి సరఫరాతో గ్రామంలోని గృహాలన్నింటికీ 3 ఫేజ్‌ల విద్యుదీకరణ.

4. గిరిజన కళలు, సంగీతం, సాహిత్యం, వాస్తు శాస్త్రాన్ని ప్రతిబింబించేలా ఒక గిరిజన సాంస్కృతిక కేంద్రంగా జోడేఘాట్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమవుతుంది.

5. దేశీయ వృక్ష జాతులతో బొటానికల్ గార్డెన్ అభివృద్ధి.

6. పర్యాటకుల వసతి కోసం 3 స్టార్ సౌకర్యాలతో దాదాపు 30 హిల్ టాప్ కాటేజీలు.

7. రెస్టారెంట్లు, భోజన సౌకర్యాలతో షాపింగ్ కాంప్లెక్స్.

8. పిల్లల థీమ్ పార్కు.

9. సూర్యోదయం, సూర్యాస్తమయ దృశ్యాలను చూసే ప్రాంతం.

10. ట్రెక్కింగ్ రూట్.

11. రాప్లింగ్, బంగి జంపింగ్ మున్నగునటువంటి సాహస క్రీడలను చేపట్టడమవుతుంది.

12. పార్కు ప్రవేశ ద్వారం నుండి హిల్ టాప్ పై ఉన్న కాటేజీల వరకు రోప్ వే.

13. ప్రస్తుతమున్న నీటివనరుల పై చెక్ డ్యాంను అభివృద్ధి చేయడం ద్వారా జల క్రీడల సాధ్యాసాధ్యతలను అన్వేషించ డమవుతున్నది.

14. కీర్తి శేషులైన కొమరం భీం గారి జ్ఞాపకార్థం కమాన్లు, రాతి దర్వాజాలు.

15. బెల్లంపల్లిలోని డిఎఫ్ఓ క్యాప్టీవ్ జూ అభివృద్ధి, వన్యప్రాణుల సఫారీని చేపడుతారు.

శ్రీ సబావట్ రాములు నాయక్ : అధ్యక్షా, జల్, జంగల్, జమిన్ గురించి పోరాడిన కొమరం భీం గురించి ఈ యెక్క సభలో, ఈ ప్రశ్న గురించి మాట్లాడుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. భుక్తి కోసం, విముక్తి కోసం ఆదివాసీల సంక్షేమం కోసం కృషిచేసిన మహనీయుడు. అక్కడకు అంతకుముందు ఏ ప్రభుత్వాలు పోని పరిస్థితి. కానీ తేదీ 8-10-2014న మన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు నా గుండెల్లో కొమరం భీం కొలువై ఉన్నాడు, ఆయన స్ఫూర్తితో తెలంగాణా సాధించాము అని అన్నారు. భుక్తి కోసం, విముక్తి కోసం ఆదివాసీల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రాంతీయుడి కోసం స్మారక స్థూపం జోడేఘాట్‌లో మంత్రివర్యులు చెప్పినట్లు రూ. 25కోట్లతో తలపెట్టిన కార్యక్రమానికి గాను ముఖ్యమంత్రిగారికి నా తరుపున, ఆదివాసీల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆదిలాబాదులో ఏర్పడే కొత్త జిల్లాకు కొమరం భీం పేరు పెడతామని గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. అదే విధంగా కొమరం భీం వారసులకు రూ 10 లక్షల చొప్పున ఇస్తామని, అదేవిధంగా వారి కుటుంబంలో ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని కూడా హామీ ఇచ్చారు. సమైక్య రాష్ట్రంలో అంతటి గొప్ప మహనీయుడిని నిర్లక్ష్యం చేయడం జరిగింది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కొమరం భీం గారికి ప్రాధాన్యం కల్పించినందుకు గిరిజనుల తరుపున ముఖ్య మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మా ప్రభుత్వానికి అన్నీ మేమే చెప్పుకుంటాము,

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవసభ్యులు ఒక్క నిమిషం ఆగే సరికి మాట్లాడడం అయిపోయిందనుకుని, మాట్లాడారు. అప్పుడప్పుడు అటువంటి పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. కానీ గౌరవ సభ్యులు మా ప్రభుత్వానికి మేము చెప్పుకుంటాము అనడం సరైనది కాదు. That's not decent.

శ్రీ సబావట్ రాములు నాయక్ : ఆదిలాబాదు జిల్లా తెలంగాణా కాశ్మీరు జిల్లా అని చాలా సార్లు చెప్పడం జరిగింది అధ్యక్షా. అదే విధంగా రూ. 25కోట్ల రూపాయలతో ఉద్యానవనాన్ని ఎప్పటిలోగా అభివృద్ధి చేస్తారు? దేశ విదేశాల నుండి, ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు రావడానికి అవకాశం ఉంది. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 81 ఎకరాలు కేటాయించి, నాయకుడిని గుర్తించినందుకు మరొక సారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ : గౌరవ సభ్యులు మాట్లాడుతూ చెప్పినట్లుగా కె.సి.ఆర్ గారు ఆదిలాబాదు జిల్లాలో పర్యటించినప్పుడు కొమరం భీం మంచి నాయకుడని చెప్పడం జరిగింది. దానికి మేము కూడా ఒప్పుకుంటున్నాము. కానీ ఆదిలాబాదు జిల్లాకు కొమరం భీం పేరు పెడతామన్న దానికి మేము అభ్యంతరం చెబుతున్నాము. ఆదిల్ షా వలి పేరు మీద ఆదిలాబాద్ జిల్లా పేరు పెట్టడం జరిగింది. కొత్త జిల్లా ఏర్పాటు చేసుకుని దానికి పెట్టుకుంటే మాకు ఏ అభ్యంతరం లేదు కానీ, ఆదిలాబాదు జిల్లా లేకపోతే మహబూబ్‌నగర్ జిల్లాకు పాలమూరు జిల్లా, ఇంకొక జిల్లా అని పేరు చెబితే అభ్యంతరం

చెబుతాము. కాబట్టి, కొత్తగా కొమరంభీం జిల్లా అని పెట్టుకున్నా లేక ఏదైనా ప్రాజెక్టు పేరు పెట్టుకున్నా మేమంతా సహకరిస్తాము.

శ్రీ ఎం. రంగారెడ్డి : గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదిలాబాదు జిల్లాలోని జోడేఘాట్‌ను సందర్శించినప్పుడు వారు ఆదిలాబాదు జిల్లా పేరు అలాగే ఉంటుంది, దానిని రెండుగా విభజించి కొత్త జిల్లాకి కొమరం భీం పేరు పెట్టడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఆ రకంగా చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ బోడకుంటి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, కొమరం భీం గారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి 10వ తేదీనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ ప్రదేశానికి వెళ్లి సమైక్య రాష్ట్రంలో ఏ ప్రభుత్వం తీసుకోని విధంగా మంచి నిర్ణయం తీసుకున్నారు. ఆ విషయాలను ఆయన బహిరంగ సభలో చెప్పడం జరిగింది. ఆదిలాబాదు జిల్లాలకు కాదు, కొత్తగా ఏర్పడే జిల్లాకు కొమరం భీం జిల్లా అని పేరు పెట్టడం జరుగుతుంది అని ప్రకటించారు. అంతటి మహనీయుడు, ఆదివాసీల కొరకు కొట్లాడిన నాయకుడు అతనికి ఈ తెలంగాణా ప్రభుత్వంలో ఈ రకమైన ప్రశంసలు పొందడం గర్వకారణం. వరంగల్ లో కూడ సెప్టెంబరు 9వ తేదీ నాడు మూడువందల గజాల స్థలం ఇస్తే, ఎమ్ఎల్సి సిడిఎఫ్ నిధులు, ఎంపిల సిడిఎఫ్ నిధులతో బిల్డింగ్ కట్టిస్తామంటే కనీసం ఆ స్థలం ఇవ్వలేదు. అటువంటిది స్వయంగా ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి మూడున్నర ఎకరాల స్థలంలో ఒకస్మృతి వనం, కళావనం నిర్మించడానికి ఫండ్స్ కూడా కేటాయించడం జరిగింది. ల్యాండ్ అలాట్ చేయడం జరిగింది. బడ్జెట్‌లో పెట్టారు. తెలంగాణా ఏర్పడ్డ తరువాత ఏ విధంగా ఈ మహనీయులను కొనియాడుతున్నారో అనడానికి ఇది నిదర్శనమని తెలియచేస్తూ, ఇటువంటి చర్యలు తీసుకున్న తెలంగాణా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసిఆర్ గారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

12.10 ప.ం. శ్రీ పాతూరి సుధాకర రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చాలా సవివరంగా సమాధానం ఇచ్చినందుకు చాలా సంతోషం. ఎందుకంటే, జల్ - జంగల్ - జమీన్ అనే ఉద్దేశ్యంతో ఆరోజు - కొమరం భీంగారు - పోరాటం చేయడం జరిగింది. పోరాట యోధుడైన - కొమరం భీంగారు - చేసిన కార్యక్రమాలకు అనుగుణ్యంగా మనం ఏ ఏ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనేది, జోడేఘాట్‌లో సవివరంగా వివరించారు. అసలు ఆదివాసులు ఆ రోజు నుండి ఈరోజు వరకు కూడా విద్యా విషయంగా వెనుకబడి ఉండడం వల్లనే వారు పైకి రాలేకపోయారు. కాని, ఇవ్వడం ఇన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికి కూడా వారికి ఒక మంచి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్న మాట మాత్రం దీనిలో లేదు. కాబట్టి మేము కోరేది ఏమిటంటే. కొమరం భీంగారి ఆశయాలు సఫలీకృతం కావాలంటే, వారి ఆశయాలకు అనుగుణంగా జమీన్ కాని, జంగిల్ కాని సురక్షితంగా ఉండాలంటే తప్పనిసరిగా వారు విద్యావంతులు కావాలి. వారు విద్యావంతులు కావడానికి అవసరమైనది విద్యాక్షేత్రం, ఎందుకంటే మన ప్రభుత్వం యొక్క లక్ష్యం కేజి టు పిజి వరకు ఉచితంగా, నిర్బంధంగా నాణ్యమైన విద్యను అందిస్తామనే మాటను చెబుతున్నాం. కాబట్టి ఆ విద్యా వ్యవస్థ రూపకల్పనలో జోడేఘాట్‌లో ఒక మంచి విద్యాక్షేత్రాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? లేదా? అనేది స్పష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఏ సమైక్య రాష్ట్రంలో అయితే తెలంగాణ ప్రజలు కోల్పోయిన అనేక అంశాలపై ఈ ప్రభుత్వం దృష్టి పెడుతున్నటువంటి అంశాన్ని మీరు చూస్తున్నారు. ఒక జాతి మీద మరొక జాతి పెత్తనం చేయాలనుకున్నప్పుడు భాషమీద, సంస్కృతి మీద, సాంప్రదాయాల మీద, పండుగల మీద దాడి చేయడం జరిగింది. తెలంగాణ ప్రాంతానికి ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగింది. తెలంగాణవస్తే ఏమి వస్తుంది అని అన్నారు? తెలంగాణ వస్తే ఇవన్నీ వస్తాయి అని చెప్పే దానికి వాటన్నింటిని తిరగరాయాలనే ప్రయత్నంలో భాగంగానే అనేక విషయాల గురించి ఇప్పటికే ప్రకటించుకున్నాం. అందులో కొమరం భీంకు సంబంధించిన అంశం కూడా ఉంది. ఆనాడు ఉద్యమ నాయకుడుగా కూడా కెసిఆర్ గారు అడగడం జరిగింది. నాకు తెలిసి ఇన్ని సంవత్సరాల చరిత్రలో ఒక రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా ప్రభుత్వ పరంగా కార్యక్రమం నిర్వహించడమనేది ఇదే మొదటిసారి. ఈ విషయాన్ని మా గౌరవ సభ్యులు కూడా చెప్పారు. పోలీసులు నివారించినప్పటికి కూడా, ఇంటలిజెన్స్ వాళ్లు అనుమతించనప్పటికి కూడా - జోడేఘాట్‌కు - నేను పోవలసిందే, నివాళులర్పించవలసిందే, ఆ మహనీయుని మీద నేను కొన్ని విషయాలను ప్రకటించిరావలసిందేనని చెప్పి ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్లి ప్రకటించి వచ్చారు. అందులో గౌరవ సభ్యులు సుధాకరరెడ్డి గారు కోరినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఒక గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నాం. అన్నింటికంటే ముఖ్యమైనది ఏమిటంటే. తెలంగాణ ప్రభుత్వానికి ఒక స్పష్టత ఉంది. విద్య అనేది అల్టిమేట్. వారి సంక్షేమానికి డబ్బులు కేటాయించాం. ఇతరత్రా ఏ అభివృద్ధి జరిగినప్పటికి కూడా అల్టిమేట్‌గా ఆ రాష్ట్రం కాని, ఆ దేశం కాని బాగుపడాలంటే అక్షరాస్యత లేనిదే సాధ్యం కాదనేది తెలంగాణ ప్రభుత్వం యొక్క అభిమతం. మొన్న బడ్జెట్

చదివేటప్పుడు కూడా చెప్పాను. విద్య మీద పెట్టే పైసలు, డబ్బు ఖర్చు క్రింద రాదు. విద్య మీద పెట్టే డబ్బు పెట్టుబడి క్రింద వస్తుందని చెప్పడం జరిగంది. అందుకే ఈరోజు ఒక్క గిరిజనులే కాదు, ఈ తెలంగాణ రాష్ట్రంలో ఈనాటి విద్యార్థులే రేపటి భావి భారతపౌరులని చెబుతున్నామో, కచ్చితంగా మానవ సపందను క్వాలిటేటివ్‌గా అభివృద్ధి చేయాలని చెబుతున్నామో, ఆ మానవ సంపదలో గిరిజనులు కూడా ఒక భాగమని చెప్పి ఈ ప్రభుత్వం నమ్ముతోంది. దళితులు కూడా ఒక భాగమని నమ్ముతుంది కాబట్టే ఈరోజు అన్ని వర్గాలకు అంటే ఎస్సీలు కావచ్చు, ఎస్టీలు కావచ్చు, అణగారిన వర్గాలు కావచ్చు, అగ్రవర్ణాలలో ఉన్నటువంటి వెనుకబడిన వారిందరికి కెజి నుండి పిజీ వరకు ప్రతి మండల కేంద్రంలో, ప్రతి తాలూకా కేంద్రంలో పెద్ద ఎత్తున విద్యాలయాలను ఏర్పాటు చేసి అందరికి విద్యను అందించాలనే సంకల్పం ఈ ప్రభుత్వానికి ఉంది. అందులో ప్రధానంగా అణగారిన వర్గాలైన ఎస్సీలు, ఎస్టీలు ప్రథమ స్థానంలో ఉంటారు కాబట్టి ఆ వర్గాలను అభివృద్ధి చేసే విషయంలో, వాళ్లకు విద్యను అందించే విషయంలో కచ్చితంగా ఆ విషయాన్ని కూడా పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను. ఇప్పటికే, రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కోకొల్లలుగా ఉన్న విషయం, మీ అందరికి తెలుసు. వాటికి తోడుగా సభ్యులు కోరినట్లుగా ఆ గిరిజన ప్రాంతాలలో కూడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

అలాగే, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా ఎవరిని విస్మరించే ఆస్కారం ఉండదని గౌరవ సభ్యులు ఫారుక్ గారికి తెలియజేస్తున్నాను. ఈరోజు తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టి అనేక కొత్త జిల్లాలు ఏర్పడే ఆస్కారం ఉంది. వారిని స్మరించుకోవాలి, వారి గౌరవించుకోవాలి కాబట్టి ఆ కొత్త జిల్లాకు కొమరం భీంగారి పేరుపెడతామని మా ముఖ్యమంత్రిగారు ప్రకటించారో అక్షరాల అది కొత్త జిల్లాకు మాత్రమే వర్తిస్తుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. మరొకసారి అమరులకు నివాళులర్పిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః శ్రీ డి.శ్రీనివాస్ మరియు ఇతరులు "రైతులకు 7 గంటలపాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేయకపోవడం వల్ల, విపరీతమైన విద్యుత్తు కోతల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని" ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైంది.

టీ విరామం కొరకు సభను 15 నిమిషాలపాటు సభను వాయిదా వేస్తున్నాము.

(Then, the House adjourned for Tea Break at 12.15 p.m.)

(After tea break, the House reassembled at 12. 40p.m. with the Hon'ble Chairman in the Chair)

## సంతాప ప్రతిపాదనలు

MR. CHAIRMAN: ఇప్పుడు సంతాప తీర్మానాలు ..

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్ మాజీ సభ్యులు శ్రీ సయ్యద్ యూసుఫ్ ఖురేషీ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తోంది.

శ్రీ సయ్యద్ యూసుఫ్ ఖురేషీగారు 1943వ సంవత్సరం, ఆగస్టు 23వ తేదీన హైదరాబాదులోని ఒక వ్యాపార కుటుంబంలో జన్మించారు. 1980-85 మధ్య కాలంలో వీరు శాసన పరిషత్ సభ్యులుగా ఉన్నారు. మైనారిటీ కమిషన్, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా పని చేశారు. వీరు లౌకిక భావాలు కలిగిన వారు. మన దేశంలో బాలబాలికలకు, మహిళా సంక్షేమానికి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి విశేష కృషి చేశారు. 77ఏళ్ల వయసులో 2014, ఆగస్టు 15న వీరు మరణించారు.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్ మాజీ సభ్యులు శ్రీ యం. గంగారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తోంది.

శ్రీ యం.గంగారెడ్డి గారు 1928, సెప్టెంబర్ 29వ తేదీన నిజామాబాదు జిల్లాలో జన్మించారు. వీరు 1981-85 మధ్య కాలంలో నిజామాబాదు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వృత్తి రీత్యా వీరు న్యాయవాది. 1969-71 కాలంలో వీరు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. క్రీడా రంగంలో చురుకుగా పాల్గొని అనేక టోర్నమెంట్లు నిర్వహించారు. 80ఏళ్ల వయసులో 2014, అక్టోబర్ 10 న శ్రీ యం.గంగారెడ్డి మరణించారు.

వీరి ఆత్మల శాంతి కోసం సభ రెండు నిముషాల పాటు మౌనం పాటించవలసిందిగా కోరుతున్నాను.

(సభ రెండు నిముషాల మౌనం పాటించింది.)

MR. CHAIRMAN: I have an announcement to make.

## ప్రకటన
## డెప్యూటీ లీడర్లు మరియు విప్‌ల నియామకం గురించి

I am to announce to the House that I have received communication from Sri D. Srinivas, Leader of Opposition, Telangana Legislative Council nominating Sarvasri Mohd. Ali Shabbir, Ponguleti Sudhakar Reddy and M. Ranga Reddy as Deputy Leaders and Sri M.S. Prabhakar Rao as Whip of Indian National Congress Legislature Party in Telangana Legislative Council.

Item No.III –

## 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై రెండవ రోజు సాధారణ చర్చ

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, కొత్త బడ్జెట్, లక్ష్యాలు బాగా నిర్ధేశించుకొని, లక్ష్య సాధనకోసం లక్షకోట్ల బడ్జెట్ తీసుకురావడం, ఆ మేరకు కొత్త ప్రభుత్వం లక్ష్యాలు సాధించాలని కోరుకుంటున్నాం. అంకెల కోసమని లక్ష అయితే బాగుంటుందని అనుకున్నారా, లేదంటే ప్రక్కన ఉన్న రాష్ట్రంతో పోటీ పడాలనుకున్నారా? ఏదైనప్పటికీ, లక్ష్యం పెద్దదే, రకరకాలుగా ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు ఫలితాలు రావాలని కోరుకుంటున్నాను. కొద్దిగా తొందరపాటు ఉంది, కానీ పథకాలు బాగానే ఉన్నాయి, కానీ వాటి అమలులో తొందరపాటు చాలా ఎక్కువైపోయింది. దాంతో మూడడుగులు ముందుకువేయడం, ఏడడుగులు వెనక్కి రావటం. ప్రభుత్వాలు ఎంత మంచి పని చేసినా, ఫలితాలు వచ్చేటప్పటికి ఆ కీర్తి, ఖ్యాతి మీరు సంపాధించలేరేమోనన్న ఆందోళన మాకు ఉంది. అంటే ప్రస్తుతం ఏర్పడ్డ ప్రభుత్వం .... (ప్రభుత్వం నుంచి నోట్ చేసుకోవడానికి ఎవరూ లేరనే అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తం చేయగా, మంత్రిగారు నోట్ చేసుకుంటున్నారని మరొక సభ్యులు సమాధానం ఇచ్చారు.) వారు దాటేసినా గౌరవ స్థానంలో ఉన్న మిమ్మల్ని మేము అడుగుతాం, వారికి ఇంకా సమయం ఉంది అధ్యక్షా. గడిచింది ఐదు నెలలే కాబట్టి వారిని మేము తొందర పడి మాట్లాడే స్థితిలో లేము. వారికి ఇంకా Time cushioning ఉంది కాబట్టి, వ్రాసుకున్నా, వ్రాసుకోకపోయినా నడిచిపోతుంది. అధ్యక్షా, ఈ ప్రభుత్వం ప్రధానమైన అంశాలను పరిగణనలోకి తీసుకోలేకపోయిందనేది, అది బడ్జెట్‌లో మన కళ్లకు కొట్టొచినట్లుగా కనిపిస్తుంది. ప్రధానమైన అంశం అంటే, మన రాష్ట్రంలోని స్థూల ఆదాయానికి ఏ ఏ రంగాలనుంచి మనకు కంట్రిబ్యూషన్ వస్తుంది. ఏ ఏ రంగాల్లో, ఏ ప్రాంతాల్లో మనం వెనకబడ్డాం, ఏ రంగాల్లో తెలంగాణా పూర్తి వెనకబాటుతనంతో ఉంది అనే విషయాన్ని గుర్తించాం, దాన్ని ముందుగా తీసుకోవడానికి మేము ప్రయత్నాలు చేస్తున్నాం అనే ప్రయత్నం బడ్జెట్‌లో ఎక్కడా జరుగలేదు. ఇవాళ మన స్థూల ఉత్పత్తిలో రెండు, మూడు విషయాలు మనం కొంచెం హైలైటెడ్‌గా చూసుకోవాల్సిన అంశాలున్నాయి. 2001లో వ్యవసాయం ద్వారా మన రాష్ట్ర స్థూల ఆదాయానికి 25 శాతం కంట్రిబ్యూషన్ వచ్చేది. వ్యవసాయం ద్వారా 201314లో స్థూల ఉత్పత్తి 14 శాతానికి పడిపోయింది. ఇది ఏ ప్రాంతంలో పడిపోయింది, ఎందువల్ల పడిపోయింది అనే విషయాన్ని గుర్తించలేదు. వ్యవసాయ స్థూల ఉత్పత్తి తగ్గినా, వ్యవసాయం మీద ఆధారపడిన జనాభా ఏమాత్రం తగ్గలేదు. తెలంగాణాలో 55.8 శాతం జనాభా వ్యవసాయ రంగం మీద అధారపడుతున్నారు. కానీ 14 శాతామే వ్యవసాయ కాంట్రిబ్యూషన్ వస్తే వ్యవసాయం ఎక్కడుందని అడుగుతున్నాను. కారణాలేమైనా కావచ్చు, మీకు చాలా సమయం ఉంది. ఆ ప్రాంతాల వారినీ, ఈ ప్రాంతాల వారినీ ఆ ప్రభుత్వాలను, పాలకులను తిట్టడానికి ఈ ప్రభుత్వానికి అవకాశం ఉంది. కానీ ఆ అవకాశం ఎక్కువ రోజులు లేదు. వారి నిర్లక్ష్యమని మీరు అనవచ్చు, అభివృద్ధిలో తెలంగాణా వెనకబడింది కాబట్టి మనం తెలంగాణా సాధించుకున్నామని, లేదు తెలంగాణ ప్రాంతంలో తెలంగాణా పాలకులు వస్తేనే ఈ రాష్ట్రం అన్ని కోణాల్లో అభివృద్ధి చెందుతుందనే మేము కూడా మీతో ఏకీభవిస్తున్నాం. కానీ మీరు ఈ తెలంగాణా రాష్ట్రాన్ని బాగు చేయడానికి బడ్జెట్ పెట్టారు కాబట్టి, ఆ బడ్జెట్ లెక్కలకు సరిపోవడంలేదు కాబట్టి మేము మిమ్మలి అడుగుతున్నామంతే. ఇవాళ ఈ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి సేవా రంగం ముఖ్యమైనది. సేవా రంగం ద్వారా 59 శాతం, పారిశ్రామిక రంగంలో 25 శాతం ఆదాయం వస్తుంది. ఇవి చాలా ప్రధానమైన అంశాలు. మొత్తం మీకు వచ్చే ఆదాయం రెండు లక్షల చిల్లర కోట్లు. స్థూల ఉత్పతిపై పీరు దృష్టిని పెట్టకుండా, ప్రాంతాల మధ్య వచ్చే విభేదాల ద్వారా సమానత్వాన్ని సమకూర్చలేరని మీకు మనవి చేస్తున్నాను. ఆదిలాబాదు, నిజామాబాద్, వరంగల్ జిల్లాల ద్వారా దాదాపు 17 శాతం కాంట్రిబ్యూషన్ వస్తుంది, మిగిలిన ఏడు జిల్లాల ద్వారా 83 శాతం ఉత్పత్తి వస్తుంది. ఆ అసమానతలు పెరిగిపోతే ఎక్కడికి దారితీస్తాయో ఆలోచించాలని మిమ్మలి కోరుతున్నాను. ఆదిలాబాద్ జిల్లాలో స్థూల

ఉత్పత్తి రూ.10,000కోట్లు. హైదరాబాదు రూ.39,000కోట్లు, రంగారెడ్డి జిల్లా రూ.29,000కోట్లుగా ఉంది. ఈ అసమానతలు పెరిగిపోతే, తెలంగాణాలోనే ఇంకో తెలంగాణా అడిగే అవకాశం ఉంది. తెలంగాణాలో అభివృద్ధి చెందని ప్రాంతాన్ని తెలంగాణా పాలకులు నిర్లక్ష్యం చేశారనే అపవాదును మూట కట్టుకునే ప్రమాదం ఉంది అని నేను తెలియజేస్తున్నాను. అలాగే వ్యవసాయం రంగం వాటా 25 శాతం నుంచి 14 శాతానికి పడిపోయింది, కాబట్టి దానికి కారణాలు వెతకాలి. దానికి కారణాలు అందరిముందు చర్చించాలి. ఇవాళ 350 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తెలంగాణప్రాంతంలో బావుల ద్వారా జరుగుతున్న వ్యవసాయానికి కరెంటు ఇవ్వలేకపోవడం, non-availability of loans, మీరు ఖరీఫ్ సీజన్‌లో మాఫీ ఇవ్వలేకపోయారు. అందువల్ల బ్యాంకులు రీఫైనాన్స్ ఇవ్వలేదు. పైగా సెప్టెంబరు 30 తేది నాటికి ఖరీఫ్ సీజన్ అయిపోయింది. అక్టోబరు నెలలో కూడా లోన్‌లు రాలేదు, అటువంటప్పుడు రైతు ఎక్కడికి పోవాలి? దానివల్ల తెలంగాణప్రాంతంలో రైతు ఎంత మిత్తికి రుణాలు తెచ్చుకోవాలి? దానికి వర్షాభావం వల్ల కరువు రావడం కూడా ఒక కారణం. మధ్యలో రెండు డ్రైస్పెల్స్ కంటిన్యుయస్‌గా వచ్చాయి. అన్ని కారణాల వల్ల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి కుంటుపడటానికి కారణమని ఈ ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉంది. అలాగే తెలంగాణలో వెనుకబడిన నాలుగైదు జిల్లాల్లో, జియస్‌డిపికి తక్కువ కాంట్రిబ్యూషన్ వస్తున్న జిల్లాల్లో అంటే ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్ మరియు ఖమ్మం జిల్లాలు వెనుకబడి ఉత్పత్తి కేవలం రూ.10,000కోట్లు సాధించాయి. వీటికి సేవా రంగంలో గానీ, మౌలిక రంగంలో గానీ, టూరిజంలో గానీ అభివృద్ధి చేసి ఆయా జిల్లాల్లో ఉన్న అసమానతలను తొలగించి, పెరిగిన అసమానతల ద్వారా ఏర్పడిన గ్యాప్‌ను భర్తీ చేయడానికి బడ్జెట్‌లో చర్యలు తీసుకోలేదు కాబట్టి, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరుతున్నాను. అలాగే మనకున్న మానవ సంపదలో భారతదేశంలో మొట్టమొదటి స్థానంలో కేరళ, రెండవ స్థానంలో తమిళనాడు, మూడవ స్థానంలో హిమాచల్ ప్రదేశ్, నాల్గవ స్థానంలో పంజాబ్ ఉన్నాయి. కిందనుంచి చూస్తే బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా ఈ నాలుగు రాష్ట్రాలున్నాయి.

( డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు. )

తెలంగాణకి ఒక అవకాశం ఏమంటే 13లో నుంచి 10లోకి వచ్చింది. కాబట్టి మానవ వనరులలో, మానవ సంపదలో ఇదొక శుభ పరిణామం. అలాగే అన్నింటికంటే ప్రధానమైనటువంటిది మన ఊరు – మన ప్రణాళిక. చాలా ఆర్భాటం చేశారు. చేయవలసినదాని కంటే ఎక్కువ హడావిడి చేశారు. ట్రైనింగ్‌లు పెట్టారు. మాకు అక్కడ జిల్లాలలో అధికారులు దొరకకుండా చేశారు. ఇంతచేసీ మీరేం చేశారంటే మొత్తం 71,876 పనులను గుర్తించారు. ఆ పనులు పూర్తి కావాలంటే రు.54,300 కోట్లు కావాలి. అయినా ప్రభుత్వాలు అన్ని పనులూ ఒకేసారి చేయడానికి వనరులు ఉండవు కాబట్టి మీరు ప్రియారిటీస్ గుర్తించారు. గ్రామస్థాయిలో కొన్ని పనులు గుర్తించారు. అక్కడ సి.సి రోడ్స్, బి.టి రోడ్స్ కోసం మీరు రు.6578 పనులు గుర్తించారు. తరువాత డ్రెయినేజి పనుల కోసం రు.2850కోట్లు కావాలని గుర్తించారు. అలాగే గ్రామస్థాయిలో వాటర్ స్కీమ్స్ కోసం రు.875కోట్లు కావాలని గుర్తించారు. మీరు గుర్తించినటువంటి ప్రియారిటీస్, మీరు బడ్జెట్‌లో మీ కేటాయింపులు మన ఊరు–మన ప్రణాళికలో ఏంరాశారో రెండు ముక్కల్లో చెప్తాను. ప్రజలేం కోరుకుంటున్నారో గత ప్రభుత్వాల విధానం పైనుంచి కిందికి అనే పద్ధతిని అనుసరించడం జరిగింది కానీ బడ్జెట్ తయారీ విధానాన్ని మా ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామీకరించింది అన్నారు. ఇది మీరు రాసుకోవడానికి పనికివచ్చింది. మీరు అనుకున్న పనులే పెట్టారో తప్ప బడ్జెట్‌లో, మన ఊరు–మన ప్రణాళిక ప్రజల్ని గ్రామసభలు పెట్టి, అధికారుల్ని గ్రామాల్లోకి పంపించి మీరు సాధించింది ఒక్కమాట దాంట్లో పొందుపరిచారా ఒక్కసారి చెప్పమని చెప్పి కోరుతున్నాను. గ్రామస్థాయిలో, మండలస్థాయిలో పనులను గుర్తించారు.

మండల స్థాయిలో ఇరిగేషన్ పనులకు రు.1500 కోట్లు కావాలని పనులు గుర్తించారు. అలాగే బ్రిడ్జిలు, కల్వర్టుల కోసం రు.795 కోట్లు కావాలని గుర్తించారు. మీరు గుర్తించి మంచిపనిచేశారు. కానీ ఆ ప్రియారిటీస్‌కు తగ్గట్లుగా మీరు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదనేటటువంటి విషయాన్ని ఇక్కడ మనం గుర్తించాల్సినటువంటి అవసరముంది. అలాగే పైప్‌లైన్ వర్క్స్ అన్నారు. మండల స్థాయిలో పైప్‌లైన్స్, డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్స్‌కు రు.640 కోట్లు కావాలన్నారు. ఎక్కడుంది? మీరు వాటర్ గ్రిడ్ పేరుతో రు.200 కోట్లు కేటాయించారు. అంతేతప్ప గ్రామాలలోకి దాని ఫలితాలు ఈ మన ఊరు–మన ప్రణాళిక ప్రకారం గ్రామాలకు వెళ్ళాయా, లేదా అనేటటువంటిది ఒక్కసారైనా వెనక్కి తిరిగి చూశారా?

అలాగే జిల్లా స్థాయిలో ఇరిగేషన్ కోసం రు.900 కోట్లు కావాలని ప్రణాళికలు రూపొందించారు. అలాగే బి.టిరోడ్స్‌కు రు.350 కోట్లు కావాలన్నారు. అలాగే హెల్త్ రిలేటెడ్ వాటి కోసం రు.200 కోట్లు కావాలన్నారు. మీరేం చేశారు. మీరిచ్చిన ప్రియారిటీస్ రు.14,654

కోట్ల పనులు. కానీ పై రు.4000కోట్లు కూడా ఇవ్వలేదు. మన ఊరు-మన ప్రణాళిక క్రింద మీరిచ్చినటువంటి కేటాయింపులు ఒక్కసారి మీరు బడ్జెట్‌లో చేసినటువంటి, లేకపోతే బడ్జెట్‌కంటే ముందు మాట్లాడినటువంటి ఎలా ఉన్నాయో ఒక్కసారి చూడండి. కొత్త పథకాలు తీసుకొచ్చారు.

1.00 మ. కొత్తపథకాలు తీసుకువచ్చారు. కొత్తపథకాలు తీసుకువచ్చి కొత్త ఆశలు రేకెత్తించారు. భూమి లేనటువంటి నిరుపేద ఎస్సీ/ఎస్టీ లకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్నారు. 2005-06 నాటికి లేదు 2010-11 నాటికి మన తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి హోల్డింగ్స్ లెక్కలు తీసుకున్నట్లయితే ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక హోల్డింగ్‌కి సరాసరి ఎంత భూమి ఉందనేది ప్రభుత్వ లెక్కల ప్రకారం 2005-06 లో 1.3 హెక్టార్లు, 2010-11కి 1.11కి తగ్గిపోయింది. ఇపుడు మీరు ఎవరి దగ్గర నుండి భూమిని తీసుకువచ్చి ఇస్తారు? తెలంగాణాలో మార్జినల్ హోల్డింగ్స్ తక్కువగా ఉన్నప్పుడు ఎవరి దగ్గర నుండి దళితులకి, గిరిజనులకి మూడెకరాల భూమిని తెచ్చి ఇస్తారు, ఎలా చేస్తారు? అది ఒక్కసారి బడ్జెట్‌లో రెఫ్లెక్ట్ కాబడ్డది. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. నిరంతర ప్రక్రియకి ఒప్పుకుంటాం. కనీసం మొదటి అడుగుతోటి ఒక కుటుంబానికి మూడు ఎకరాలైనా ఇచ్చేటువంటి పథకం ఇప్పటికి మొదలు కాలేదని గుర్తు చేస్తున్నాను.

ప్రభుత్వం సమాధానం ఇస్తుంది. నేను ఛైయిర్‌ని అడుగుతున్నాను. ఈరోజు Highest land holding 1.4ha, lowest 0.9ha. మీరు భూమి ఎక్కడినుండి తెస్తారనేది లెక్క చెప్పకుండా, భూమి ఇస్తామని చెబుతున్నారు. ఎవరు వినాలి? అసలు భూమి పెరుగుతుందా? బడ్జెట్ పెరగవచ్చు. మీ అంచనాలు పెరగవచ్చు, ప్రజల్లో ఆశలు రేకెత్తించవచ్చు. అవి ఏమైనా చేయవచ్చు. అంకెల్లో మీరు ఏమైనా చేయవచ్చు. కానీ మేము అడుగుతున్నది ఏమంటే, భూమి ఎక్కడ పెరిగింది, ఎక్కడ మిగులు ఉంది. ఎస్సీ/ఎస్టీల్లో ఎన్ని కుటుంబాలు భూములు లేకుండా ఉన్నాయి? ఎన్ని కుటుంబాలకు మీరు భూమి ఇవ్వగలరు? మీ టార్గెట్స్ ఏమిటి? మీ అచీవ్‌మెంట్స్ ఏమిటి? మీకు కనీసం ప్రొజెక్షన్స్ లేకపోతే మేము ఏమి చేస్తాం. భూములు ఇస్తాం, భూములు ఇస్తాం అంటే ఎక్కడి నుండి ఇస్తారు చెప్పాలి కదా. ఎక్కడైనా పట్టిస్తారా? అక్కడ ఎక్కడో బిగ్ బ్యాంగ్ అనే ప్రయోగం జరుగుతుందంటా? స్విట్జర్లాండ్‌లో విశ్వం ఎలా పుట్టింది అనే ప్రయోగం చేస్తున్నారట. అలాంటి ప్రయోగం చేసి భూమి పుట్టిస్తారా? చెప్పండి మీరు. ప్రజలకు భూమి వస్తే మాకు కూడా చాలా సంతోషం. ప్రభుత్వాన్ని అదే అడుగుతున్నాం.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. చేసి చూపిస్తాం.

శ్రీ పొట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, తెలంగాణా వర్షపాతం 900ఝఝు. అలాగే సౌత్‌వెస్ట్ మాన్‌సూన్, నార్త్-ఈస్ట్ మాన్‌సూన్‌లు రెండు కూడా మనకి వస్తాయి. నార్త్-ఈస్ట్ మాన్‌సూన్‌లో తక్కువ వర్షపాతం 129mm తో తక్కువ వర్షపాతం వచ్చే అవకాశం ఉంది. అధికంగా 220 నుండి 230 mm ఉంటుంది. సౌత్-వెస్ట్ మాన్‌సూన్ చూసుకుంటే 2013-14 కి గాను 852mm, పది సంవత్సరాల్లో ఆరు సంవత్సరాలు వర్షపాతం తక్కువగా నమోదైతే, అందులో వరుసగా 10 సంవత్సరాలు కాలిక్యులేషన్స్ తీసుకుంటే మన దగ్గర నీరు సర్‌ప్లస్ లేకుండా ఉందని చెప్పదలచుకున్నాను. నీరు సర్‌ప్లస్ ఫ్లో లేదనే విషయం తెలంగాణ ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది. నీరు సర్‌ప్లస్ లేదంటే, మనకు ఉన్నటువంటి చెరువులు పూర్తిగా నిండి అలుగులు పడేటువంటి పరిస్థితులు కనబడడం లేదనేది చెబుతుంది. అధ్యక్షా, గొలుసుకట్టు, కాకతీయ స్కీము అనేది కాదు, అసలు వర్షపాతం ఎందుకు మనకు తగ్గుతున్నది అనేదానిపై మనం చూడకుండా గొలుసుకట్టు చెరువులు బాగుచేసిందువల్ల ప్రయోజనం లేదు. గిరిజనులకు, హరిజనులకు భూమి లేదు. వారికి భూమినిచ్చే ప్రభుత్వం ఇది గనక అయితే హరితహారాన్ని ఒక్క ఎకరాలో కూడా అమలు చేయలేరనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. హరితహారం అమలు చేయాలంటే ఏదైతే డీఫారెస్ట్రేషన్ జరిగిందో దానిని పరిశీలించాలి. ఈనాడు అటవీ శాఖాధికారులు 23 శాతం ఫారెస్ట్ ఉన్నదని ప్రభుత్వానికి మసి పూసి మారేడుకాయ చేస్తున్నారు. నాకు తెలిసి 40, 50 సంవత్సరాలనుండి గిరిజనులు, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలు సేద్యం చేస్తున్నటువంటివి మొత్తం అటవీ శాఖకు సంబంధించిన భూమి కాదని అనగలరా? ఆ మొత్తం ప్రాంతాన్ని హరితహారం చేసినట్లయితే గిరిజనులను, బడుగు, బలహీన వర్గాలను అడవులలో నుండి తరిమివేయాలి. ఈ ప్రభుత్వానికి నేను లెక్కలతో సహా ఇస్తాను. మొన్న వర్షాకాలంలో పంటలు మొదలయినప్పుడు అటవీ భూములలో దున్నుకున్నటువంటి గిరిజనులు, బలహీన వర్గాల వాళ్ల ట్రాక్టర్లను ఫారెస్ట్ అధికారులు సీజ్ చేసి వాళ్ల కార్యాలయాల్లో పెట్టి ఎన్ని పెనాల్టీలు వేశారో ఒక్కసారి ప్రభుత్వం నుండి లెక్కలు తెప్పించుకోమని చెబుతున్నాను. ప్రభుత్వం భూములు దున్ననివ్వకుండా, దున్నిన తరవాత పంట పీకేస్తే ఖమ్మం జిల్లాలో హరిజన, గిరిజన ప్రజలు తిరగబడినటువంటి సంఘటనను కూడా నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. చంద్రగుంట మండలం,

సత్తుపల్లి మండలంలో ఈ 5 నెలల్లో పంటలు నాశనం చేయడానికి ఫారెస్ట్ అధికారులు పోతే, అక్కడ తిరుగుబాటు జరిగిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గ్రామస్తుల ట్రాక్టర్లు పట్టుకుంటే నేను స్వయంగా ట్రాక్టర్లకు పెనాల్టీ కట్టించి వాటిని విడిపించిన పరిస్థితిని నేను ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. ఈ రెండు - హరిత హారం, గిరిజనులకు భూమినివ్వడమనేది పరస్పర విరుద్ధమైనవి. ప్రభుత్వం ఒకవేళ ఉపన్యాసం కొరకు చెబుతామంటే చెప్పమనండి అందుకు మేము అభ్యంతరపెట్టము, అడ్డం చెప్పము. నేనేమీ కొత్తగా దాచుకుని చెప్పడం లేదు. ఈ 5 నెలల్లో ఈ ప్రభుత్వం మీద దుమ్ము పోయాలో, మసి పూయాలో అని నేను చూడడం లేదు. 50 సంవత్సరాలనుండి అటవీ భూములు పోయాయని చెబుతున్నాను. కనీసం 25 శాతం ఉండాలనే అంతర్జాతీయ నిబంధనను తుంగలో తొక్కేసి కేవలం 8 నుండి 11 శాతం అటవీ భూమి మిగిలింది. ఇదీ నేటి తెలంగాణా పరిస్థితి.

(అంతరాయం)

నేను ఎవరినీ ఏమీ అనడం లేదు. మనం బాగుచేసుకోవలసినవి చెబుతున్నాను. బలం పెరిగిపోయి మా గొంతు నొక్కేస్తున్నాను. నేను మాట్లాడేది నచ్చకపోతే కూర్చోమంటే కూర్చుంటాను. అందుకనే అధ్యక్షా, నేను ఏమి చెబుతున్నానంటే ప్రభుత్వం పరస్పర విరుద్ధమైనటువంటి పథకాలను తీసుకున్నది అనేటువంటి విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మీరు హరిజనులు, గిరిజనులకు, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలంటే మీరు హరితహారం అనే కార్యక్రమాన్ని కొనసాగించలేరు అనేది క్షేత్రస్థాయిలో నాకున్న అనుభవాల ద్వారా తెలియజేస్తున్నాను.

మనకు వ్యవసాయంతోపాటు పశువులు కూడా ఒక సంపద. ఏ ప్రభుత్వమైనా అధికారుల లెక్కల మీద ఆధారపడి ఉంటుంది. వాళ్లు ఇచ్చే లెక్కలు చూస్తే తెలంగాణాలో పశుసంపద లేకుండా పోయే స్థితిలో గణాంకాలున్నాయి. పశుసంపద పెంచాలని నేను చెబుతున్నాను. శ్రీ రాములునాయక్ గారు మేకల్ని పెంచుతామంటే పెంచమనండి. మేము ఎందుకు కాదంటాం? ఎవరి ఇష్టం వారిది. దానిని ఎవ్వరూ ఆపలేరు. పశుసంపద అంతా కూడా declaiming. Declaiming అంటే శుభశూచకం కాదు అనేది చెప్పదలచుకున్నాను. ఎందుకంటే "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం రెండూ బాగుండమని అంటారు. ఎద్దు ఏడిస్తే వ్యవసాయం బాగుండదు, అలాగే రైతు ఏడిస్తే రాజ్యం బాగుండదు. కాబట్టి ఏడవడానికైనా, నవ్వడానికైనా అసలు పశువులు ఉండాలి కదా? 2007 సంవత్సరానికి, 2012 వ సంవత్సరానికి చూసుకుంటే cattle's సంఖ్య 57 లక్షల నుండి 50 లక్షలకు పడిపోయింది.

(అంతరాయం)

భానుప్రసాద్ గారు మీరు అలా మాట్లాడుతుంటే నేను ఏమి చెప్పగలను. 2007లో 50లక్షల గేదెలు ఉండేవి. 2012 నాటికి 41.9 లక్షలకు తగ్గిపోయాయి.

(అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు శ్రీ వైష్ణవులని తెలంగాణా ప్రజలు ఓట్లు వేశారు. మీరు బాగు చేస్తారనే నమ్మకం, విశ్వాసం ప్రజలలో గాఢంగా ఉండడం వల్ల మిమ్మల్ని ప్రభుత్వంలో కూర్చోబెట్టారు. ఇప్పుడు మా సంఖ్య తగ్గినట్లే పశువుల సంఖ్య కూడా తగ్గింది. అక్కడ అనుభవజ్ఞుడైన పెద్దాయన ఉన్నాడు. ఆయన ప్రభుత్వం తరుపున మాట్లాడితే బాగుంటుంది. అయన నోటినుండి వస్తే పలుకు బంగారమవుతుంది. మనం మాట్లాడుకుంటే మనకు ఏమీ రాదు, బూడిద వస్తుంది. ప్రభుత్వం స్పందిస్తే మనకు లాభం, శుభప్రదం. నేను లెక్కలతో సహా చెబుతున్నప్పుడు మీరు ఏమంటున్నారు. వాటిని మేము తిన్నామంటున్నారు. ఇంకమేము ఏమి మాట్లాడాలి? అలాగే మేకలు, గొర్రెలు పరిస్థితి కూడా అంతే ఉంది. ఒక్క పౌల్ట్రీ తప్ప మిగతా అన్నింటి పరిస్థితి అంతే ఉంది. కాబట్టి వీటి సంఖ్య పెంచడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో గుర్తుచేద్దామని తప్ప ఎవరు తింటున్నారు అనేది కాదు. తినేవారు ఆగడం లేదు కాబట్టి వీటిని అభివృద్ధి చెయ్యాలి. సంపదను అభివృద్ధి చేసి ఫలాలను అనుభవించాలని ప్రభుత్వానికి చెబుతున్నాము.

మరో ముఖ్యమైన అంశం పరిశ్రమలు. తెలంగాణా ప్రాంతంలో 2010-2011 సంవత్సరం లో రూ.3,600కోట్ల రూపాయలు పెట్టుబడి పెడితే 2012 - 2013 సంవత్సరానికి భారీ పరిశ్రమల విషయంలో రూ.2,100కోట్లకు పడిపోయింది. 2013-14 సంవత్సరానికి రూ.900కోట్లకు పడిపోయింది. నేను తెలంగాణా రాష్ట్రానికి సంబంధించి మాత్రమే చెబుతున్నాను. సమైక్యాంధ్ర విషయం చెప్పడం లేదు. ఉపాధి విషయానికి వస్తే, 2010 -11 సంవత్సరానికి తెలంగాణాలో భారీ పరిశ్రమలలో 8,000మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. అదే 2013-14 సంవత్సరానికి 2,000లకు పడిపోయింది. వెనకబాటుతనం లేకుండా చేయాలంటే పెట్టుబడులను ఆకర్షించేలా చేయండి. రాయితీలను ఇవ్వాలి.

తెలంగాణా ప్రాంత ప్రజలకు ఉద్యోగాలు కల్పించే విధంగా పరిశ్రమలకు రాయితీలను ప్రకటించాలని నేను సలహా ఇస్తున్నాను. 2010-11లో 30 పరిశ్రమలు వచ్చాయి. 2013-14లో 10 పరిశ్రమలు వచ్చాయి. అలార్మింగ్ స్టేజ్‌కి వచ్చామని చెబుతున్నాను.

1.20 మ.

(అంతరాయం)

అధ్యక్షా, Power is a Major sector. పవర్‌తో అన్ని అంశాలు ముడిపడి ఉన్నాయి.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : నాగేశ్వర రావు గారూ, మీరు త్వరగా పూర్తి చేయండి.

శ్రీ పొట్ల నాగేశ్వర రావు : అధ్యక్షా, మాట్లాడనీయకుండా అంతరాయం కలిగిస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మీ ప్రసంగం మీరు కానీయండి.

శ్రీ పొట్ల నాగేశ్వర రావు : Sir, Energy is the most important Sector. ప్రతి సంవత్సరం పదకొండు శాతం పైగా పెరుగుదల వస్తున్నది. ఒక్కొక్క రంగంలో ప్రతి సంవత్సరం డిమాండు పెరుగుతూ పోతోంది. అలాగే మన వాళ్ళు అంచనాలు వేసి, ఒక ప్రక్క యన్‌టిపిసి, స్టేట్ నుంచి, జెన్‌కో నుంచి కానీ థర్మల్ పవర్ ప్రాజెక్టులను బాగా ఇన్‌స్టాల్ చేయాలనే ప్రయత్నం జరుగుతున్నది. దాన్ని అభినందిస్తున్నాం. ప్రస్తుతం భూపాలపల్లెలో విద్యుత్తు ప్లాంటు స్థాపన ద్వారా 1400 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది, దాన్ని కూడా అభినందిస్తున్నాం. అలాగే ఆదిలాబాద్‌లో జిల్లాలోని జైపూర్‌లో 1050 మెగావాట్ల విద్యుదుత్పత్తికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అధ్యక్షా, కొత్తగూడెం, భూపాలపల్లెతో కలిపి 1400మెగావాట్ల విద్యుత్తు వస్తే, జైపూర్‌లో 1050 మెగావాట్ల విద్యుత్తు వస్తే, అలాగే జూరాల, పులిచింతల ప్రాజెక్టుల్లో మన వాటా క్రింద 360 మెగావాట్ల విద్యుత్తు వస్తుందని అంచనా. అలాగే రామగుండం ఎన్‌టిపిసిలో 4000 మెగావాట్ల విద్యుత్తును తెలంగాణాకు తీసుకురావడానికి ఈ ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తున్నదని నేను వింటున్నాను. ఇవన్నీ ప్రొడక్షన్‌లోకి తీసుకురావడానికి దాదాపు మూడు నుంచి ఐదు సంవత్సరాలు పడుతుంది. మూడు నుంచి ఐదు సంవత్సరాల కాలంలో ఉన్న అవసరాలకు సంబంధించి విద్యుత్తు ఏ విధంగా పెరుగుతుందో అన్న లెక్కల్లోకి ప్రభుత్వం వెళ్లలేదేమోనని అనిపిస్తున్నది. ఉన్న డిమాండుకంటే ఒకసంవత్సరంలో 700 మెగా వాట్ల డిమాండు పెరుగుతుంది. అందుకే నేను లెక్కలు చెపుతున్నాను. డిమాండ్ 11, 14 శాతాలు కాదనుకుంటే మీ ప్రభుత్వానికి మీరే మచ్చ తెచ్చిన వారవుతారు. ఎందుకంటే ఉన్న డిమాండును బట్టి ఉత్పత్తి చేస్తున్నామా లేదా అనే విషయాన్ని నేను ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. మీరు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది ఏమిటి? మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడు గంటల నిరంతర విద్యుత్తును ఇస్తామన్నారు, కానీ ఎప్పటినుంచి ఇస్తారనే విషయం చెప్పలేదు. ఆ విషయాన్ని నేను అడిగితే తప్పా, నేను ఒక శాసనపరిషత్తు సభ్యునిగా ప్రక్కన పెడితే ఒక బోరు, మోటరు ఉన్న ఒక వ్యక్తిగా ఆ విషయాన్ని నేను ప్రశ్నించకూడదా? అందుకే మీకు ఇంకా ఒక సంవత్సరం సమయం ఉంది, మీరు అన్నింటికీ తొందరపడొద్దండి. మీ బలం పెరిగితే పెరిగి ఉండొచ్చు, కానీ వాస్తవాలను దాటి వెళ్లొద్దండి. రాచ పుండును దాస్తే దాగదు, అది ఒకసారి వచ్చిన తరువాత మరణం తప్ప మరొకటి ఉండదు. అందుకని మనం దాచుకోవాల్సిన అవసరం లేకుండా ఉన్న అవసరాలను గురించి మాట్లాడుకుందాం. మీరు ఏడు గంటల విద్యుత్తునిస్తామని అంటే, మేము ఏడు కాదు ఆరు గంటలైనా విద్యుత్తునీయండని అడగటానికి లేదా? తెలంగాణాలో సుమారు 12 లక్షల బోర్లు విద్యుత్తుపైన ఆధారపడి పనిచేస్తుంటే .......

(అంతరాయం)

అధ్యక్షా, మేము గ్రామాల్లోకి వెళ్లినపుడు రైతాంగం అడిగిన సమస్యలు ఏమిటంటే, మా రుణాలు మాఫీ కావాలని, కరెంటు కావాలని రెండు విషయాలను అడిగారు. పెట్టే వాళ్లు మీరే కాబట్టి ప్రభుత్వంలో ఉన్న వాళ్లనే అడుగుతారు కదా, కానీ మేము ప్రతిపక్ష సభ్యులుగా గ్రామాలకు వెళ్లినప్పుడు రైతులు అడగటానికి వారికి మరికొంత ధైర్యం వస్తుంది. అంతే తప్ప, వాళ్లేమీ లాక్కోని పోలేదు. మీరు మాకు కరెంటునిస్తే మా కాంట్రిబ్యూషన్‌గా ఉత్పత్తినిస్తాం, ఉద్యోగాలను మేము కల్పిస్తాం, మీ జోలికి రాకుండా మా బ్రతుకులు మేము బ్రతుకుతామని రైతాంగం అడుగుతుంటే తప్పా? అధ్యక్షా, ఇవాళ ఇరిగేషన్ విషయానికి వస్తే...

(అంతరాయం)

నేనేమి గట్టిగా మాట్లాడాలని అనుకోవటం లేదు.

(అంతరాయం)

సార్, గత ప్రభుత్వాలంటే, గతంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వం, టీఆర్‌ఎస్‌పార్టీ కోరుకున్న విధంగా తెలంగాణను ఇచ్చింది. అంటే, అప్పుడు రోగి కోరుకున్న మందు, డాక్టరు రాసిన మందు రెండూ

ఒకటే, కానీ రాజ్యాధికారంలోకి వచ్చిన తరువాత కూడా మీరేమి కోరుకుంటున్నారో ప్రతిపక్షాన్ని మాట్లాడుమంటే అధికారం మీకెందుకు, దాన్ని మాకే ఇవ్వండి. అక్కడ కూర్చొని మీకేమి కావాలో మేము చెపుతాం. అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి ముఖ్యమైన ప్రాజెక్టు ప్రాణహిత, చేవెళ్ల. 187 టియంసిల నీటిని తెచ్చుకునే అవకాశం, తెలంగాణాలోని ఏడు జిల్లాలకు నీటి పారుదల వచ్చే అవకాశం ఉన్న ఏకైక ప్రాజెక్టు ఇది. దానికి ఎటువంటి కేటాయింపులు లేవు. దీన్ని జాతీయ ప్రాజెక్టుగా టేకప్ చేయాలని కేంద్రాన్ని కోరే ప్రయత్నంలో కేటాయింపులు చేయడంలో వెనకబడ్డారేమోనని అంటున్నాను.

(అంతరాయం)

ఆ ప్రయత్నంలో వెనకబడ్డారని అంటున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, 16.4 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వగలిగే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని కేంద్రంతో మాట్లాడి నేషనల్ ప్రాజెక్టుగా సాధించగలిగితే మేము ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తాము. ఒక వేళ సాధించలేకపోతే ప్రభుత్వం తరపున మనం ఏం చేస్తాము, మన ప్రయత్నం ఏమిటి అనేది కూడా తెలంగాణా ప్రజలకు సంకేతమివ్వాల్సిన అవసరమున్నది. అలాగే 2004 -05 కంటే ముందు తెలంగాణాలో పూర్తయిన ప్రాజెక్టులు తీసుకుంటే ఎస్ ఆర్ ఎస్ పి స్టేజ్ - 1 పూర్తయింది. జూరాల ప్రాజెక్టు, గుండ్లవాగు ప్రాజెక్టులు పూర్తయ్యాయి. 2005 తరువాత వచ్చిన ప్రభుత్వం ఆలీ సాగర్ ప్రాజెక్టు, గుత్పా ప్రాజెక్టు పూర్తి చేయగలిగింది. తెలంగాణాకు ఇలా ఎవరి వంతు ప్రయత్నం వారు చేశారు. మిగిలిన బాధ్యత తీసుకోమని కొత్త ప్రభుత్వానికి అప్పజెప్పారు. మెడికల్ అండ్ హెల్త్, శాంతిభద్రతల గురించి చెప్పలేకపోయాను. నాకు సమయం ఇస్తే చెబుతాను. నాకు 40 నిముషాలు మాత్రమే సమయం ఇచ్చారు. తెలంగాణా ప్రాంతంలో హైవేలు 27050 కి.మీ. ఉంటే స్టేట్ హైవేలు 3450 కి.మీ. ఉన్నది. మేజర్‌గా డిస్ట్రిక్ట్ రోడ్లు 12,500 కి.మీ. ఉండగా, రూరల్ రోడ్లు 8,847 కి.మీ. ఉండగా బడ్జెట్‌లో వాటికి అలకేషన్స్ రాలేదు. ఉన్నటువంటి రోడ్ల నాణ్యతా ప్రమాణాలను పెంచడానికి, డామేజి అయినవాటికి రిపేర్లు చేయడానికి అలకేషన్స్ రాలేదని నేను మనవిచేస్తున్నాను. పంచాయతీ రాజ్‌లో 64,000కి.మీ. రోడ్లు ఉన్నాయి. అందులో బి.టి. అయినవి కేవలం 20,000కి.మీ. మాత్రమే. 44,000 ఒక మోస్తరు లేదా, మట్టి రోడ్లు ఉన్నాయి. ఇదివరకు నిర్లక్ష్యం చేయబడిన గ్రామీణ ప్రాంతాల పట్ల ఈ ప్రభుత్వం పూర్తిగా శ్రద్ధ పెడుతుందని ఆశిస్తున్నాను. గతంలో ఇగ్నోర్ చేయబడిన గ్రామీణ ప్రాంతాల మట్టి రోడ్లు మున్నగువాటిని అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్నాను. కొన్ని గ్రామాలకు బస్సులు కూడా తిరగడం లేదు అధ్యక్షా. తెలంగాణా ప్రాంతంలో 10,300 బస్సులు ఉన్నాయి. ఇవి సగటున 330 కి.మీ. తిరుగుతాయి. 83లక్షల మంది ప్రయాణీకుల్ని చేర్చగలిగే శక్తిసామర్థ్యాలు ఉన్నటువంటి ఆర్.టి.సి.ని పూర్తి స్థాయిలో వాడుకోలేకపోతున్నామనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాము.

ఆరోగ్యం విషయానికి వస్తే, డెంగ్యూ జ్వరాలను నివారించడానికి దోమతెరలను ఇవ్వగలిగాము, కానీ, డెంగ్యూ జ్వరాలను ఆపలేకపోయాము. వీటివల్ల ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోయి జిల్లాలలో, తాలూకా కేంద్రాలలో ఉన్న డాక్టర్లు భయపడిపోతే అక్కడ నుండి పేషెంట్లను హైదరాబాదు వరకు తీసుకురావల్సి వచ్చింది. ప్రతి జిల్లాలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రపోజ్ చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ, చేయలేదు. ప్రభుత్వం బడ్జెట్‌లో ఉటంకించింది. కానీ, అందుకు తగ్గట్లుగా పప్పు బెల్లాలు కేటాయించలేదు. అందుకని అధ్యక్షా, ప్రతి నియోజకవర్గానికి 30 నుండి 50 బెడెడ్ ఆసుపత్రిని తీసుకురావాలి. అక్కడ ఉన్నటువంటి ఆసుపత్రులను ఖచ్చితంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్థాయికి పెంచాల్సిన అవసరమున్నది. ఏదైతే ఆరోగ్యశ్రీకి ఖర్చు పెడుతున్నారో వాటికి ప్రభుత్వాసుపత్రులలో టార్గెట్స్ ఫిక్స్ చేయండి. సర్జరీలకు కూడా టార్గెట్స్ ఫిక్స్ చేయండి. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ప్రభుత్వ సొమ్ము ఆరోగ్యశ్రీ కింద ఖర్చు పెడుతుంటే బాధగా ఉన్నది. అలా కాకుండా ప్రభుత్వాసుపత్రులకు ఆ డబ్బులు చేరితే ప్రభుత్వాసుపత్రులు మెరుగు పడే అవకాశాలు కల్పించాలని నేను కోరుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె.నాగేశ్వర్ ః అధ్యక్షా, లక్ష కోట్ల బడ్జెట్ పెట్టారు. సహజంగా ఈ మధ్యకాలంలో ప్రభుత్వాలకు ఫిగర్స్‌ని ఇన్‌ఫ్లేట్ చేయడమనేది ఒక అలవాటుగా మారింది. బహుశః ఈ ప్రభుత్వానికి కూడా అది తప్పలేదేమో! ఎందుకంటే మనకన్నా ముందు చంద్రబాబునాయుడు గారు అక్కడ లక్షకోట్లు బడ్జెట్ పెట్టారు. ఇక్కడ మన తెలుగుదేశం పార్టీ మిత్రులు మీకు అది కూడా చాతకాదా అని అంటారేమోనని ఇక్కడ కూడా లక్షకోట్ల బడ్జెట్ పెట్టి ఉంటారు. కానీ, ఇందులో ద్రవ్య లోటు రూ.17,398.72 కోట్లుగా ఉన్నది. 17 % of the budgeted expenditure fiscal deficit గా ఉన్నది. Nearly 5 % of the GSDP ఉన్నది. ఆర్థిక మంత్రిగారిని ఒక

విషయంలో అభినందించాలి. ఒక విషయంలో చాలా స్పష్టంగా చెప్పారు. This is contingent upon realization of the Central Grants to the State Government and ambitious revenue collection targets. అంటే రెవెన్యూ లక్ష్యాలను మేము ambitious గా పెట్టుకున్నామని చెప్పారు. సహజంగా ambitious గా ఉన్నవేవీ ఆచరణలో జరగవు. కొద్దిగా తక్కువగానే ఉంటాయి. అప్పులు చేయలేము గనుక ఈ రెవెన్యూ షార్ట్ ఫాల్ ఇలాగే ఉంటే, రేపు పన్నులు వేయాలి, లేదా అప్పులు చేయాలి లేదా కోతలు విధించాలి. ఈ మూడిట్లో ఏదో ఒకటి చేయాలి. దీని fiscal management ఎలా చేయాలనేది ఆలోచించాలి. ఎందుకంటే బడ్జెట్ అయిపోయిన తరువాత సంవత్సరమంతా ఇదొక ఛాలెంజ్‌గా ఉంటుంది. Macro Economic Management, Fiscal Management ఎలా చేస్తుందనేది ప్రభుత్వం ఆలోచించాలి. దీనికొక fiscal disciple గురించి ఆలోచించాలి. గత బడ్జెట్ అనుభవాలు మనకు ఏం చెబుతున్నాయంటే సామాజిక రంగాలపై కోత మొదలవుతుంది. ఎప్పుడైతే బడ్జెట్‌లో resources prone అవుతాయో immediate effect welfare sector పైన పడుతుంది. అందువల్ల జాగ్రత్త పడమని నేను మొదటగా సూచిస్తున్నాను.

రెండవ సూచన ఏమిటంటే – ఇరిగేషన్ సెక్టారుకు సంబంధించింది. ఈ ప్రభుత్వం ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనిచ్చారు అందుకు అభినందించాలి. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనిచ్చారు. ఎందుకంటే గతంలో సి అండ్ ఏ జి వారు కూడా చెప్పారు. ఉమ్మడి శాసనమండలి సభలో కూడా నేను గతంలో చెప్పాను. 86 ప్రాజెక్టులు, లక్ష కోట్లు, రెండు లక్షల ఎకరాలు వంటి ముచ్చట్లు చెబితే జరిగేదేమిటి? ఏమీ జరగదు. దీనివల్ల నష్టపోతామని చెప్పాము. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టులో కూడా ఇరిగేషన్ రంగంలో ప్రయారిటీలు లేకపోవడం వల్ల రూ.12,000కోట్లు రాష్ట్ర ఖజానాకు నష్టం జరిగింది కాంట్రాక్టర్లకు అనుచిత ప్రయోజనాలు కలిగాయని కాగ్ నివేదిక చెప్పింది. అందువల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రయారిటీ పెట్టుకున్నందుకు అభినందించాలి. ముఖ్యంగా చెరువుల పునరుద్ధరణ అనేది చాలా మంచి ఆలోచన. నేను గవర్నరు ప్రసంగంపైన మాట్లాడినప్పుడు కూడా చెప్పాను. 1960 ప్రాంతాలలో తెలంగాణాలో 60 శాతం సాగు విస్తీర్ణం చెరువుల క్రింద జరిగితే, ఇప్పుడు అది 9 శాతానికి పడిపోయింది.

1.40 మ. 1960లోనే జాతీయ ఆర్థిక పరిశోధనా సంస్థ తెలంగాణలో టెక్నో ఎకనమిక్ అనాలిసిస్ జరిపి "తెలంగాణలో భూగర్భ జలాలు వాడకూడదు, తెలంగాణలో exploitation of the ground water resources is absolutely unsustainable" అని 1960వ సంవత్సరంలోనే చెప్పడం జరిగింది. 2014వ సంవత్సరంలో మనం అడ్డగోలుగా భూగర్భజలాలు వాడడం జరిగింది. అందువల్ల చెరువుల పునరుద్ధరణ కోసం ఈ ప్రభుత్వం ఒక పెద్ద కార్యక్రమం పెట్టుకుని ఈ సంవత్సరంలోనే 9 వేల చెరువులను రూ.2 వేలకోట్లతో పునరుద్ధరిస్తామని చెప్పినందుకు నా హృదయపూర్వక అభినందనలు. కానీ, ఒక హెచ్చరిక ఏమిటంటే చాలా సందర్భాలలో ఈ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలు కార్యకర్తల అభివృద్ధి పథకాలుగా మారుతుంటాయి. ఇది గత ప్రభుత్వాల అనుభవం. మీ ప్రభుత్వం ఆ విధంగా చేయదని ఆశిస్తున్నాము, అలా కాకూడదని కోరుతున్నాము. ఎందుకంటే, రూ.5లక్షల లోపు పనులను నామినేషన్ పద్ధతిపై ఇచ్చేస్తామని ప్రకటనలు కూడా వచ్చాయి. మన రాష్ట్రంలో గత 20 సంవత్సరాలు, 30 సంవత్సరాల పరిణామం ఏమిటంటే, క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకూ కాంట్రాక్టరు పొలిటిషియన్ క్లాస్ ఒకటి ఏర్పుటబడి అయ్యింది. ఈ కాంట్రాక్టరు పొలిటిషియన్ క్లాస్ రోడ్లు, చెరువులు, గుళ్లు, బళ్లు ఏవి దొరికితే అవి మింగేస్తూ ఉంటారు. అందుకనే, ఈ చెరువుల పునరుద్ధరణ పథకం కూడా ఈ కాంట్రాక్టరు పొలిటిషియన్ క్లాస్‌కు తెలియకుండా జాగ్రత్తపడండి. లేకపోతే పెద్దఎత్తున ప్రజలనుంచి వ్యతిరేకత వస్తుంది. దీనిని ఎలా చేస్తారో ఆలోచించండి. పబ్లిక్ ఎక్స్‌పెండిచర్ క్వాలిటీని పెంచడానికి ఏరకమైన చర్యలు తీసుకుంటారో ఆలోచించమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇరిగేషన్ రంగంలో ఉన్న ప్రాజెక్టులను టేకప్ చేస్తానని అన్నారు. చాలా సంతోషం. దానితోపాటు పాలమూరు ఎత్తిపోతల పథకం, రంగారెడ్డి జిల్లాలో కాగ్నా నది పునరుజ్జీవనం చేస్తామని గతంలో ఎన్నికల సమయంలో కూడా కె.సి.ఆర్.గారు చెప్పారు. ఇటువంటివి కూడా చేపట్టండి. దీనివల్ల నీటిపారుదల రంగంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిచేసుకోవడానికి ఒక అవకాశం ఏర్పడుతుంది. ఆ ప్రయత్నం చేయండి. ముఖ్యంగా చిన్నతరహా, మధ్యతరహా ప్రాజెక్టులు. అతి తక్కువ ఖర్చుతో వెంటనే ఫలితం వచ్చే ప్రాజెక్టులపై దృష్టి కేంద్రీకరించమని నేను ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. అది కూడా

అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో, దుర్భిక్షమైన ప్రాంతాలమీద దృష్టి పెట్టండి. ఈరకమైన ప్రయారిటీ పెట్టుకుని చిన్న, మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టులు, తరువాత క్రిటికల్‌గ్యాప్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పెట్టుకుంటే ఒక సంవత్సరంలో మీకు మంచి ఫలితం వస్తుంది. మంచి appreciation కూడా వస్తుంది.

మూడువది, పవర్ సెక్టార్. ఈసెక్టార్‌లో పెద్ద crisis గురించి మనందరికీ తెలుసు. 20 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తామని బడ్జెట్‌లో చెప్పారు. చాలా సంతోషం. దీనికి రూ. 1000 కోట్లు జెన్‌కో క్రింద కేటాయించారు. కానీ, రూ. 1000 కోట్లు సరిపోతుందా అంటే ఒక లెక్కప్రకారం టైట్ అవుతుంది. బహుశా 6 వేల మెగావాట్లు జెన్‌కో క్రింద ఉత్పత్తి చేస్తామని అనుకోవచ్చు. ఒకమెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి రూ. 5 కోట్లు అవుతుంది. ఆ విధంగా రూ. 6 వేల మెగావాట్లకు రూ. 30 వేలకోట్లు ఖర్చువుతుంది. ఈ రూ. 30 వేలకోట్లకు గవర్నమెంట్ ఈక్విటీ 20 శాతం ఉంటుంది. ఆ లెక్కన ఏడాదికి రూ. 1000 కోట్లు కేటాయించవచ్చు. కానీ, ఇది ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో 2 శాతమే. అంటే, పవర్‌లాంటి కీలక సెక్టార్‌కు ప్లాన్ అవుట్‌లేలో 2 శాతం మాత్రమే కేటాయిస్తే తెలంగాణలో ఉన్న emergency situation ను అధిగమించడం కష్టమవుతుంది. అందువల్ల, ఎప్పుడూ కూడా అసాధారణ పరిస్థితుల్లో అసాధారణ చర్యలుండాలి. An unprecedented situation calls for an unprecedented action. మీరు కేటాయించిన లెక్క ప్రకారం కరెక్టే, కాదని నేను అనడం లేదు. కానీ, ఇంకా bold initiative తీసుకుని తెలంగాణలో power production పైన దృష్టి కేంద్రీకరించడానికి అవకాశాలు చూడండి. ఇది నా సలహా. కానీ, పెద్ద సమస్య పవర్ సబ్సిడీ. ఈ బడ్జెట్‌లో రూ. 3 వేల కోట్లు పవర్ సబ్సిడీలకు కేటాయించారు. కానీ, నాకున్న సమాచారం ప్రకారం డిస్కమ్‌లు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్‌కు సమర్పించినటువంటి aggregate revenue requirements ను కనుక మీరు పరిశీలిస్తే, అలాగే ఇటీవల కాలంలో power exchangeలో కొనుగోలు చేసిన expensive power purchases ను కూడా పరిగణనలోకి తీసుకుంటే సుమారు పవర్ సబ్సిడీల రిక్వైర్‌మెంట్ రూ.6,300 కోట్ల వరకూ ఉంటుంది. అంటే, revenue shortfall సుమారు రూ.3,300కోట్లు ఉంటుంది. నేను ఆ వివరాలలోకివెళ్లడం లేదు. నేను "HANS INDIA" అనే ఆంగ్ల పత్రికలో రాబోయే ప్రమాదం గురించి వ్రాశాను. సబ్సిడీలలో సుమారు రూ.3,300కోట్ల shortfall ఉంటుంది. వచ్చే సంవత్సరం కూడా సుమారు రూ. 6 వేల కోట్ల నుంచి రూ.7వేల కోట్ల సబ్సిడీ అవసరమవుతుంది. అంటే, 201516 ఆర్థికసంవత్సరంలో విద్యుత్‌సబ్సిడీల భారం కనీసం రూ.10 వేల కోట్లకు తక్కువ ఉండదు. దీనికి తోడు ఖౌర్ఫేట ఫ్భిరుఝ్ఛషీ పెరగవచ్చు, power cost పెరగవచ్చు. Expensive power purchases అవసరం రావచ్చు. ఇటువంటి అనేక uncertainties పవర్ సెక్టార్‌లో ఉంటాయి. ఇవన్నీ కలిపితే ఇది రూ. 10 వేల కోట్ల నుంచి రూ.14 వేల కోట్లకు కూడా పెరగవచ్చు. వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో విద్యుత్ సబ్సిడీలకు రూ. 10 వేల కోట్లయినా కేటాయించాలి. ఈ ప్రభుత్వం ఈ సంవత్సరం రూ.3వేల కోట్లు కేటాయించినపుడు వచ్చే సంవత్సరం రూ. 10 వేల కోట్లు కేటాయించగలదా? అది సాధ్యం కాదు. అటువంటప్పుడు పెద్దఎత్తున విద్యుత్ ఛార్జీలు పెరిగే ప్రమాదముంటుంది. ఈ నెలాఖరులో డిస్కమ్‌లు aggregate revenue requirements మాఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్‌కు సమర్పిస్తాయి. నా అంచనా మేరకు 40శాతం వరకు విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయని భయం నాకుంది. భవిష్యత్తులో తెలంగాణకు రెండు రకాల సమస్యలొస్తాయి. ఒకటి, విద్యుత్ కొరత, రెండవది, విద్యుత్ ఛార్జీలు. ఈ రెండూ కలిపి combined effect ఉటుంది. నా భయం ఏమిటంటే, గతంలో విద్యుత్‌ఛార్జీలు పెరిగినపుడు తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు ధర్నాలు చేసినపుడు నేను కూడా వెళ్లి మాట్లాడాను. ఇప్పుడు మళ్లీ ఎవరు ధర్నా చేస్తారా అని ఎదురుచూడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ పరిస్థితి రాకుండా ఉండేందుకు మీరు ఏమి చేస్తారో ఆలోచించండి. రాబోయే కాలంలో అంటే తదుపరి ఆర్దిక సంవత్సరంలో పవర్ సెక్టార్‌లో ఉన్న సంక్షోభం తోపాటు, power tariff కూడా పెరగడం ఒక పెద్ద ఛాలెంజ్‌గా ఉంటుంది. ఎందుకంటే, వచ్చే సంవత్సరం జెన్‌కోకు రూ.2 వేలకోట్లు కావాలి. ఇవన్నీ కలిపితే, how do you meet these revenue requirements in power sector? ఆర్థికమంత్రిగారు వారి సమాధానంలో దయచేసి దీని గురించి చెప్పాలని నేను కోరుతున్నాను. మీరు revenue requirements in power sectorను ఏవిధంగా meet అవుతారో నిర్దిష్టంగా చెప్పమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనికితోడు మీరు సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవకాశముంది. దానిపై దృష్టి కేంద్రీకరిస్తారా, ఏమిచేస్తారో ఆలోచించండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర చేసిన అన్యాయం గురించి మనం మాట్లాడాము. ఇందులో అనుమానమే లేదు. 54 శాతం విద్యుత్ మనకు రావాలి. దీనికోసం మనం పోరాడాలి.

ప్రభుత్వానికి రాబోయే సమస్య మరొకటి ఏమిటంటే, Power Purchase Agreements భవిష్యత్తు ఇంకా తేలలేదు. అవి ఉండాలని మనం అంటున్నాము. అవి ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క వాదన. పి.పి.ఏ.ల భవిష్యత్తు తేలకుండా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ పవర్ టారిఫ్‌లను ఎలా నిర్ణయిస్తుంది? దయచేసి ప్రభుత్వం చెప్పాలి. ఎందుకంటే, పి.పి.ఏ.లు తెలితేనే రెవెన్యూ రిక్వైర్‌మెంట్ తేలుతుంది. రెవెన్యూ రిక్వైర్‌మెంట్ తేలితేనే పవర్ టారిఫ్‌ను రెగ్యులేటరీ కమీషన్ నిర్ణయిస్తుంది. ఈ సంక్షోభాన్ని మీరు ఎలా అధిగమించ గలుగుతున్నారనేది నా ప్రశ్న. దీని గురించి పవర్ సెక్టార్‌లో మీరు ఆలోచించాలని నేను కోరుతున్నాను.

ఇక అగ్రికల్చర్ సెక్టార్‌కు సంబంధించిన బడ్జెట్ గణాంకాలు మొదటిసారిగా చూసినపుడు బ్రహ్మాండంగా కేటాయించారని నేను ఆనందపడ్డాను. కానీ, మీరు అందులో రుణాల మాఫీకి సంబంధించిన కేటాయింపులు తీసివేస్తే, నేను తప్పు లెక్కలు వేస్తే సరిచేయమని నేను కోరుతున్నాను. నా అంచనా ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో జి.ఎస్.డి.పి.లో వ్యవసాయ రంగానికి కేటాయించిన దానికన్నా కూడా, తెలంగాణ రాష్ట్రంలో మనం తక్కువగా కేటాయించాము. ఇది చాలా ప్రమాదకర సంకేతం. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని మనం అనేకసార్లు చెప్పుకున్నాము. వ్యవసాయరంగాన్ని ఏమి చేయబోతున్నారో తేల్చండి. మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు రూ. 400 కోట్లు, అంటే ప్లాన్ బడ్జెట్‌లో రూ. 340 కోట్లు కేటాయించారు. ఆ లెక్కలు ఎలా చేశారు? కే.సీ.ఆర్.గారు బడ్జెట్‌కన్నా ముందు పాత, దొంగ లెక్కలు చెప్పకుండా కరెక్టుగా ఎస్టిమేషన్స్ వేసుకుని రండి, జీరో బేస్డ్ బడ్జెటింగ్ ఉండాలని ఒక మంచి మాట చెప్పారు. నేను చాలా సంతోషపడ్డాను. ఈ రూ. 340 కోట్ల అంకె మీకు ఎలా వచ్చింది?

నాకన్నా రైతుల గురించి బాగా తెలిసిన పెద్దలు చాలామంది మన సభలో ఉన్నారు. వరికి రూ. 1400 లు పైగా రేటు రావాలి. కానీ, ఆ రేటు సుమారు రూ. 1200 లు వరకూ ఉంది. పత్తికి రూ. 4 వేలకు పైగా రేటు ఉండాలి. కానీ, రూ. 3,800 లు కూడా లేదు. మొక్కజొన్న రూ. 1100 లకు పైగా రేటుండాలి. కానీ, రూ. 1050 ల వరకూ ఉంది. అంటే, ప్రామాణిక నాణ్యత కలిగిన వ్యవసాయ ఉత్పత్తిపైన సగటున తెలంగాణ రైతు ప్రతి క్వింటాలుకు రూ. 200 లు నుంచి రూ. 300 లు నష్టపోతున్నాడు. ఈ పరిస్థితుల్లో మార్కెట్ జోక్యం ద్వారా తెలంగాణ రైతులకోసం ధరలు స్థిరీకరించడానికి రూ. 340 కోట్లతో మీరు ఏమి చేయబోతున్నారు?

ప్రభుత్వం నుంచి నేను ఇంకొక లెక్క కూడా అడుగుతున్నాను. రైతులు మార్కెట్ యార్డులకు కడుతున్న డబ్బు ఎంత? రైతుల కోసం, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం కేటాయిస్తున్న డబ్బు ఎంత? నా అంచనా అయితే మీరు మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు కేటాయించిన దానికన్నా ఎక్కువగా మార్కెట్ యార్డులకు రైతులు సెస్ క్రింద చెల్లిస్తున్నారు, కావాలంటే లెక్కలేసి చూడండి. అందువల్ల మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీముకు మీరు వెంటనే కేటాయింపులు పెంచకపోతే తెలంగాణ రైతాంగం ఇబ్బందిపడుతుంది.

ఈనాడు రైతుల ఆత్మహత్యల గురించి చర్చ జరుగుతోంది. 350మంది చనిపోయారని అంటున్నారు. ప్రభుత్వం కూడా ఎవరూ చనిపోలేదని అయితే అనడం లేదు. పోనీ 80 మంది చనిపోయారని ప్రభుత్వం అనుకున్నా, ఆ 80 మందికి నష్టపరిహారం కొరకు కేటాయింపులు చేశారా? అంటే ప్రభుత్వానికి ఒక సందేహం ఏదైనా ఉందా? నష్టపరిహారం అని ప్రకటిస్తే రైతు ఆత్మహత్య చేసుకొన్నట్లు ఒప్పుకొన్నట్లు అర్థం.

1.50 మ. అందువల్ల నష్టపరిహారం ఇవ్వకపోతే ఆత్మహత్యలను మనం గుర్తించనట్లవుతుంది కదా అని అనుకుంటున్నారు. జరిగిన ప్రతి రైతు ఆత్మహత్య ప్రభుత్వం నిర్వాకం వల్లే జరిగిందని నేను కూడా ఆరోపించను. మన పరిస్థితులు ఆవిధంగా ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైంది. ఈ ఐదు నెలల్లో రైతు ఆర్థిక వ్యవస్థని మొత్తం ఈ ప్రభుత్వం నాశనం చేసిందని ఎవరైనా అంటే అది రాజకీయ విమర్శే అవుతుంది. కానీ ఆత్మహత్యలే జరగలేదని మీరు అడపాదడపా ప్రకటనలు చేస్తున్నారు. మనకి చరిత్ర తెలుసు . రైతుల ఆత్మహత్యల గురించి చులకనగా మాట్లాడిన వాళ్లు రాజకీయాలలో చాలా ఏళ్లు కష్టపడాల్సి వచ్చింది. అరణ్యవాసం, అజ్ఞాతవాసం చేయవలసి వచ్చింది. అందువల్ల ఆ ప్రమాదం మీరు కొని తెచ్చుకోకండని ఒక శ్రేయోభిలాషిగా మీకు నా సలహా. ఇది వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయం.

సంక్షేమ రంగంలో చాలా పథకాలున్నాయి. I do not want to get into details. చాలా సమయం పడుతుంది. కానీ ఒక విషయం చెబుతాను. దళితుల భూ పంపిణీ కోసం మీరు వెయ్యి కోట్లు కేటాయించారు. బడ్జెట్ అన్నది it is a serious economic exercise. Of course, it is a political

document. ప్లానింగ్ డిపార్టుమెంటు, ఫైనాన్స్ డిపార్టుమెంటు, ఒక్క cademic intellect దీని వెనకాల ఉండాలి. మనకు కనబడే ఫిగర్స్ కాదు, ఆ academic intellect ఉందా అన్నది నా అనుమానం! ఎందుకు ఈ ప్రశ్న వేస్తున్నానంటే – దళితుల భూపంపిణీకి మీరు వెయ్యి కోట్లు కేటాయించారు. నాకున్న సమాచారం ప్రకారం తెలంగాణాలో మూడు లక్షల దళిత కుటుంబాలున్నాయి. ఈ మూడు లక్షల భూమి లేని దళిత కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి మూడెకరాల చొప్పున 9 లక్షల ఎకరాలు కావాలి. ఇందులో కెసిఆర్ గారు మరొక మాట కూడా చెప్పారు. రెండెకరాలుంటే ఒక ఎకరం యాడ్ చేస్తాం, ఒక ఎకరం ఉంటే రెండెకరాలు యాడ్ చేస్తామన్నారు. ఇవన్నీ కలిపితే సుమారు పది లక్షల ఎకరాల భూమి కావాలి. మరి పది లక్షల భూమి దొరుకుతుందా? నాకు తెలిసినంత వరకు తెలంగాణాలో మొత్తం ఒక కోటి పది లక్షల ఎకరాల భూమి ఉంది. మీరు పది లక్షల ఎకరాలు సేకరించాలి, అంటే సుమారుగా 10% of the land, you have to purchase. ఎకనామిక్స్‌లో ఒక ప్రాథమిక సూత్రం ఏమంటే – డిమాండు పెరుగుతున్న కొద్దీ సప్లై అనివార్యంగా కష్టమవుతుంది. అందువల్ల మీరు పది లక్షల ఎకరాలు కొనుగోలు చేయడం మొదలు పెడితే భూమి ధర అనివార్యంగా పెరుగుతుంది. ఇప్పటికే ఎకర రూ.5లక్షల వరకు పోయింది. అంటే సుమారుగా రూ.50 వేల కోట్లు కావాలన్నది అంచనా . అయితే రూ.50 వేల కోట్లకు గాను మీరు వెయ్యి కోట్లు మాత్రమే కేటాయించారు. అందుకే ఆర్థిక మంత్రి గారు చాలా తెలివిగా – ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. దాన్ని సవరించి 50ఏళ్ల ప్రక్రియ అంటే సరిపోతుంది. ఎందుకంటే మీరు దళితులకు భూకేటాయింపు చేయడమే గాకుండా ఇంకొక మాట కూడా చెప్పారు. ఈ ఏడాది వ్యవసాయం కూడా మేమే చేస్తామన్నారు. దీనికి రూ.60 వేల కోట్లు ఖర్చవుతుంది. అందువల్ల it is not easy. నేను కూడా ఒప్పుకుంటాను. లక్షకోట్ల బడ్జెటులో రూ.50వేల కోట్లు దళితుల భూమి కోసం కేటాయించడం సాధ్యం కాదు. కానీ మనం ఒక వాగ్దానం చేశాం . ఆ వాగ్దానాలు చేయకుండా ఎన్నికల్లో గెలవరు. అది కూడా నిజమే. లేకపోతే ఎదుటివాడు ప్రపంచమంతా వాగ్దానం చేస్తాడు. మీరు ఈ డైలమాను ఎలా పరిష్కరిస్తారు? అంటే ఇచ్చిన హామీలకు, చేసిన కేటాయింపులకు మధ్యలో ఉన్న వైడ్ గ్యాప్‌ని ఎలా బ్రిడ్జ్ చేస్తారు?

టూ బెడ్ రూమ్ హౌస్ నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఒక్కొక్క ఇంటికి రూ.3.5లక్షలు అవుతుందని చెప్పారు. కోటి రూపాయలకి 30 ఇళ్లు అవుతాయి. మీరు దీనికి వెయ్యి కేటాయించారు. అంటే ఈ ఏడాది మీరు 30వేలు ఇళ్లు కట్టగలుగుతారు. నియోజకవర్గానికి 250 నుంచి 260 ఇళ్లు కట్టగలుగుతారు. 250 నుంచి 260 ఇళ్లు ఒక నియోజకవర్గానికి మీరు కట్టడం మొదలుపెడితే మీ ఎమ్మెల్యేల జీవితం దుర్భరం కాక తప్పదని నా అంచనా . ఈ 260 ఇళ్లను ఎవరికివ్వాలి? అందువల్ల ఇదొక పెద్ద సమస్యగా ముందుకు రావచ్చు. వెల్ఫేర్ సెక్టారులో మనం చెప్పిన మాటలు, పెట్టుకున్న లక్ష్యాలు, చేస్తున్న ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ – వీటన్నింటి మధ్య ఎక్కడో ఒక చోట ఎక్సర్‌సైజ్ లోపించిందన్నది మీ దృష్టికి తీసుకురావడానికే ఈ వివరాలన్నీ చెప్పాను.

తర్వాత కీలకమైన సెక్టార్ – ఎడ్యుకేషన్ సెక్టార్. నిన్న కె.జి. టు పి. జి. విద్య గురించి చెప్పారు. నేను చిన్నపుడు రసాయన శాస్త్రం చదువుకున్నాను. Water is colourless, shapeless, odourless అని చదువుకున్నాను. ఇప్పుడు దాన్ని మార్చాలి. K.G. to P.G. is colourless, shapeless, odourless అని మార్చాలి. ఎందుకంటే, దీనికి ఏ రూపమూ లేదు. నేను ఒప్పుకుంటున్నాను, ఒక రోజో, ఐదు నెలల్లో ఇది సాధ్యం కాదు. కానీ దీనిపై నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసేంత తీరిక కూడా ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. ఎందుకు దృష్టి పెట్టలేదు, ఏమి చేయబోతున్నారు? ప్రభుత్వం మొన్న కొన్ని ఆదేశాలు ఇచ్చింది, తర్వాత దాన్ని సవరించుకుంది. 20 కన్నా తక్కువ పిల్లలుంటే ఆ స్కూల్స్‌ను మూసి వేస్తామన్నారు. అజ్మల్ కసబ్ ఒక తీవ్రవాది, ముంబాయిలో మనపై అన్యాయంగా దాడి చేసిన దుర్మార్గుడు. వాణ్ణి చంపే ముందు కోర్టు ఒక మాట అడిగింది. నిన్ను ఎందుకు ఉరి తీయకూడదో చెప్పుకో అన్నది. నాకు చెప్పరాదు అన్నాడు వాడు. అయితే మేమే మీకు లాయర్‌ను ఏర్పాటు చేస్తామని కోర్టు చెప్పింది. ఆవిధంగా మీరు చంపదలుచుకున్న పాఠశాలలను ఏమైనా అడిగారా ఎందుకు చంపవలసి వచ్చిందో? ఉపాధ్యాయులను అడిగారా? తల్లిదండ్రులను అడిగారా? పిల్లలను అడిగారా? ఎందుకు ప్రాథమిక పాఠశాలలు 20 మంది పిల్లలతో నడుస్తున్నాయి? కారణం ఏమంటే – ఒకరిద్దరు టీచర్స్ ఉంటారు. అందులో ఒకరు వస్తారు, మరొకరు రారు. అమావాస్యకో, పున్నానికో ఒకసారి చదువు ఉంటుంది కాబట్టి వారు రారు. నేను చెబుతున్నదేమంటే, ఒక క్లస్టర్ విలేజ్‌ను పెట్టుకోండి, ఒక స్టాండర్డ్ స్కూల్, 150 మంది పిల్లలు, ఒక ఆరు గదులు, ఆరుగురు టీచర్స్ తో ప్రైమరీ స్కూల్స్‌ను ఏర్పాటు చేయండి, మీకు ఖచ్చితంగా ఫలితాలు వస్తాయి. పెద్దలు సుధాకర్ రెడ్డి గారు,

ఇతర టీచర్ ఎమ్మెల్సీలున్నారు. వారిని అడగండి, నిజమో కాదో వాళ్లే చెబుతారు. ప్రైమరీ స్కూల్స్‌తో పోల్చి చూసినపుడు ఈరోజు హైస్కూల్స్ పరిస్థితి బెటర్‌గా ఉంది. ఎందుకంటే హైస్కూల్స్‌లో పది మంది టీచర్స్ ఉంటారు. ఈరోజు విద్యా రంగంలో పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. ఎంఇఓలు లేరు, డెప్యూటీ డిఇఓలు లేరు. అందువల్ల మీరు పాఠశాల విద్యకి సంబంధించి ఏమి చేయబోతున్నారు? మీరిచ్చిన పిజి టు కెజి వాగ్దానం మాటేమిటి?

ఇక ఉన్నత విద్య విషయానికి వస్తే - 2018 నాటికి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి నూరేళ్లు పూర్తవుతున్నాయి. ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రి గారు, దాదాపు ఎక్కువ మంది మంత్రులు మా విశ్వవిద్యాలయంలో చదువుకున్న వారే. గత సమావేశాలలో నేను సెంటీనరీ సెలబ్రేషన్స్ గురించి అడిగితే కెసిఆర్ గారు వెంటనే స్పందించి - మీరన్నది నిజం నాగేశ్వర్ గారూ, మన ఉస్మానియా యూనివర్శిటీ శత జయంతి ఉత్సవాలను బ్రహ్మాండంగా జరుపుకుందామన్నారు. కానీ ఈ బడ్జెటులో దాని ప్రస్తావనే లేదు, కేటాయింపులు లేవు. మీకు ఇంకా మూడేళ్లుంది. ఈ మూడేళ్లలో ప్రిపరేషన్ లేకుండా సెంటీనరీ సెలబ్రేషన్స్ జరపలేం . అందువల్ల నా రిక్వెస్ట్ ఏమంటే తక్షణమే ఉస్మానియా యూనివర్శిటీ సెంటీనరీ అథారిటీ ని ఏర్పాటు చేయండి. గౌరవ ముఖ్యమంత్రిగారు దానికి ఛైర్మన్‌గా ఉంటే బాగుంటుంది. రూ.500కోట్లు కేటాయించి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయంగా ఉస్మానియా యూనివర్శిటీని తీర్చిదిద్దండి. ఎందుకంటే 1918లో తెలంగాణాలో ఏర్పడిన ఒక గొప్ప చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయం ఇది. ఈరోజు అది క్రాస్ రోడ్స్‌లో ఉంది. ఈరోజు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేసే ఉపాధ్యాయులకు జీతాలు గాని, పెన్షన్లు గాని ఇవ్వడానికి కూడా డబ్బులు లేవు. ఈ క్రైసిస్‌లో ఉంది. మీరు కేటాయింపులు పెంచలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఏ కేటాయింపులున్నాయో తెలంగాణ తొలి బడ్జెటులో దాదాపు అవే కేటాయింపులుంటే ఎలా? ఏ స్టేజ్‌లో మనం ఉంటాం? ఎందుకంటే తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ ఈ ఉస్మానియా యూనివర్శిటీ . తెలంగాణాలోని ఇతర యూనివర్శిటీల గురించి కూడా ఆలోచించండి. ఉన్నత విద్యతోబాటు అకడమిక్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ అని కూడా పెట్టారు. చాలా appreciable mission అది. ఖచ్చితంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని అభినందించాలి. అలాగే ఐ.టి. శాఖామంత్రి గారిని కూడా అభినందించాలి. కానీ మీరు దానికి ఎంత కేటాయించారు, ఏమి చేయబోతున్నారు? తెలంగాణ ఒక విజ్ఞాన తెలంగాణ కాకపోతే మనం ఒక బంగారు తెలంగాణాని నిర్మించలేం . విజ్ఞాన తెలంగాణ కాకపోతే అది తుప్పు పట్టిన ఇనుప తెలంగాణ అవుతుంది. అందువల్ల నాలెడ్జ్ మిషన్, స్కిల్ మిషన్ విషయంలో ఏమి చేయబోతున్నారు? దీన్ని ఒక ఉద్యమ ప్రాతిపదికగా, ఒక మ్యాసివ్ యాక్టివిటీగా చేపట్టడానికి మీరు ఏ రకమైన కేటాయింపులు చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం - చరిత్ర, సామాజిక, సాంస్కృతికహక్కుల కోసం జరిగిన ఒక గొప్ప ఉద్యమం . ఆ సాంస్కృతిక హక్కులను ఏమి చేస్తారు? గత సంవత్సరం గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడినపుడు కూడా చెప్పాను. పర్యాటక రంగానికి తెలంగాణ చరిత్ర, సంస్కృతిని లింక్ చేసి, తెలంగాణా ఆర్థికాభివృద్ధిని జోడిస్తే , ఒక మిషన్ తెలంగాణ పేరిట తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తూ, తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి చాటుతూ, ఆర్థికాభివృద్ధిని సాధించే ఒక ప్రక్రియకి శ్రీకారం చుట్టమని కోరుతున్నాను. ఈ బడ్జెటులో ఆ రకమైన ప్రయత్నం చేయండి.

చివరగా - తెలంగాణలోని మొత్తం జనాభాలో 30శాతం మంది హైదరాబాదులో ఉన్నారు. హైదరాబాదులో మంచినీటి పథకం కోసం గోదావరి నదీ జలాలను తేవాలి. హైదరాబాదులోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ చాలా ఏళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. దానికి ఏమి చేస్తారు? హైదరాబాదును ఒక సమగ్ర ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయడానికి ఏమి చేస్తారు? హైదరాబాదుతోబాటు మహబూబ్‌నగర్, వికారాబాదు, కరీంనగర్, వరంగల్ లాంటి పట్టణాలున్నాయి. ఈ tier two cities ని డెవలప్ చేయడానికి ఏమి చేస్తారు? ఎందుకంటే ఒక్క హైదరాబాదు సిటీ ఉంటే సరిపోదు. మొన్న మీరు బడ్జెటు ప్రసంగంలో ఒక మంచి మాట చెప్పారు. తెలంగాణ తలసరి ఆదాయం జాతీయ తలసరి ఆదాయం కన్నా ఎక్కువ. కానీ తెలంగాణాలోని ఏడు జిల్లాల తలసరి ఆదాయం జాతీయ తలసరి ఆదాయం కన్నా తక్కువగా ఉంది. ఈ ప్రాంతీయ అసమానతలను అధిగమించడానికి, ఇతర నగరాలను అభివృద్ధి చేయడానికి ఏ రకమైన ప్రణాళికలు రూపొందిస్తారో ఆలోచించమని కోరుతున్నాను. ప్లానింగ్ మరియు ఫైనాన్స్ డిపార్టుమెంట్లను బలోపేతం చేయండి. బడ్జెటు గురించి మొన్న కెసిఆర్ గారు ఒక మాట చెప్పారు, ఇదేదో అంకెల ప్రక్రియ గా ఉండకూడదన్నారు. ఆ

రకంగా ప్రయత్నం చేయండి. ఒక academic talent ని ఈ శాఖల్లో మీరు infuse చేయగలిగితే, ఒక నూతన తెలంగాణ నిర్మాణానికి మన ఆర్థిక యాజమాన్యం తోడ్పడాలి. కానీ పాత ఆర్థిక యాజమాన్యం, పాత incrementalism approach మాత్రమే ఉంటే నవ తెలంగాణ సాధ్యం కాదు. ఈ సూచనలను ఆలోచించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఆర్థిక మంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: నవంబర్ 11, 2014న ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 2.00 p.m. to meet again at 10.00 a.m. on Tuesday, 11th November, 2014)

* * *

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”